# కరీంనగర్ సూర్య

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 08 మార్చి 2024 | 16పేజీలు




## మహిళా.. నీకు వందనం

- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

సూర్య, జూలపల్లి



(వివరాలు 8లో)



# శంభో శంకర

- రాజన్న సన్నిధిలో సంతరించుకున్న జాతర శోభ
- దారులన్నీ వేములవాడకు
- భక్తుల రద్దీ.. ఆర్జిత సేవలు రద్దు
- జాతరకు భారీ బందోబస్తు

2లో

సూర్య, వేములవాడ

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. భారీ ఏర్పాట్లతో కనీవిని ఎరుగని రీతిలో భక్తులకు సకల సౌఖర్యాలు కల్పిస్తున్నారు. వివిధ ప్రాంతాలనుంచి ఆలయానికి చేరుకుంటున్న భక్తులకు అధికారులు సాయం అందిస్తున్నారు. మహాజాతరకు ఎస్పీ అఖిల్ మహాజన్ఆధ్వర్యంలో పోలీసులు భారీబందోబస్తును నిర్వహిస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆలయ పరిసరాల్లోవైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారు. పోలీసుల ఆధ్వర్యంలో, ఆలయ అధికారులు పట్టణంలో సహాయకేంద్రాలను ఏర్పాటుచేశారు. అందంగా ముస్తాబుచేసిన ఉచిత బస్సులు జాతరలో ఆకర్షణగా నిలిచాయి. జాతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు.

### నేను ఓడిపోతే...

# రాజకీయ సన్యాసం తీసుకుంటా

- నేను గెలిస్తే... బీఆర్ఎస్ పార్టీని మూసేస్తారా?
- దమ్ముంటే నా సవాల్‌కు స్పందించాలి
- కరీంనగర్ కమాన్ చౌరస్తాకు రా : డేట్ టైమ్ నువ్వే చెప్పు
- కేటీఆర్‌కు బండి సంజయ్ సవాల్

సూర్య, చొప్పదండి

"కరీంనగర్‌కు నేను చేసిన అభివృద్ధితో పాటు రాముడి అంశంపైనా ఎన్నికల్లోకి వెళుతున్నా. నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా.. ఓడిపోతే హిందుత్వం, బీజేపీ గురించి మాట్లాడను. మరి నేను గెలిస్తే.. బీఆర్ఎస్ పార్టీని మూసేసి ఫాంహౌజ్ కే పరిమితమైతారా?" అంటూ బీజేపీ జాతీయ (మిగతా 2లో)





# మగతనం అంటే ఎలక్షన్లో గెలవడం కాదు?



## మగాడివి అయితే ఇచ్చిన మాట నిలబెట్టుకో

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఫైర్
- 12న జరిగే కెసిఆర్ సభ సందర్భంగా సన్నాహక సమావేశం

సూర్య, కరీంనగర్ ప్రతినిధి

(వివరాలు 2లో)

# శంభో శంకర..

(మొదటి పేజి తరువాయి)

**సంతరించుకున్న జాతర శోభ**

మహాశివరాత్రి జాతర వేడుకల సందర్భంగా ఆలయానికి జాతరశోభ సంతరించుకుంది. ఆలయంలో పరిమాళాలువెదజల్లే పూలతో అలకరించారు. అరటి బోదెలతో పలుచోట్ల స్వాగతాలు ఏర్పాట్లు చేశారు. ఆలయానికి చేరుకునేప్రధానదారుల్లో స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. గంటగంటకు పెరుగుతున్న భక్తులతో అధికారులు అప్రమత్తమవు తున్నారు. ఆలయంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నారు. త్వరితగతినస్వామివారి దర్శనమయ్యేట్లు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ ఆవరణలో భక్తులు చలువ పందిళ్ల కిందసేదతీరుతున్నారు. జాగారాల కోసం గుడిచెరువులో ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎలాంటి ప్రమాదాలుచోటు చేసుకోకుండా సింగరేణి రిస్క్యూ టీమ్ సేవలందిస్తున్నారు.

**భక్తుల రద్దీ.. ఆర్జిత సేవలు రద్దు**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో మహాశివరాత్రి వేడుకల సందర్భంగా ఆలయంలో నిర్వహించేఆర్జితసేవలైన అభిషేకాలు, కళ్యాణాలు, కుంకుమపూజలు, వ్రతాలను భక్తుల రద్దీ నేపథ్యంలో రద్దు చేశారు. భక్తులప్రధానా లయంలో లఘుదర్శనం కల్పిస్తున్నారు. మహ శివ రాత్రి వేడుకల్లో పాల్గొనేందుకు లక్ష మంది భక్తులు వస్తారనిఅంచనాలతో అధికారులు ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి రోజున వేములవాడ ఆలయంలో జాగారాలు చేయడంఆనవాయితీగా వస్తుంది. పదివేల మంది భక్తులు జాగారాలు చేసుకునేలా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పెద్ద ఎత్తునలైటింగ్ ఏర్పాట్లు చేశారు. చలువ పందిళ్లు, టెంట్లు, పరదాలు, నీటి వసతి, తదితర ఏర్పాట్లు చేస్తున్నారు. 3వేల మందివివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, సిబ్బంది జాతరలో భక్తులకు ఏర్పాట్లు కల్పిస్తున్నారు.

**జాతరకు భారీ బందోబస్తు.. వైద్యసేవలు**

మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ ఆలయ పరిసరాల ప్రాంతాలతో పాటు పట్టణంలో భక్తులు సంచరించేప్రదేశాల్లో 300 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఆలయంలోని ఓపెన్ స్లాబ్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి బందోబస్తు పర్యవేక్షిస్తున్నారు. వివిధ జిల్లాల నుంచి 1400 మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఆరుగురు డీఎస్పీలతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు న్నారు. జాతర జరిగే ప్రాంతాలు, భక్తులు సంచరించే ప్రాంతాలను పోలీసులు పలుజోన్లుగా విభజించారు. బందోబస్తు చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకు ండా ఎప్పటికప్పుడు సీసీకెమెరాల పుటేజిలను పరిశీలిస్తూ పోలీసులకు సూచనలు ఇస్తున్నారు. దీంతో పాటు బాంబ్ స్క్వాడ్ డాగ్ స్క్వాడ్ ఆలయపరిసరాలు, పట్టణంలో ప్రయాణ ప్రాంగణాలు, భక్తులు రద్దీగా ఉండే ప్రదేశాలను క్షుణ్ణంగా తణిఖీలు నిర్వహిస్తున్నారు. మూడు ఫైరింజన్లు, మూడు ఫైర్ బైక్ లు అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్నాయి. భక్తులకు అత్యవసర వైద్యసేవలు అందించేందుకు 200 మంది సిబ్బంది అందుబాటులో ఉన్నారు. గుడిచెరువు, భక్తులు సంచరించేప్రాంతాల్లో ఆరోగ్యకేంద్రాలు ఏర్పాటు చేశారు.

**భక్తులకు ఉచితంగా అల్పాహారం**

రాజన్నఆలయానికి శివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు ఆలయ పరిసరాల్లోని పలు ప్రాంతాల్లో ఉచితంగా అల్పాహారం అందిస్తున్నారు. గుడిచెరు వు, ఆలయ పరిసరాల్లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి పులిహోర అందిస్తున్నారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. తాగునీటి ప్యాకెట్లను భక్తులకు సరాఫరా చేస్తున్నారు. భక్తులకు తాగునీటి కోసం 3లక్షల శుద్ధజలప్యాకెట్లను అందుబాటులోఉంచారు. ఎప్పటి కప్పుడు క్యూలైన్లల్లో భక్తులరద్దీ, ఆలయంలో పరిస్థితిపై దివ్యవాణి ద్వారా వినిపిస్తున్నారు. రాజన్నఆలయం తరపునా భక్తులకు అల్పాహారం పార్వతిపురంలో ఏర్పాటు చేసిన శిభిరంలో అందిస్తున్నారు. జాతరలోపారిశుద్ధ్యం అదుపులో ఉంచేందుకు 800 మంది కార్మికులను అందుబాటులో ఉన్నారు. ప్రతి వందమీటర్లకు ఒకకార్మికుడిని నియమించి పారిశుద్ధ్యంపై ప్రత్యేకదృష్టి పెట్టారు. జనాలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్ లు పరిశీలిస్తున్నారు.

## నకిలీ ధృవపత్రాన్ని సృష్టించి, భూ కబ్జా చేసిన కేసులో

# మాజి కొత్తపల్లి ఎమ్మార్వో చిల్ల శ్రీనివాస్ అరెస్ట్

**- కొత్తపల్లి పోలీస్ స్టేషన్ నందు12 మందిపై కేసు నమోదు - ముగ్గురి అరెస్ట్,రిమాండ్...పరారీలో 9 మంది**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నకిలీ ధృవపత్రాన్ని సృష్టించడమే గాక, దానిని ఉపయోగించి భూమిని ఆక్రమించినందుకుగాను మాజి కొత్తపల్లి ఎమ్మార్వో చిల్ల శ్రీనివాస్ (ప్రస్తుత గజ్వేల్ ఎమ్మార్వో), అతని బినామీ, సహకరించి నవారిపై కరీంనగర్ సీతారాంపూరుకు చెందిన బొంతల రఘు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తపల్లి పోలీస్ స్టేషన్ నందు12 మందిపై కేసు నమోదుకాగా వారిలో ముగ్గురుని అదుపులోకి తీసుకోగా 9 మంది పరార్‌లో ఉన్నారు. అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించిన ముగ్గురిలో మాజీ కొత్తపల్లి ఎంఆర్ఓ A1)చిల్ల శ్రీనివాస్ (మాజీ కొత్తపల్లి ఎమ్మార్వో ప్రస్తుత గజ్వేల్ ఎమ్మార్వో) అతని బినామీ A2) చంద సంతోష్ గోదావరిఖని కళ్యాణ్ నగర్, A10)పల్లె జీవన్ అప్పటి కొత్తపల్లి ఎమ్మార్వో ఆఫీసులో వి.ఆర్.ఏ ప్రస్తుత తూంకుంట మున్సిపల్ ఆఫీస్ నందు జూనియర్ అసిస్టెంట్ గా వున్నారు. కరీంనగర్ సీతారాంపూర్ కు చెందిన బొంతల రఘుకు చెందిన తన తాత ఐలయ్యకు గల ఆరెపల్లి, సీతారాంపూర్, రేకుర్తిలోగల ఆస్తులను ద్వారా తన తండ్రికి, చిన్నాన్నకి 2012 సంవత్సరంలో సమాన భాగాలుగా పంచి రిజిస్ట్రేషన్లు చేయించాడు. సీతారాంపురం, ఆరేపల్లి లో గల భూములు సక్రమంగా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ కాబడి ఆన్లైన్లో కూడా చూపించేవని, రేకుర్తికి చెందిన సర్వేనెంబర్ 29 లో గల 30 గుంటల భూమి మాత్రం రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ అయ్యి ఆన్లైన్ నందు చూపించకుండా ఉండేదన్నారు. ఇట్టి ఇట్టి విషయమై అప్పుడున్న కొత్తపల్లి ఎమ్మార్వో చిల్ల శ్రీనివాస్ ని సంప్రదించగా సమస్యను పరిష్కరించేందుకుగాను, లంచంగా అట్టి భూమి నుండి 3.250 గుంటల భూమిని తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించాలని డిమాండ్ చేశారు అన్నారు. దానికి ఒప్పుకోనందుకుగాను 2015 లో బాధితుడి తాత ఐలయ్య చనిపోగా సదరు ఎమ్మార్వో 2016 వ సంవత్సరంలో తన నానమ్మ పేరిట బాధితుని తాత ఐలయ్య రిజిస్ట్రేషన్ చేసినట్టుగా నకిలీ డాకుమెంట్స్ సృష్టించి, తన బంధువులతో కుమ్మక్కయి ఆవిడ (నాన్నమ్మ )నుండి అదే ఆఫీసులో ధరణి ఆపరేటర్ గా పనిచేస్తున్న అప్పటి వీఆర్ఏ అయిన పల్లె జీవన్ (ప్రస్తుతం తూంకుంట మున్సిపల్ ఆఫీస్ నందు జూనియర్ అసిస్టెంట్) సహాయంతో, 2022ఆగస్టు నెలలో బాధితుడి చినాన్న, తన నలుగురి మేనత్తల పేరిట ఒక్కో పేరిట నాలుగున్నర గంటలు, ఎమ్మార్వో బినామీ అయిన గోదావరిఖని కళ్యాణ్ నగర్ కు చెందిన చందా సంతోష్ తండ్రి శంకరయ్య పేరిట 3.250 గుంటల భూమిని మార్చాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో బాధితుడు తెలిపాడు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టగా విచారణలో బాధితులు తెలిపిన వివరాలు నిజమేనని తేలినవని అందుకుగాను 12 మంది నిందితుల పైన A1)చిల్ల శ్రీనివాస్, A2)చంద సంతోష్ , A3)బొంతల రవి, A4)బొంతల లావణ్య, A5)ఉప్పుల కనక లక్ష్మి, A6)దాడి రాధా, A7)చుప్ప మంజుల, A8)చిలువేరు స్వప్న, A9)చిలువేరు మల్లేశం, A10)పల్లె జీవన్, A11) వినోద్, A12)బుచ్చిరాజు లపై పలు సెక్షన్ల 467,468,471,409,420,120–బి r/w 34 IPC కింద కేసు నమోదు చేసి గౌరవ కోర్టు నందు హాజరుపరచగా, కేసును పూర్తిగా పరిశీలించిన గౌరవ మెజిస్ట్రేట్ నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించగా కొత్తపల్లి పోలీసులు ముగ్గురు నిందితులను కరీంనగర్ జైలుకు తరలించారు.





## నేను ఓడిపోతే... రాజకీయ సన్యాసం తీసుకుంటా

(మొదటి పేజి తరువాయి)

ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కేటీఆర్‌కు సవాల్ సంధించారు. ప్రజాహిత యాత్ర గురువారం చొప్పదండి మండలంలో కొనసాగింది. రుక్మాపూర్, కట్నపెల్లి, గుమ్లాపూర్, రెవెల్లె, ఆర్నకొండ మీదుగా చొప్పదండి కి చేరింది. చొప్పదండిలో రోడ్డు షో అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో బహిరంగ సభలో సంజయ్ ప్రశాంగించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎవరేం చేశారో చర్చించేందుకు సిద్ధమా? అంటూ మాజీమంత్రి కేటీఆర్ విసిరిన సవాల్ ను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. కరీంనగర్ అభివృద్ధితోపాటు తాను చేసిన పోరాటాలు, బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిపై కరీంనగర్ కమాన్ వేదికగా చర్చించేందుకు సిద్ధమన్నారు. తనతో చర్చించేందుకు కేసీఆర్ ను తీసుకురావాలని చెప్పారు. ఈ సందర్భంగా కేటీఆర్ కు ప్రతి సవాల్ విసిరారు. రాముడి పేరు చెప్పుకుని ఆనాడు ఎన్టీఆర్ వద్ద ఎమ్మెల్యే టిక్కెట్ సంపాదించిన కెసిఆర్ అదే రాముడి పేరున్న ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచిన సంగతిని గుర్తుంచుకోవాలన్నారు. ఇకపై తన గురించి మాట్లాడేటప్పుడు నోరు హద్దులో పెట్టుకుని మాట్లాడాలని, అడ్డగోలుగా మాట్లాడితే కరీంనగర్ లో అడుగు కూడా పెట్టనీయబోమని వార్నింగ్ ఇచ్చారు.ప్రజలను మోసగించిన కెసిఆర్, కేటీఆర్ దన్నారు. కాంగ్రెస్ 6గ్యారంటీలు అంటూ ప్రజల ను మోసం చేసిందని ప్రజలు మరోసారి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. 1994 నుండి తన జీవితం పోరాటాలతో ప్రారంభం అయిందన్నారు. అయోధ్య లో రామాలయం ఊరికే కాలేదని తన తో పాటు ఎందరో కార్యకర్తలు ప్రాణాలు అర్పించారు అని తెలిపారు.బ బర్ రాముడు పేరుతోనే ఓట్లు అడుగుతున్నానని దమ్ముంటే రాముడు వద్దని ఓట్లు అడగాలన్నారు. ప్రజలు మరోసారి మోసపోవద్దని బిజెపి కి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాహిత యాత్రలో భాగంగా ఈరోజు సాయంత్రం చొప్పదండి పట్టణానికి విచ్చేసిన బండి సంజయ్ కు స్థాని మహిళలు పెద్ద ఎత్తున ఎదురేగి మంగళహారతి పట్టి స్వాగతం పలికారు.సంజయ్ వెంట మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ, బిజెపి మండల అధ్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

## మగతనం అంటే ఎలక్షన్లో గెలవడం కాదు?

(మొదటి పేజి తరువాయి)



మగతనం అంటే ఎలక్షన్లు గెలవడం కాదు.. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కదన భేరీ సన్నాహక సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇవాల్టికి 90 రోజులు అవుతుంది. మరో 10 రోజులు అయితే వంద రోజులు పూర్తువు తుంది. వంద రోజుల్లో చాలా చేస్తానని రేవంత్ చెప్పారు.అధికారంలోకి రాగానే రూ. 15 వేలు రైతుబంధు వేస్తా అన్నాడు. రైతు భరోసా అన్నాడు కానీ భరోసా లభించలేదు. రైతులు మోసపోయి ఓట్లు వేశామని బాధపడుతున్నా రనీ అన్నారు. రాష్ట్రంలో ఉండే రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తా.. ఆ ఫైలుపై డిసెంబర్ 9న సంతకం చేస్తానని రేవంత్ అన్నాడు. మరి ఎప్పుడు రుణమాఫీ చేస్తావు..? అని కేటీఆర్ నిలదీశారు.మగాడివైతే ఒక్క సీటు గెలిపించుకో అని రేవంత్ రెడ్డి అంటున్నాడు.. దమ్ముం టే, సత్తా ఉంటే, మగాడివి అయితే.. మల్కాజ్‌గిరి పార్లమెంట్‌కు రా.. సీఎం పదవికి రాజీనామా చేసి రా..అని సవాల్ విసిరారు.రాష్ట్రంలోని అన్ని సీట్లు కాదు.. సిరిసిల్ల ఎమ్మెల్యే పదవికి నేను రాజీనామా చేస్తాను.. మల్కాజ్‌గిరిలోనే తేల్చుకుందాం అంటే అప్పట్నుంచి సడిచప్పుడు లేదు. అందుకే అంటున్నా మగతనం అంటే ఎలక్షన్లు గెలుచుడు కాదు..మగాడివి అయితే ఇచ్చిన మాట నిలబెట్టుకో అని అన్నారు. దమ్ముంటే మార్చి 9వ తేదీ వరకు రుణమాఫీ చేసి చూపించు. పంటలకు నీళ్లు ఇవ్వు.. రైతు భరోసా ఇవ్వు.. మహాలక్ష్మి కింద మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నావు..దమ్ముంటే ఈ పనులు చేసి చూపించు అని అన్నారు. నోటికొచ్చిన సొల్లు పురాణం చెప్పుడు కాదు. ప్రజలను కించ పరిచే విధంగా చిల్లర మాటలు మాట్లాడడం కాదు. ప్రజలు మంట మీద ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఆగం చేసిందనే కోపం మీద ఉన్నారు అని కేటీఆర్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 3 నెలలు గడిచినా రైతులు ఆందోళనలో ఉన్నారు.ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఆనాడు పదేళ్లలో నీటిని ఇచ్చి పంటలను కాపాడింది కెసిఆర్ అని అన్నారు.అధికారులు మంత్రులు అందుబాటులో లేకపోవడంతో రైతులు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొంది..బావులు మోటార్ల కింద వేసుకున్న పంటలు పండగా పండిన పంట కొంటారా కొనారా.. గిట్టుబాటు ధర ఇస్తారా లేదా అనే ఆందోళన రైతుల్లో ఉందనీ అన్నారు.మళ్ళీ కెసిఆర్ ప్రభుత్వం కావాలని రైతులు కోరుకుంటున్నారు..కెసిఆర్ విలువ తెలుసుకుంటున్నారనీ అన్నారు.ఆనాడు కరీంనగర్ నుండి కధనబెరి ప్రారంభించినట్లు గానే మరోసారి ఇక్కడి నుండే 12 న కెసిఆర్ సభ ఉండనుందనీ అన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..

## - ఇంటి నుంచే మార్పుకు శ్రీకారం చుట్టండి..

## - అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహిళలు చాలా శక్తిమంతులని, ఏదైనా తలుచుకుంటే సాధించి తీరుతారని, పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. గురువారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. తోటి మహిళలను చులకనగా చూడవద్దని, వారికి తగిన గౌరవం ఇవ్వాలని పేర్కొన్నారు. అబ్బాయిలు, అమ్మాయిలను సమానంగా చూడాలని, వ్యత్యాసం



చూపవద్దని తెలిపారు. ఇంటి నుంచే మార్పుకు శ్రీకారం చుట్టాలని, అందరూ కలిస్తేనే నవ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహిళలు అభద్రత భావంతో ఉండవద్దని చెప్పారు. ధైర్యంతో ముందుకెళ్లాలని పేర్కొన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి, ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మహిళలను నిరంతరం ప్రోత్సహించాలని పేర్కొన్నారు. మనకు మనమే ప్రశ్నించుకుంటూ ముందుకెళ్లాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్ మాట్లాడుతూ పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని, ఇందుకు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు. వారు అన్ని రంగాల్లో ముందుండేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేశారు. పలువురు మహిళా జడ్పిటిసిలు, ఎంపీపీలతోపాటు వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళలను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన నృత్యం ఆకట్టుకుంది. సాంస్కృతిక సారథి కళాకారులు



ఆటపాటలతో అలరించారు. వ్యాఖ్యాతగా మాడిశెట్టి గోపాల్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, మార్కెటింగ్ అధికారి పద్మావతి, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ ధనలక్ష్మి, చిగురుమామిడి, హుజురాబాద్, రామడుగు ఎంపీపీలు కొత్త వినిత, రాణి, కవిత, కరీంనగర్ రూరల్ జడ్పిటిసి పురుమల్ల లలిత, చొప్పదండి జడ్పిటిసి సౌజన్య, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, అడిషనల్ డిఆర్డిఓ సంధ్యారాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మహిళా దినోత్సవం సందర్బంగా జడ్పిటీసి కి సన్మానం

**సూర్య, చొప్పదండి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో కలెక్టర్ పమేలా సత్పతి వివిధ రంగాలలో కొనసాగుతున్న పలువురు మహిళలను సన్మానించారు. ఇందులో భాగంగా చొప్పదండి జెడ్పిటిసి మాచర్ల సౌజన్య వినయ్ కుమార్ కు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టర్ పమేల సత్పతి చేతుల మీదుగా సత్కారం పొందడం ఆనందం గా ఉందన్నారు. ప్రపంచం వ్యాప్తంగా మహిళా శక్తి ఎంతో అద్వితీయమైనిదని ఎందరో మహిళలు నిరూపించారన్నారు.

## సంజీవిని ఆసుపత్రిలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**సూర్య జమ్మికుంట**



మహిళా దినోత్సవం సందర్భంగా జమ్మి కుంట పట్టణంలోని సంజీవని మల్టీ స్పెషా లిటీ ఆసుపత్రిలో మహిళల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు సీనియర్ వైద్యురాలు హేమలత శిబిరాన్ని ప్రారం భించారు మహిళల కోసం ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం అన్నారు పరిసర ప్రాంతాల నుండి సుమారు 300 మంది మహిళలు తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు ఆసుపత్రిలోని వైద్యులు వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఇందులో మహిళా వైద్యులు ఎం ప్రణీత డాక్టర్ యూ. అనిత ఉడుగుల సురేష్ కామిశెట్టి కిషోర్ ముషం సురేష్ వైద్య సేవలు అందించారు హాస్పిటల్ మేనేజర్ కిరణ్ గౌడ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## బిజెపి నుండి కాంగ్రెస్ లోకి చేరిక

**సూర్య, వీణవంక**

పలు రోజుల నుండి వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ లోకి చేరికలు భారీగానే కొనసాగుతూ ఉన్నాయి. అలాగే గురువారం బిజెపి యువ మోర్చా సెక్రటరీ చేపూరి రాజు గౌడ్ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రణవ్ ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వీణవంక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజాల సతీష్ గౌడ్ లు పాల్గొన్నారు.



## 10 కోట్ల బడ్జెట్ తో మున్సిపల్ ప్రత్యేక బడ్జెట్ సమావేశం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పాలకవర్గం గురువారం 2024 - 25 ఆర్థిక సంవత్సరంనకు గాను 10.22 కోట్ల రూపాయల బడ్జెట్ ను ప్రవేశపెడుతూ ప్రత్యేక బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక అధ్యక్షత వహించగా ప్రత్యేక బడ్జెట్ ప్రతిపాదనలను జూనియర్ అకౌంట్స్ అధికారి జి. సంధ్యారాణి ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి సాధారణ నిధుల అంచనా ఆదాయం 6.77 కోట్ల రూపాయలుగా, 2024 - 25 సంవత్సరానికి ప్లాన్, నాన్ ప్లాన్, ఇతర నిధుల అంచనా ఆదాయం 3.45 కోట్ల రూపాయలు, మొత్తం అంచనా ఆదాయం 10,22,00,000 రూపాయలుగా ప్రతిపాదించారు. 2024 - 25 సంవత్సరంలో సాధారణ నిధుల అంచనా వ్యయము 6.77 కోట్ల రూపాయలుగా, 2024 - 25 సంవత్సరానికి ప్లాన్, నాన్ ప్లాన్, ఇతర నిధుల అంచనా వ్యయం 3.45 కోట్ల రూపాయలుగా, మొత్తం అంచనా వ్యయం 10.22 కోట్ల రూపాయలుగా ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్లు, కమిషనర్ సల్వాది సమ్మయ్య, కార్యాలయ మేనేజర్ కె. రాం మోహన్ రాయ్, మున్సిపల్ డిప్యూటీ డిఈ డి. ప్రభాకర్, ఇంచార్జి మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ జి. సాంబరాజు, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ అశ్వినీ గాంధీ, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్ రావు, అకౌంట్స్ సెక్షన్ కంప్యూటర్ ఆపరేటర్ బండ వెంకటేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇఫ్కో సభ్యులుగా ఎన్నికైన చొప్పదండి ప్యాక్స్ చైర్మన్

**సూర్య, చొప్పదండి**

ఇఫ్కో సభ్యులుగా చొప్పదండి సహకార సంఘం చైర్మన్ వెల్మ మల్లారెడ్డి ఎన్నికయ్యారు. కరీంనగర్ లోని డీసీఎంఎస్ కార్యాలయంలో జరిగిన ఇఫ్కో సర్వసభ్య సమావేశానికి హాజరయ్యే ఎన్నికల లో చొప్పదండి సహకార సంఘం అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి, పోరండ్ల సహకార సంఘం అధ్యక్షులు స్వామి రెడ్డి, గట్టుదుద్దేనపల్లి సహకార సంఘం అధ్యక్షులు రాధా కిషన్ రావు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. వీరు రాబోయే ఐదు సంవత్సరాల కాలాని కిగాను ఇఫ్కో ఆర్జీబీ సభ్యులుగా ఉంటారని తెలిపారు. ప్రతి ఏటా జరిగే ఇఫ్కో సర్వసభ్య సమావేశంలో ఆయా సొసైటీల తరపున పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో టీస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, ములకనూరు కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి పాల్గొని ఎన్నికైన సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా వెల్మ మల్లారెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎల్ల వేలలా కృషి చేస్తున్నామని అన్నారు. అలాగే ఇఫ్కో సంస్థ సభ్యులుగా కూడా రైతు లకు లబ్ది చేకూరే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని అన్నారు.

## 23 కోట్ల 25 లక్షల తో మున్సిపల్ బడ్జెట్ ఆమోదం .

**సూర్య జమ్మికుంట 1**

జమ్మికుంట మున్సిపాలిటీ 2024 25 సంవత్సర సాధారణ బడ్జెట్ సమావేశం గురువారం నిర్వహించారు 23 కోట్ల 24. లక్షల 74 వేల రూపాయల బడ్జెట్ కు మున్సిపల్ పాలకవర్గం ఆమోదం తెలిపారు ఇందులో అంచనా సాదారణ ఆదాయము . 766.38 లక్షలు కాగా గ్రాంట్ ల ద్వార ఆదాయము . 1558.36 లక్షలు మొత్తం ఆదాయము . 2324.74 లక్షలు గా అంచనా వేశారు సాదారణ వ్యయము . 756.76 లక్షలు కాగా గ్రాంట్ ల ద్వార వ్యయము. 1558.36 లక్షలు ఉంటుందని మొత్తం వ్యయము . 2314.12 లక్షలు గా మిగులు 10.62 లక్షలు ఉంటుందని అంచనా వేశారు ఈ బడ్జెట్ ను కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు సమావేశము లో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు కమీషనర్ మొహమ్మద్ ఆయాజ్ , మెజారిటీ కౌన్సిల ర్స్ మేనేజర్ భూపాల్ రెడ్డి అకౌంటెంట్ విమల , ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు .



# దానాపూర్ ఎక్స్ ప్రెస్ హాల్ట్ పై బిజెపి హర్షం

**సూర్య జమ్మికుంట**

ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సికింద్రాబాద్ - దాణాపూర్ ఎక్స్ ప్రెస్ రైలు (12791/92) జమ్మికుంటలో ఆగడానికి రైల్వే శాఖ అధికారులు చర్యలు తీసుకోవడం హర్షనీయమని, ఇది రైల్వే ప్రయాణికులకు వ్యాపారులకు శుభవార్త లాంటిదని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. దానాపూర్ ఎక్స్ ప్రెస్ జమ్మికుంటలో ఆపడానికి రైల్వే శాఖ చర్యలు తీసుకున్నందున స్థానిక బిజెపి శ్రేణులు రైల్వే స్టేషన్లో ప్రధాని మోదీ, రైల్వే మంత్రి అశ్విన్ కుమార్, ఎంపీ బండి సంజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దాణాపూర్ ఎక్స్ ప్రెస్ ను జమ్మికుంటలో ఆపేలా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ జాతీయ ప్రధాన



కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ పలుమార్లు కేంద్రం దృష్టికి, రైల్వే మంత్రి అశ్విన్ కుమార్ , అధికారుల దృష్టికి తీసుకెళ్లారని, తప్పనిసరిగా జమ్మికుంటలో ఆగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడంతో సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి ఈ మేరకు చర్యలు తీసుకోవాలని రైల్వే శాఖ అధికారులను ఆదేశించారని తెలిపారు. ఈ మేరకు సికింద్రాబాద్ నుండి దాణాపూర్ వెళ్లే ఎక్స్ ప్రెస్ రైలును జమ్మికుంట స్టేషన్ లో ఆగేలా ఏర్పాట్లు చేస్తూ రైల్వే శాఖ ఆదేశాలు జారీ చేయడం సంతోషకరమన్నారు. దాణాపూర్ ఎక్స్ ప్రెస్ తో కాశీ, నాగపూర్ వంటి పట్టణాలకు నేరుగా వెళ్లే అవకాశం కలిగిందని, తద్వారా ఎంతో సమయం, డబ్బు ఆదా అవుతాయని , ప్రయాణికులకు వ్యాపారస్తులకు ఇది ఎంతో ఉపయోగకరమని , ప్రజలందరికీ ఇది శుభవార్త లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో గంగాడి కృష్ణారెడ్డి, మాడ వెంకటరెడ్డి, జీడి మల్లేష్, పల్లపు రవి, తిరుపతి శ్రీనివాస్, ఠాగూర్ రాజేష్, మోతే స్వామి, అప్పం మధు యాదవ్, కొలకని రాజు, ఇటికల సరూప, మోడం రాజు, ఠాగూర్ రాకేష్, గిరవని విజేందర్, గండికోట సమ్మయ్య, రాచపల్లి ప్రశాంత్, శనిగరపు రవి, లకిడే రాజు, మర్రి రవీందర్, గుర్రం సంతోష్, ఏ రామస్వామి, మేడిపల్లి మహేష్, కేశ స్వరూప, గుండ్ల తిరుపతి, య%శీ%సాని సమ్మయ్య కార్యకర్తలు వ్యాపార వేత్తలు పాల్గొన్నారు.

# బీడీ కార్మికుల హక్కులు సమస్యలు పరిరక్షించాలి

**సూర్య -కోరుట్ల**

దేశంలోని బీడీ కార్మికుల హక్కులు సమస్యలు పరిరక్షించాలని బీడీ అండ్ సిగర్ యాక్టు 1966 చట్టంను అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్ర బీడీవర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి సుతారి రాములు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.గురువారం బీడీ కార్మిక సంఘం ఏఐటీయూసీ జగిత్యాల జిల్లా కమిటీ సమావేశం కోరుట్లలో సి ప్రభాకర్ భవన్లో జరిగింది. ఈసందర్భంగా నేతలు మాట్లాడుతూ ఈ బీడీ పరిశ్రమ 14 రాష్ట్రాలలో ఉందని ఈ ఉపాధి పై అనేకమంది, రైతులు కూలీలు కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారన్నారు. అందులో నిరక్షరాస్యులైన పేద మహిళ బీడీ కార్మికులు ఉన్నారని, పేర్కొన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం యాంటీ వర్కర్స్ మాంటినేషన్ పీపుల్ పాలసీని అమలు చేస్తున్నదని విమర్శించారు. మతతత్వ కార్పొరేట్ శక్తులతో మిలితమైన పాలన దేశంలో నడుస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మరోవైపు దేశ సహజ, వానరులను లుటీ చేస్తున్న తీరును ఆయన వివరించారు. బీడీ పరిశ్రమపై కేంద్రం వ్యవహరిస్తున్న తీరు వల్ల లక్షలాదిమంది కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఆవేదన వ్యక్తం చేశారు. శేషును ఎత్తివేసారని,జీఎస్టీ అధికం గా వేయడం వల్ల బీడీ సిగార్ పరిశ్రమలు



దివాలా తీస్తున్నాయని చెప్పారు. దీంతో వారంలో రెండు మూడు రోజులు పని కూడా దక్కడం లేదని వాపోయారు. నాలుగు ఏళ్లుగా మెడికల్ బెనిఫిట్ అందడం లేదని వారి స్కాలర్షిప్లు ఇవ్వడం లేదని సంక్షేమ పథకాలు లేవి వర్తింప చేయడం లేదని, విమర్శించారు. ఈపీఎఫ్ఓ సంస్థలో పిఎఫ్ పొంది 50 నుండి, 58 ఏళ్లు నిండిన తర్వాత రాజీనామా చేస్తే బీడీ కార్మికులకు ఈపీఎఫ్ పెన్షన్ పథకం 2005 ప్రకారం కేవలం 1000/- రూపాయల లోపే కనీస పెన్షన్లు అందుతుందన్నారు. ఈపీఎఫ్ సెంట్రల్ బోర్డ్ ట్రస్ట్ సంస్థలు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక కార్మిక శాఖ అధికారులు నిర్ణయం చేసిన ప్రకారం 6000/- కనీస పెన్షన్ అమలు చేయాలి అన్నారు.2008 సంవత్సరం నుండి నిలిపి వేసిన ఆర్వోసి బీమాసౌకర్యం పునరుద్ధరించాలని, అలాగే నామిని పెన్షన్ ఇవ్వాలి అని యూఏఎన్ అలాట్ మెంట్ గాని, జెడి జాయింట్ డిక్లరేషన్ ఫామ్ గాని, డెత్ జెడి గాని ఆధార్ కార్డు కేవైసీజెడి గాని యధావిధిగా, కంపెనీ ఎంప్లాయర్ తో తీసుకొని తొందరగా పరిష్కరించాలి అని అన్నారు బీడీ కార్మికులకు దేశవ్యాప్తంగా ఒకే వేతనం ఉండి బీడీ కార్మిక సంక్షేమ ఆస్పత్రులకు తగినన్ని నిధులు కేటాయించి మెరుగైన వైద్య సౌకర్యం కల్పించా లన్నారు. బీడీ పరిశ్రమను రక్షించాలని బీడీ కార్మికుల ఉపాధిని కాపాడాలని కేంద్రం ప్రభుత్వం విధించిన జీఎస్టీ నీ తగ్గించాలని ఎలాంటి ఆంక్షలు లేకుండా బీడీ కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్లు ఇవ్వా లనీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా బీడీ కార్మికులకు ఇల్లు నిర్మించి సొంత స్థలం ఉన్న కార్మికులకు 10 లక్షల ఆర్థిక సహాయం తో పాటు బీడీ కార్మికులకు నెలలో 26 రోజుల పని కల్పించి. బీడీ అండ్ సిగార్ యాక్ట్ చట్టం 1966 ను అమలు చేయాలి అని అన్నారు.ఈ డిమాండ్ల సాధనకై ఆల్ ఇండియా బీడీ అండ్ సిగార్ వర్కర్స్ ఫెడరేషన్ ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా మార్చి 11న చలో పిఎఫ్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీడీ వర్కర్స్ యూనియన్ నేతలు కొక్కుల శాంత, ఎండి ముక్రం, చేన్నవిశ్వనాథం, ఎన్నంరాదా, ఎన్నం రాజ గంగు, కిరణ్, శ్రీనివాస్, వెన్న మహేష్, అందే వంశీ కృష్ణ, ఎండి ఉస్మాన్, శ్రీగాధ దేవదాస్, రాడా అశోక్, సత్తమ్మ ,భాగమ్మ, పద్మక్క, నర్సక్క, తదితరులు పాల్గొన్నారు.

## హిమ్మత్ రావుపేటలా ఘనంగ శివ పార్వతి ల కల్యాణం

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని హిమ్మత్ రావు పేట గ్రామ శివాలయంలలో ఆలయ కమిటీ సభ్యుల అధ్వర్యంలో ఘనంగ శివ పార్వతిల కల్యాణం గురువారం రోజు జరిగింది. ప్రత్యేక పూజారుల సమక్షంలో ఈ కార్యక్రమం ను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాం ను నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జడ్పీటిసి పునుగోటి ప్రశాంతి-కృష్ణారావు, తిర్మాలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, మండల వ్యవసాయ అధికారి పర్లపల్లి జ్యోతి, అటవి అధికారి లత, పలువురు మాజీ సర్పంచ్ లు,గ్రామ ప్రజలు, భక్తులు,మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శివ నామాలతో ఆలయ సముదాయం మారుమోగింది.

## ముస్తాబ్ అవుతున్న శివాలయాలు

**సూర్య,మెట్ పల్లి టౌన్**

పట్టణంలోని ఓంకారేశ్వర ఆలయం, ఇంద్రణగర్ శివాలయం,మరియు అరపేటలోని శివాలయం లు శివరాత్రి సందర్భంగా గురువారం అందంగా ముస్తాబు చేశారు. వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఓంకారేశ్వర ఆలయ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మైలరపు రాంబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఓంకారేశ ఆలయం లో ఉండే శివాలయాన్ని శివరాత్రి రోజున పట్టణంలోని ప్రజలు చుట్టుపక్కల ప్రజలు వచ్చి శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కలు సమర్పించుకుంటారు అని తెలిపారు. వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి దేవాలయ అధ్యక్షులు చాడ సురేష్, వాసవి గార్డెన్స్ అధ్యక్షులు కోట కిరణ్, కార్యదర్శి ఎల్మీ రవి, వాసవి దేవాలయ కార్యదర్శి చిట్టిమిల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య- కోరుట్ల**



వెంకటాపూర్ గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ వేడుకలకుముఖ్య అతిథిగా ఎంపీపీ తోట నారాయణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ నాగమణి , మాజీ సర్పంచ్,మాజీ వార్డ్ సభ్యులు, మాజీ ఉపసర్పంచ్ లు, గ్రామ పెద్దలు నాయకులు, కార్యదర్శి నరేష్,మహిళా సంఘాల సభ్యులు, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు, ఆయమ్మలు, ఐకేపీ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కూ వినతిపత్రం ఇచ్చినా ఎమ్మెల్యే

**సూర్య, మెట్ పల్లి టౌన్**



కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గురువారం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పై మోసపూరిత వ్యవహార శైలికి నిరసనగా జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా కి వినతి పత్రం అందజేశారు. వీరితో పాటు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కూడా ఉన్నారు. అనంతరం జిల్లాలోని కలెక్టర్ యాస్మిన్ భాష నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ ముందస్తు వేడుకల్లో సంజయ్ పాల్గొన్నారు

## ప్రైవేటు కళాశాలల రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి ఘన సన్మానం

**సూర్య జగిత్యాల**



ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రిపి.జి. కళాశాలల యాజమాన్య సంఘం ఎన్నికలలో జగిత్యాల రామకృష్ణ, ఎన్.ఎస్.వి.డిగ్రి, పి.జి.కళాశాలల చైర్మన్ యాద రామకృష్ణ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం జగిత్యాల పట్టణంలోని నలంద డిగ్రి పి.జి.కళాశాల చైర్మన్ శ్రీపాద నరేశ్,శ్రీ చైతన్య డిగ్రి కళాశాల చైర్మన్ ముసిపట్ల రాజేందర్,వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ మునీందర్, కొక్కుల రాజేందర్, వెంకట రమేశ్, మల్లికార్జున్, సురేశ్ , లెక్చరర్లు కార్యాలయ సిబ్బంది యాద రామకృష్ణను శాలువాలతో, గజమాలలతో జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. తెలంగాణ ప్రైవేట్ డిగ్రి, పిజి.కళాశాలల యాజమాన్య సంఘానికి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ మాట్లాడుతూ నా భుజ స్కంధాలపై ఉంచిన ఈ బాధ్యతకు కట్టుబడి ఉంటానని,వివిధ సమస్యల పరిష్కారానికి త్రికరణ శుద్ధితో శతవిధాలా నేను ప్రయత్నిస్తానని చెప్పారు. తనపై పూర్తి నమ్మకాన్ని పెట్టుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## మెట్ పల్లి ఉద్యోగులకు ఉత్తమ మహిళలుగా అవార్డ్

**సూర్య, మెట్ పల్లి టౌన్**



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ అస్మిన్ భాష చేతుల మీదుగా గురువారం ఉత్తమ మహిళలుగా మెట్పల్లి మున్సిపల్ ఉద్యోగులైన రెవెన్యూ ఆఫీసర్ కే.ఉమా మరియు మెప్మా ఆపరేటర్ బి.పల్లవి ఎన్నికైన సంధర్భంగా వారికి కలెక్టర్ చేతులమీరుగా అవార్డు ఇచ్చి, ప్రశంసా పత్రం అందజేశారు. ఉత్తమ మహిళలుగా ఎన్నికైనందుకు వీరికి పట్టణ మున్సిపల్ ఉద్యోగులందరూ శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.




## మున్నూరు కాపు జిల్లా మహిళా కార్యదర్శిగా గంగం జలజ

**సూర్య జగిత్యాల**



తెలంగాణ మున్నూరు కాపు సంఘం జగిత్యాల జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా జగిత్యాల పట్టణంకు చెందిన గంగం జలజ ను నియమిస్తూ రాష్ట్ర సెక్రటరీ జెనెరల్ హరి అశోక్ కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొమొరెడ్డి విజయ్ ఆజాద్ ఆదేశాల మేరకు మున్నూరు కాపు మహిళా సంఘ సేవలు పలు ఏళ్లుగా చేస్తున్న గుర్తింపు కు ఆమెను మహిళా దినోత్సవం రోజున ఈ పదవిలో నియమించినట్లు ఆ ఉత్తర్వుల్లో హరి అశోక్ కుమార్ పేర్కొన్నారు.జలజను నియామక సందర్భంగా జిల్లా మున్నూరు కాపు నేత పోతం శెట్టి సతీశ్ రాజ్, మున్నూరు కాపు మహిళా సంఘం అధ్యక్షురాలు పుప్పాల విజయ,సంయుక్త కార్యదర్శి బక్కశెట్టి లక్ష్మి,తదితరులు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నూతన నియామకం

**సూర్య మల్లాపూర్**



కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ నాసర్ లు నియమించబడ్డారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డి, నాసర్ లను మండల నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ.. తమ నియమకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకులు కృష్ణారావు, మల్లాపూర్ మాజీ జెడ్పిటిసి ఎలాల జలపతి రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మర్రిపల్లి మల్లయ్య, ఎర్ర భూమయ్య, రామ లక్ష్మణ్, కోటగిరి ఆనంద్ గౌడ్, ఎలెటి నర్సారెడ్డి, పుంద్ర లక్ష్మారెడ్డి, దురిశెట్టి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యకు ప్రభుత్వ కళాశాలలో చేరాలి



**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో పదవ తరగతి పాసైన తర్వాత ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని విద్యార్థులను కొడిమ్యాల సామాజిక కార్యకర్త కొలకాని మనోహర్ కోరారు. గురువారం కొడిమ్యాల మండలం కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఉద్దేశించి సామాజిక కార్యకర్త కొలకాని మనోహర్ ముదిరాజ్ మాట్లాడుతూ పదవ తరగతి అనంతరం ఇంటర్ విద్య కోసం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని కోరారు. అలాగే విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో ప్రభుత్వం కలిపిస్తున్న ఉచిత ప్రవేశం, ఉచిత పుస్తకాలు, ఉపకార వేతనాలు వంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన ఉండటం వలన మంచి ఫలితాలు వస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కళాశాల అధ్యాపకులు డా. పి. తిరుపతి, ఎం. ప్రవీణ్ కుమార్, సామాజిక కార్యకర్తలు అక్షయ్, శ్రీకాంత్, రాజ్ కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# హరి హర మహాదేవ శంభో శంకర..

## ● నేడు మహా శివరాత్రి

**సూర్య-పెద్దపల్లి రూరల్**

హరి హర మహాదేవ శంభో శంకర..అంటూ శివనామ స్మరణతో శివ సన్నిధులు మారుమోగుతాయి. శివుడు అనగా కల్మషము లేని వాడు. తమో, రజో, సత్వ గు ణాలేవీ అంటనివాడు. అంటే ఈ సకలచరాచర జగత్తులో ప్రకృతిసిద్ధంగా జనించే ఎలాంటి మానసిక, భౌతిక గుణాలచే ప్రభావితం కానివాడు. అందుచేత శివనామస్మరణం సకలజనులని పరిశుద్ధం చేస్తుందని పురాణాలు చెబుతాయి. భక్తితో కొలిచే భక్తులకు మోక్షం ఇచ్చి.. శివుని దర్శనం సర్వ పాప హరణం. నేడు మహాశివరాత్రి పర్వదినం.

### సర్వం శివ మయం..

సకల దేవతలలో అత్యంత శక్తివంతులైన త్రిమూర్తులలో బ్రహ్మ , విష్ణుతో పాటు శివుడు ఒకరు. బ్రహ్మ సృష్టికర్త, విష్ణువు సంరక్షకుడు అయితే శివుడు లయకారుడు. అనగా కరిగిపోయే శక్తి స్వరూపుడు. సృష్టిలోని ఏ జీవి అయినా నాశనం అవ్వాల్సిందే, తిరిగి మరో రూపంలో జన్మించాల్సిందే. అదే సృష్టి ధర్మం. పునర్జన్మ పొందాలంటే మరణం అనివార్యం కాబట్టి శివుడు సృష్టించడానికి కరిగిపోతాడు. ఏ జీవి అయినా "ప్రాణమున్నంతవరకు శివం.. ప్రాణం పోతే శవం" అంటారు. కాబట్టి జీవితం, మరణం, సృష్టి , విలయం అన్నీ శివస్వరూపాలే. శివరాత్రి నాడు శివలింగానికి రుద్రాభిషేకం చేయించడం మంచిది. అంతేకాదు జాగారం వుండి శివ పంచాక్షరి మంత్రంతో ధ్యానం చేయడం వల్ల ఎంతో మేలు జరుగుతుందని నమ్ముతారాయన భక్తులు. కనుకనే మహాశివరాత్రి నాడు నమ శ్శివాయ అంటూ మారుమోగుతాయి శివాలయాలన్నీ. 'త్రయంబకం యజామహే...' అంటూ మృత్యుంజయ మంత్రం జపిస్తే సకల రోగబాధలూ తగ్గి, పూర్ణాయుష్షు లభిస్తుందని ప్రతీతి. శివరాత్రి నాడు కలిగినంతలో దానాలు చేయడం వల్ల సత్ఫలితాలు లభిస్తాయి. అందుకే చేసిన వాడికి చేసుకున్నంత మహాదేవా అన్నారు. ఇవేవీ చేయ(లే)కపో యినా నిర్మలమైన మనస్సుతో వీలైనన్ని సార్లు ఓం నమశ్శివాయ అనే పంచాక్షరీ మంత్ర జపం చేసినా చాలు, ఆ బోళాశంకరుడుపొంగిపో యి వరాలిస్తాడు.

### ఆయన రూపం అపురూపం....

శివుడు నిరాకారుడు. సాకారుడు కూడా. అదే ఆయన ప్రత్యేకత. పరమశివుని ఆకృతిలో ఒక్కొక్క దానికి ఒక్కొక్క అర్థం ఉంది. శివుని త్రిశూలం సత్వ, రజ, తమో గుణాలకు ప్రతిరూపా పాలు. డమరుకం శబ్ద బ్రహ్మ స్వరూపం. ఆయన శిరస్సును అలంకరించిన చంద్రవంక మనోనిగ్రహానికి, గంగాదేవి శాశ్వతత్వానికి ప్రతీక. శివుడి దేహంపై గల సర్పాలు భగవంతుని జీవాత్మలుగాను, ధరించిన ఏనుగు చర్మం అహంకారాన్ని త్యజించమని, ఆశీనంపైన పులిచర్మం కోరికలకు దూరంగా ఉండమని, భస్మం పరిశుద్ధతనూ సూచిస్తాయి. ఆయన పట్టుకున్న నాలుగు జింక కాళ్ళు చతుర్వేదాలకు, నంది ధర్మదేవతకు, మూడవ నేత్రం జ్ఞానానికి సూచిక. మహాశివరాత్రి పండుగను జరుపు కోవడంలో మూడు ప్రధానమైన విషయాలు ఉన్నాయి. శివార్చన, ఉపవాసం, జాగరణం. శివరాత్రి రోజున సూర్యోదయానికి ముందుగానే నిద్రలేచి, స్నానాది కార్యక్రమాలు పూర్తి చేసుకుని, శివలింగాన్ని షోడశోపచారాలతో పూజించాలి. శివభక్తులను పూజించి వారికి భోజనం పెట్టాలి. శివాలయానికి వెళ్ళి, శివదర్శనం చేసుకోవాలి ఇది శివార్చన. ఇక రెండోది ఉపవాసం. ఉపవాసమంటే శివరూపా పాన్ని ధ్యానిస్తూ, శివ నామస్మరణం చేయడం. మూడోది జాగారం. శివరాత్రి నాటి సూర్యాస్తమయం మొదలు మర్నాడు సూర్యోదయం వరకు.. నాలుగు జాములు నిద్రపో కుండా మేల్కొని ఉండటం. ఈ విధంగా జాగారం చేసిన వారికి పునర్జన్మ ఉండదని స్కాంధ పురాణం చెబుతోంది. శివరాత్రి రోజున భగవన్నామ స్మరణం సమస్త పా పాపాలను నశింపజేస్తుంది. శివరాత్రి నాడు చేసే జాగారాన్ని వ్యర్థ ప్రసంగాలతోనో, ఎలాంటి ప్రయోజనం లేని వాటిని చూస్తూనో కాకుండా శివనామాన్ని స్మరిస్తూ, శివ గాథలను చదువుకుంటూ శివలీలలను చూస్తూ చేసినట్లైతే కాలాన్ని సద్వినియోగం చేసుకున్నట్లవుతుంది. ఇంకా పుణ్యమూ, పురుషార్థమూ రెండూ లభిస్తాయని శాస్త్రం చెబుతోంది.

### ముస్తాబైన శివాలయాలు...

శైవ క్షేత్రాలన్నీ విద్యుత్ దీపాలు, రంగులతో సరా వ్ంగ సుందరంగా ముస్తాబయ్యాయి. నేడు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వ హించ నున్నారు. శివరాత్రి పండుగ సందర్భంగా మార్కెట్లన్నీ భక్తులతో కిటకిట లాడు తున్నాయి. పండ్ల ధరలు మరింత ప్రియ మయ్యాయి.

### సందడిగా మార్కెట్లు...

శివరాత్రి వేడుకల సందర్భంగా పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని జండా చౌరస్తాలో సందడిగా మారాయి. శివరాత్రి పండుగ కోసం పండ్లు, కూరగాయలు, దీపారాధనకు కంచుళ్లు ( దీపాంతలు ) కొనుగోలు చేసేందుకు భక్తులు భారీగా మార్కెటకు చేరుకున్నారు. దీంతో మార్కెట్ పరిసరాలు సందడిగా మారాయి. ఒకేసారి జనం మార్కెట్లకు చేరడంతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బంది తలెత్తింది. ఇదిలా ఉండగా శివరాత్రి పండుగ సందర్భంగా పండ్ల ధరలు అమాంతం పెంచేశారు. సాధారణ రోజుల కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తుండటంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

# ముత్తారం సహకార సంఘం నిధుల లెక్క తేలాల్సిందే

**- 43 కోట్ల ఖర్చుల పై.. డైరెక్టర్ల నిలదీత - వచ్చే జనరల్ బాడీ సమావేశంలో చర్చించుకుందామని చైర్మన్ యాదగిరి రావు హామి**

**సూర్య ముత్తారం**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి హయాంలో వెచ్చించిన నిధులు వాటి ఖర్చుల వివరాలపై ఆ సంఘం డైరెక్టర్లు నిలదీశారు. పీఏసీఎస్ కార్యాలయంలో నూతన ప్రమాణ స్వీకారం చేసిన అల్లాడి యాదగిరిరావు చైర్మన్ అధ్యక్షతన జరిగిన పాలకవర్గ సమావేశంలో గతంలో రూ. 43 కోట్లకు పైగా మంజూరైన నిధులకు ఖర్చులు సమానంగా చూపడంతో గతంలో ఏం జరిగిందో అని అయోమయానికి గురైన డైరెక్టర్లు ఈ తీర్మానానికి నిరాకరించారు. ఈ విషయాని మొదట మాజీ వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి ప్రశ్నించడంతో మిగతా డైరెక్టర్లు సైతం జనరల్ బాడీ మీటింగ్ లో వాటి లెక్కల వివరాలు తేల్చిన తర్వాతనే వాటిపై సంతకాలు చేస్తామని తేల్చి చెప్పారు. సహకార సంఘంలో వివిధ అభివృద్ధి పనులు, రుణాలు



తదితర అంశాలతో పాటు ఈ ఏడాది రూ. 43 కోట్ల వ్యవహారంలో భారీ అవినీతి జరిగిందని ఈ సంఘం డైరెక్టర్ మద్దెల వెంకటలక్ష్మి భర్త రాజయ్య విజిలెన్స్, సంబంధిత ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారని ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని డైరెక్టర్లు చర్చించుకోవడం శోచనీయం. చివరకు ఆ సంఘం చైర్మన్ అల్లాడి యాదగిరిరావు జోక్యం చేసుకొని రూ. 43 కోట్ల వ్యవహారం జనరల్ బాడీ మీటింగ్ లో చర్చిద్దామని తీర్మానించడంతో డైరెక్టర్లు సమావేశానికి ఒప్పుకున్నారు. కాగా డైరెక్టర్లు రమణారెడ్డి, గిరి వీరేందర్ మధ్యలోనే వెళ్లిపోయారు. సింగిల్ విండో చైర్మన్ యాదగిరి రావు మాట్లాడుతూ గతంలో సొసైటీలో ఏమైనా అవకతవకలు జరిగి ఉంటే వాటిపై పాలకవర్గం చర్చించి చర్యలు తీసుకోవాలని ఉన్నతాది ,కారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. పాలకవర్గం సహకారంతో సహకార సంఘం పటిష్టతకు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో సంఘం అభివృద్ధికి, మండలంలోని రైతుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సీఈవో దాసరి ప్రసాద్, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎలువాక కొమరయ్య, డైరెక్టర్లు కొంకటి మల్లన్న, గుజ్జ గోపాల్ రావు, మద్దెల వెంకటలక్ష్మి, ముడుసు ఓదెలు, అల్లం నిర్మల, నాయిని పార్వతమ్మ పాల్గొన్నారు.

# మచ్చుపేట, మైదంబండ గ్రామాలలో సిమెంట్ రోడ్లు ప్రారంభం

**సూర్య ముత్తారం**

ముత్తారం మండలంలోని మచ్చుపేట, మైదంబండ గ్రామాలలో ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంజూరు చేసిన సిమెంటు రోడ్లను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్, యువజన కాంగ్రెస్ పార్టీ ముత్తారం మండల అధ్యక్షుడు బియ్యని శివ కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్ భాష, గ్రామ శాఖ అధ్యక్షుడు బూడిద శ్రీనివాస్, ఈ కార్యక్రమంలో మచ్చుపేట, మైదంబండ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముత్తారం మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








# ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని సహజ ను సన్మానించిన డీఈఓ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ట్రిపుల్ ఐటీ విద్యార్థిని నగునూరి సహజ ను గురువారం పెద్దపల్లి డీఈవో డి.మాధవి సన్మానించారు. బేగంపేటకు చెందిన నగునూరి సతీష్-శైలజల కూతురు సహజ రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి వరకు, బేగంపేట ప్రభుత్వ పాఠశాలలో 9,10 వ తరగతి పూర్తి చేసింది. బాసర ట్రిపుల్ ఐటీ లో 6 సంవత్సరాల కోర్సులో చేరింది.రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని, ప్రస్తుతం బీ.టెక్ (ఈ.సి.ఈ) ఫస్ట్ ఇయర్ విద్యను అభ్యసిస్తుంది. ముంబై కి చెందిన సిమెన్స్ కంపెనీ స్కాలర్ షిప్ కి ఎంపిక అయ్యింది. ప్రభుత్వ పాఠశాలలో చదివి , ఉన్నత విద్య కూడా ప్రభుత్వ కళాశాల లో చదవడం పై డీఈవో మాధవి ఈ విద్యార్థినిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.వో పల్లేపాటి సంపత్ రావు, హెచ్.ఎం వేగోళపు సదానందం, తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, ఎంపిటిసి దర్మాల రాజ సంపత్, మాజీ విద్య కమిటీ చైర్మన్ నగునూరి శ్రీనివాస్, మాజీ హెచ్.ఎం కొప్పుల శ్రీపాద రావు, కాంప్లెక్స్ హెచ్.ఎం తూము శోభన్ రావు, మండల నోడల్ అధికారి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి.

**- బాలికా సాధికారతపై విద్యార్థులకు అవగాహన.**

**- సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్ 02.**

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి అన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండల పరిధిలోని మల్యాల ఆదర్శ పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మహిళా సాధికారత కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. మండల పరిధి లోని మల్యాల ఆదర్శ పాఠశాలలో బాలకా సాధికారతపై పలువురు అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగావున కల్పించారు. మల్యాల ఆదర్శ పాఠశాల పి ఎం 9 పాఠశాల గా ఎంపికైంది. ఈ సందర్భంగా సిఐ సుబ్బారెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్ లు బాలిక సాధికారత, గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, సైబర్ నేరాలు, అగ్ని మాపక నివారణ, ఆర్థిక అక్షరాస్యత, చట్టపరమైన అక్షరాస్యత, ర్యాగింగ్ నిషేధ చట్టం,పోక్సో యాక్టు మొదలయిన విషయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే వ్యక్తిగత వివరాలను ఎవరికి ఇవ్వకూడదని, బ్యాంకులు ఓటీపీలు అడగవని ఓటీపీలు ఎవరికి చెప్పవద్దని సూచించారు,పాఠశాల ప్రిన్సిపాల్ జె. శ్రీనివాస్ గారు మాట్లాడుతూ బాలికా సాధికారతపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషికి తగ్గట్లుగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, మెడికల్ పోలీసు సిబ్బందితో పాటు స్వచ్ఛంద సంస్థలు సహాయ సహకారాలను అందించి చేయూతను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గారు, సి, ఐ సుబ్బారెడ్డి,ఎస్ ఐ ఓంకార్ యాదవ్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఏ ఎస్ ఐ నీలిమ, వైస్ ప్రిన్సిపాల్ ఎం.డి షాదుల్, జిసిఇసి కన్వీనర్ సునిత దత్తా, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పోలీసు అధికారులు, విద్యారులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళ ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యం

## - అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**
మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జగిత్యాల %×ణూజ% సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు అని తెలిపారు. గృహలక్ష్మి, మహాలక్ష్మి వంటివి రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఆధారిత కార్యక్రమాలను ప్రవేశ పెట్టి అమలు పరుస్తున్నదని అన్నారు. మహిళలు పొదుపు ఎక్కువగా చేస్తారని, నిరంతరం మహిళలు ఇంటి బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. శాశ్వతంగా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం మహిళా స్వయం సంఘాలకు రుణాలను అందిస్తున్నదని తెలిపారు. మహిళలు లేకుండా సమాజం లేదని, మహిళా సాధికారతకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను



అమలు చేస్తున్నదని తెలిపారు. ఆరోగ్య విషయంలో ఎక్కువ ఇన్వెస్ట్ చేయాలని అన్నారు. సామాజికంగా, నైతిక బాధ్యతతో మహిళలు పనిచేస్తున్నారని వివరించారు. నేటి సమాజంలో ఆడపిల్లలతో ఎలా మెలగాలో ఇంటి నుండే మగ పిల్లలకు పోషకులు తెలియజేయాలని అన్నారు. జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ, మహిళల సహకారంతోనే అభివృద్ధి జరుగుతుందని, ప్రభుత్వం బాలకల కోసం ప్రత్యేకంగా గురుకులాలు ఏర్పాటు చేసిందని, మహిలాభ్యుదయం కోసం సఖీ కేంద్రాలను నెలకొల్పి బాధిత మహిళలకు అండగా నిలుస్తున్నా యని తెలిపారు. కోరుట్ల శాసన సభ్యులు డా. కే.సంజయ్ మాట్లాడుతూ, మహిలాలతినే దేశాభివృద్ధి జరుగుతుందని, మహిళలు జీవిత దాతలు అని వివరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ, మగవారితో ధీటుగా మహిళలు రాణిస్తున్నరని తెలిపారు. మునిసిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతీ మాట్లాడుతూ, మహిళా ఓర్పు, సహనం కలిగి ఉంటుందని, మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని కోరారు. రాయికల్ జడ్పీటిసి అశ్విని మాట్లాడుతూ, పురుషుల కంటే మహిళలు ముందంజలో ఉన్నారని, 50 శాతం రిజర్వేషన్ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. అనంతరం కలెక్టర్, జడ్పీటిసి, మునిసిపల్ చైర్ పర్సన్, జిల్లా అధికారిణి లు, పలు శాఖలలోని 130 మహిళా ఉద్యోగినులను ప్రశంసా పత్రం, మెమొంటో లతో సత్కరించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా సంక్షేమ అధికారిణి వాణి, వివిధ శాఖలలో మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- ఎంపిపి ముసిపట్ల రేణుక - తిరుపతి రెడ్డి**



**సూర్య, వీణవంక**
మహిళలు అన్ని రంగాలలో ముందుకు రాణించాలని ఎంపిపి ముసిపట్ల రేణుక – తిరుపతి రెడ్డి అన్నారు. గురువారం వీణ వంక మండల కేంద్రంలోని ఐకేపీ జీవన జ్యోతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు ఆర్థిక, సామాజిక, విద్యా రంగాలలో అభివృద్ధి చెందాలనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను ప్రవేశపెడు తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలీస్ విభాగం ద్వారా షీ టీమ్,198, 100 డయల్ పేరుతో మహిళలకు రక్షణ కల్పిస్తుందనీ వివరించారు. పొదుపు రుణాలను తీసుకొని చెల్లించడం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని హితబోధ జరుగుతుందని అన్నారు. యుబిఐ మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్ లు మాట్లాడుతూ మహిళలు పొదుపు రుణాలు సకాలంలో చెల్లిస్తున్నారని కొనియాడారు. ఈ కార్య క్రమంలో వివిధ గ్రామాల వివో అధ్యక్షులు, మండల సమాఖ్య సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రైతు కూలీ మృతి

**సూర్య, వీణవంక**



వ్యవసాయ పనులు చేస్తూ హఠాత్తుగా వ్యవసాయ రైతు కూలీ మృతి చెందిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో నేరుకుంట్ల పరుశురామ్ (45) అనే రైతుకూలీ పంట పొలంలో పని చేస్తూ హఠాత్తుగా స్పృహ కోల్పో యారు. గమనించిన తోటి కూలీలు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మరణించారు. తోటి వ్యవసాయ కూలీ మరణం పట్ల వ్యవసాయ కూలీలు ఆందోళన వ్యక్తం చేశారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని గంగ్రపల్లి గ్రామంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు)లో గురువారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గురుకుల పాఠశాల లోని విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ డిసీజెస్, వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద డ్రై డే మీద అవగాహన కల్పించారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులకు మందులు ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో ఎంఎల్ హెచ్పి డాక్టర్ హిమబిందు, శంకర్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల, సూపర్ వైజర్ స్వరూప, ఆరోగ్య శాఖ సిబ్బంది మణెమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు మహాలక్ష్మి దినోత్సవ వేడుకలు

**సూర్య, ఎండపల్లి**



ఎండపల్లి మండలం లో మండల గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం మహిళా దినోత్సవం సందర్భంగా ఎండి బషీర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మహిళలు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక ఎంపిటిసి ఎండి బషీర్ మాట్లాడుతూ మహిళా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు గృహజ్యోతి లో భాగంగా విద్యుత్ పథకం ఐదు వందల కి, సిలిండర్ అలాగే రాబోయే రోజుల్లో వచ్చే పథకం ఇందిరమ్మ ఇల్లు పథకం కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇలాంటి పథకాలు మరెన్నో మనందరికీ అందుతాయని ఎండి బషీర్ అన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారి తహశీల్దార్ రవికాంత్,ఏపీఎం చంద్రకళ,కార్యదర్శి ప్రభాకర్ మహిళా లు గ్రామస్తులు పాల్గొన్నారు.



## విద్యార్థి దశలోనే జీవిత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి

**సూర్య,చొప్పదండి**
విద్యార్థులు విద్యార్థి దశలోనే జీవిత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు కొనసాగాలని సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ సిహెచ్ లచ్చయ్య విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మదర్ తెరిసా పాఠశాలలో ఫాదర్ కరస్పాండెంట్ నాగోదు వినోద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్ లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఇంజనీర్ కావాలన్నా డాక్టర్ కావాలన్నా పోలీస్ అధికారి కావాలన్నా ఏది కావాలనుకున్న విద్యార్థి దశలోనే మనసులో ఒక బీజం వేసుకొని దాన్ని సాధించే దిశగా కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల సంపూర్ణ విద్య వికాసానికి తల్లిదండ్రులు కూడా వారి సహకారాన్ని అందించాలని కోరారు. ఈ స్ఫూర్తితో చిన్నారి విద్యార్థులు జీవి తంలో మరింత ఎదిగేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సంద ర్భం గా పలువురు విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలు వురు ను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఫాదర్ డైజో ఫాదర్ కిరణ్, ఫాదర్ శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు కూర్మాచలం రత్నాకర్ పాల్గొ న్నారు.



## మున్సిపల్ లో ముందస్తు మహిళ దినోత్సవ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని గురువారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, మహిళా కౌన్సిలర్లు, మహిళా ఉద్యోగులు కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఉత్తమ సేవలు అందించిన మహిళా ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కల్లేపల్లి రమాదేవి, మారేపల్లి సుశీల, మంద ఉమాదేవి, కేసిరెడ్డి లావణ్య, సృజన కుమారి, మంజుల, గోవిందుల స్వప్న, కొమురమ్మ, భాషబోయిన వనిత, నల్ల లక్ష్మి, మాసాడి స్వరూప, కొండ్ర జీవిత, కార్యాలయ టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ అశ్వినీ గాంధీ, సిబ్బంది రాణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణవేణీ పాఠశాలలో సైన్స్ ఫెయిర్

**సూర్య, చొప్పదండి**



శ్రీకృష్ణవేణి హై స్కూల్ చొప్పదం డిలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిం చారు. ఇం దులో భాగంగా విద్యార్థిని విద్యా ర్థులు సైన్స్ నమూ నాలను ప్రయోగాలను ప్రదర్శి ంచారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథి గా హాజరైన చొప్పదండి సీఐ రాచకొండ ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి విద్యార్థిని విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకుంటూ ముందుకు ఎదగాలని పాఠశాల ప్రిన్సిపాల్ లింగారావు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంబయ్య గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి వేడుకలకు సర్వం సిద్ధం

## - సర్వాంగ సుందరంగా ఆలయాలు

**సూర్య, వీణవంక**
మహాశివరాత్రి సందర్భంగా తెలంగాణ రాష్ట్రం లోని చారిత్రక శివాలయాలు శివనామ స్మరణతో మారుమోగనున్నాయి. శుక్రవారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాలన్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నాయి. వీణవంక మండల వ్యాప్తంగా ఉన్న శైవ క్షేత్రాలన్నీ విద్యుత్ దీపాలు, రంగులతో సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. నేడు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించనున్నారు. కాగా వీణవంక కమిటీ అధ్యక్షుడు రామిడి శ్రీనివాస్, నర్సింగాపూర్ గ్రామంతో పాటు వివిధ గ్రామాలలో కమిటీ అధ్యక్షులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అలాగే నర్సింగాపూర్ లో శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం 5.30 గంటలకు నందీశ్వర పూజ, 6 నుండి మధ్యాహ్నం 12.30 వరకు గర్భాలయములో అభిషేకములు, సాయంత్రం 5 గంటలకు బండ్లు తిరుగుట, రాత్రి 8.30 కు కళ్యాణ మహోత్సవం, రాత్రి 11.30 గంటల కు ఉత్సవ మూర్తులు ఆలయ ప్రవేశం, రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో గర్భాలయంలో భక్తులచే ఏకబిల్వర్చన జరగనుందని తెలిపారు. శనివారం ఉదయం 7 నుండి అన్నపూజ హారతి, తీర్థ వినియోగం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే



హరిహర క్షేత్రం నందు వేములవాడ దేవస్థాన మాదిరిగా కోడను కట్టుట, శావ తీయుట, గండ దీపం వెలిగించుట మొదలగు ప్రత్యేక కార్యక్రములు నిర్వహించబడునని కావున భక్తులు వినియోగించుకోగలరని ఆలయ అధికారులు తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల ఏర్పాటు

**సూర్య, హుజురాబాద్**
హుజురాబాద్ మండల ఎమ్మార్పీఎస్ అడ్ హక్ కమిటీ కన్వీనర్ గా రెంటాల రాజ్ కుమార్, కో కన్వీనర్ గా మునిగాల పోచయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం హుజురాబాద్ లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈనెల 8న కరీంనగర్ లో జరగబోయే సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్పీ జిల్లా నాయకులు రేణిగుంట్ల సాగర్ అన్నారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు రుద్రారపు రామచంద్రం, మారపల్లి శ్రీనివాస్, తునికి వసంత్, రుద్రారపు రవితేజ, మూర సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### పొలం ఎండిపోయే..

# దిక్కుతోచని స్థితిలో రైతులు..



- గత ఏడుకెసిఆర్ ప్రభుత్వంలో నీరుకు కొదవ లేదంటున్న రైతులు
- ఎల్లంపల్లి నీళ్లు రాక వేల ఎకరాలు ఎండుతున్న పంట పొలాలు

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలం లోని మల్యాల నర్సింగాపూర్ తిమ్మాపూర్ గ్రామాలలో ఏసంగి పంటకు నీరు అందక వరి పంట ఎండిపోవడంతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో ఆందోళనలో పడ్డారు గత ఐదారు సంవత్సరాల నుండి చందుర్తి మండలం శశశ్యామల మైందని ఎల్లంపల్లి నీళ్లు చందుర్తి మండలానికి ఎప్పుడైతే వచ్చినాయో అప్పటినుండి రైతుల సంతోషం అంతా ఇంతా కాకుండా పోవడంతో పాటు వరి పంట పండడంతో చందుర్తి రైతులు అభివృద్ధి పథంలో ప్రయాణించారు గత



సంవత్సరాల మాదిరిగానే ఎల్లంపల్లి నీళ్లు చందుర్తి మండలానికి వస్తాయని ఉద్దేశంతో ప్రతి రైతు తన పొలంలో వరి పంట వేశారు పంట పొట్టదశకు రాగానే భూగర్భ జలాలు అడుగున పడడంతో పంట పొలాలకు నీరు సరిపోక గత పదిహేను రోజుల క్రితం నుండి ఎల్లంపల్లి నీళ్ల కోసం రైతన్నలు ఎదురు చూడగా ఎట్టకేలకు రెండు రోజులు స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశానుసారం అధికారులు నీళ్లు వదిలారు అంటే నీళ్లను చూసి రైతులు వేలకొద్దీ ఖర్చు చేసి దాదాపు మూడు నాలుగు కిలోమీటర్ల మేర పైపులు కొనుగోలు చేసి పంట పొలాలకు నీరు పెట్టుకోవడానికి సిద్ధం కాగా రెండు రోజులు వచ్చిన నీళ్లు రైతన్న వాళ్ళ పొలాలలో చేరకముందే నీళ్లను అపుదల చేశారు పొట్టదశలోనే పొలాలు ఎండడంతో అనేక పెట్టుబడి పెట్టి రైతులు అప్పుల కొరల్లో చిక్కుకున్నారని రైతులకు ఇప్పటికైనా సాగునీటి సౌకర్యం కల్పించి అలాగే ఎండిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని పలువురు నాయకులు ఆరోపిస్తున్నారు గత ప్రభుత్వ ఆయాయంలో మండలంలో ఏ ఒక్క పొలం కూడా ఎండి పోలేదని ప్రతి సంవత్సరం ఎల్లంపల్లి నీళ్లు చందుర్తి మండలానికి వచ్చాయని చందుర్తి రైతులు ఆనందంలో ఉండేవారని ప్రస్తుతం చెందుర్తి రైతులు దుఃఖంలో పడ్డారని మండలానికి చెందిన ఇతర పార్టీల నాయకులు అంటున్నారు చందుర్తి మండలంలోని మల్యాల గ్రామంలో నెలకొల్పిన పంప్ హౌస్ లో సరిపడా నీరు లేక చెరువుల నింప లేక పోతున్నామని ప్రతి సంవత్సరము ఎల్లంపల్లి నీళ్లు రావడంతో చందుర్తి మండలం తో పాటు రుద్రంగి మండలం నాకు పంప్ హౌస్ ద్వారా చెరువుల నింపిపంట పొలాలకు నిరంధించామని సంబంధిత అధికారులు తెలిపారు ఏది ఏమైనప్పటికీ రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని మండల నాయకులు ఈ సందర్భంగా ఆరోపిస్తున్నారు.



## బతుకమ్మ ఆటపాటలతో ఘనంగా మహిళ దినోత్సవం.

**సూర్య బోయినపల్లి**

మహిళ దినోత్సవం పురస్కరించుకొని బోయినపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీపీ పర్ల పెల్లి వేణుగోపాల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బతుకమ్మ ఆటలతో పాటలతో ఆనందంగా మహిళ దినోత్సవం జరుపుకున్నారు. అనంతరం ఆయా శాఖలకు చెందిన మహిళ అధికారులు, సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు వారి యొక్క భావాలను సభ్యులందరితో కలిసి పంచుకున్నారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ నారి శక్తి లేనిదే సృష్టి లేదన్నారు. స్రీలను గౌరవించినప్పుడే నిజమైన మహిళా సాధికార ఉంటుందని, ప్రతి ఒక్కరూ స్త్రీలను గౌరవించాలని సూచించారు. మహిళ లు ఎక్కడ కూడా తలవంచకుండా ధైర్యంగా రాజకీయాల్లో, సమాజ సేవలో, అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. మహిళ సోదరీమణులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశీల తహసిల్దార్ పుష్పలత, ఎపిఎం జయసుధ, ఎంపీటీసీలు సంబ బుచ్చమ్మ, ఏవో ప్రణీత, ఏపీఎం సబిత, సూపర్వైజర్ నిర్మల,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మహిళ సంఘ సభ్యులు, సిఏలు, విఓఎలు పాల్గొన్నారు.

## వరి పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**సూర్య బోయినపల్లి**



మల్కాపూర్ గ్రామములో పంటల పరిశీలనలో భాగంగా 15 సర్వే నెంబర్లను ప్రత్యక్షంగా చూసి పంటలను నమోదు చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ప్రణీత తెలిపారు. ఏఈఓలు రజిత, శ్రీదేవి, సాహితీ విలాసాగర్ మల్కాపూర్, ఎన్నంపల్లి గ్రామాలలో వరి పొలాలను పరిశీలించారు.ప్రస్తుతం వరి పంట పిలక దశ నుండి చిరుపొట్ట దశలలో ఉంది. తెల్లకంకులు, ఊస తిరగడం లక్షణాలు కలిగించే మోగి పురుగు నివారణకు వరి పొలంలో అంకురం నుండి చిరుపొట్ట దశలో తప్పకుండా కార్బోఫ్యూరాన్ 3జి లేదా కార్తప్ హైడ్రో క్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు లేదా క్లోరాంతర నిలిప్రోలు గుళికలు నాలుగు కిలోలు వేసుకోవాలని తెలియజేశారు .పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే కార్టాప్ హైడ్రోక్లోరైడ్2 గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా క్లోరాంత్రి నిలిప్రోలు 0.3 మిల్లీలీటర్లు1 లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. అగ్గితెగులు కూడా ఎక్కువగా ఆశించే అవకాశం ఉన్నందున ,అగ్గితెగులు లక్షణాలు గుర్తించిన వెంటనే యూరియా వాడడం ఆపేయాలి ట్రైసైక్లజోల్ 0.6 గ్రా. లేదా కసుగామైసిన్ 2.5 %ఎశ్రీ% లేదా ఐసోప్రోతయోలిన్ 1.5 %ఎశ్రీ% లీటర్ నీటిలో కలిపి 7-10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చేసుకోవాలి.



## మహిళలు ఎంచుకున్న రంగలలో రాణించిన ప్రతిరోజు మహిళా దినోత్సవమే...

**- జిల్లా జడ్జి ఎన్. ప్రేమలత**

**సూర్య సిరిసిల్ల టౌన్**

మహిళలు ఎంచుకున్న రంగంలో రాణించిన ప్రతిరోజు మహిళా దినోత్సవ మేనని జిల్లా జడ్జి ఎన్. ప్రేమలత అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కోర్టులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా లోక్ అదాలత్,జిల్లా కోర్టు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా జడ్జి ఎన్ ప్రేమలత కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం మహిళ న్యాయవాదులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి ప్రేమలత మాట్లాడుతూ ఆడ మగ అనే తేడా లేకుండా పిల్లలను పెంచాలని అప్పుడే వివక్షత లేని సమాజం ఏర్పడుతుందని అన్నారు.ప్రతి మహిళ వారు ఎంచుకున్న రంగంలో విజయం సాధించిన ప్రతిరోజు మహిళా దినోత్సవం అవుతుందని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఇప్పటికే రాణిస్తున్నారని,అందివచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రేమలత పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి సృజన, ప్రవీణ్ కుమార్,లోక్ అదాల సభ్యులు చింతోజి భాస్కర్, న్యాయవాదులు పెంట శ్రీనివాస్, బూర కళ్యాణి,జ్యోతి,వేణులు పాల్గొన్నారు.

## ప్రగతిశీల తల్లి తండ్రుల సంఘము ఆధ్వర్యంలో విద్యార్థులకు టాలెంట్ పరీక్ష

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ , జెడ్ పి హెచ్ ఎస్, కేజీబీవీ పాఠశాలలో గల విద్యార్థిని, విద్యార్థులకు మాథ్స్ టాలెంట్ పరీక్ష ప్రగతి శీల తల్లి తండ్రుల సంఘము ఆధ్వర్యంలో నిర్వహించరు. ప్రతిభ కనబరిచిన వారికి నగదు పారితోషిఖము అందజేశారు. ప్రథమ బహుమతి కేజీబీవీ విద్యార్థిని ఏం. ప్రణీత 2016రూపాయలు గెలుచుకోగా వరుసగా 2వ,3వ, 4వ బహుమతులు 1016,516,516 రూపాయలు కే హర్షిత, డి లాలాస డి భవాని, గెలుచుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ప్రగతిశీల తల్లి తండ్రుల సంఘము రాష్ట్ర కార్యదర్శి గంగాధర లక్ష్మణ్, అనంతపల్లి మాజీ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి , మాజీ వార్డు సభ్యులు గంగినేని కర్ణాకర్ , నేరెళ్ల మునిందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య

# రాజన్న సిరిసిల్ల

## మున్సిపల్ ఉపాధ్యక్షుడిగా బింగి మహేష్

**సూర్య వేములవాడ**



వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ కి చెందిన బింగి మహేష్ ఎన్నికయ్యారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికలు అదనపు కలెక్టర్ పూజరి గౌతమి ఆధ్వర్యంలో నిబంధనల ప్రకారం నిర్వహించారు. వేములవాడ మున్సిపాలిటీలోని 28 వార్డు సభ్యులు, ఎక్స్ అఫిషియో సభ్యులైన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ 29 మంది సభ్యులు హాజరయ్యారు. బింగి మహేష్ వైస్ చైర్మన్ కావడానికి మద్దతుగా అసమ్మతి బిఆర్ఎస్ కౌన్సిలర్ లు యాచమనేని శ్రీనివాస్ రావు, జయ, జడల శ్రీలక్ష్మి, ముప్పిడి సునందనల మద్దతుతో పాటు బిజెపి కాంగ్రెస్ సభ్యుల మద్దతు, ఎక్స్ ఆఫిసియో సభ్యులైన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మద్దతు తెలపడంతో మొత్తం 29 (28 కౌన్సిలర్లు, 1 ఎక్స్ ఆఫిసియో) మందిలో 18 మంది మద్దతు తెలుపడంతో బింగి మహేష్ వైస్ చైర్మన్ గా ఎంపికయ్యారు. బీఆర్ఎస్ నుంచి మారం కుమార్ పోటీలో ఉండగా ఆయనకు 10 మంది సభ్యులు మద్దతు తెలిపారు. మహేష్ ఎన్నికతో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పటాసులు పేల్చి సంబురాలు నిర్వహించారు.

## ప్రభుత్వ రంగ సంస్థలను బిజెపి నిర్వీర్యం చేస్తుంది..

**- చొప్పదండి ప్రకాష్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రభుత్వ రంగ సంస్థలు,ఇతర సంస్థలపై ఒత్తిడి తెస్తూ, ప్రభుత్వ సంస్థలను బిజెపి ప్రభుత్వం తన గుప్పిట్లో పెట్టుకోవడాన్ని నిరసిస్తూ సిరిసిల్ల ఎస్బిఐ బ్యాంకు ఎదుట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు.బిజెపి చేస్తున్న కుట్రలను ప్రజలకు అర్థమయ్యేలా రాజన్న సిరిసిల్ల జిల్లా కేద్రంలోని ఎస్బిఐ శాఖల ముందు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ మాట్లాడుతూ ఇటీవల సుప్రీంకోర్టు బీజేపీ ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమని భావించి నిషేధం విధించిందన్నారు.ఈ పథకం ద్వారా స్వీకరించిన విరాళాలను బహిర్గతం చేయాలని రాజకీయ పార్టీలకు ఎన్నికల విరాళాలపై పూర్తి సమాచారా న్ని మార్చి 6 లోపు బహిరంగపరచాలని,ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాని కోర్టు ఆదేశించిందన్నారు.ఎన్నికల్లో నల్లధనానికి వ్యతిరేకంగా నిర్ణయాత్మక చర్యగా ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు స్వాగతించాయన్నారు.ఈ పథకం ప్రవేశపెట్టిన ప్పటి నుండి బీజేపీ పార్టీ ఒక్కటే 26,566.11 కోట్లను అందుకుందన్నారు. మొత్తం ఎలక్టోరల్ బాండ్లలో 55% ఉన్నాయ న్నారు.వెంటనే బిజెపి తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని చొప్పదండి ప్రకాష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్ఎస్ఎల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, ఎల్లె లక్ష్మీనారాయణ,కోడం అమర్నాథ్,మాన్య ప్రసాద్, కాముని వనిత,గడ్డం అశోక్త,రహీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు

## బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చి తమ బతుకులను కాపాడండి

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఇచ్చే బతుకమ్మ ఆర్డర్లను వెంటనే ఇవ్వాలని సిరిసిల్ల ఆసాముల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చి తమ బతుకులను మార్చాలని సిరిసిల్ల పవర్ లూమ్ వస్త్ర పరిశ్రమ సమర్థించిన ఆసాములు గత మూడు రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వ నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఈరోజు ఆసాములు పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టి స్థానిక గోపాల్ నగర్ చౌరస్తా వద్ద రోడ్డుపై రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా అసాముల సమన్వయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పోరాండ్ల రమేష్, అధ్యక్షుడు సిరిసిల్ల రవీందర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులను ఆదుకునే దిశగా ఏడు సంవత్సరాల నుండి బతుకమ్మ చీరలు,ఆర్వీఎం, కెసిఆర్ కిట్టు వంటివి ఉత్పత్తి చేసేందుకు ఆర్డర్లు ఇచ్చిందని అన్నారు. కానీ కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఆర్డర్లు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మూడు నెలల నుండి పనులు లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నా రని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి బతుకమ్మ చీరల ఆర్డర్లను ఇప్పించాలని,అలాగే యారన్ డిపో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆసాముల సమన్వయ కమిటీ కార్యదర్శి మండల రాజు, ప్రధాన కార్యదర్శి చీరాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు కరెంట్ కష్టాలు

## - బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

కాంగ్రెస్ పాలనలో రైతులకు కరెంట్ కష్టాలు మొదలయ్యాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుళ్ళ గ్రామంలో సాగు నీరందక ఎండిన వరి పంట పొలాలను వినోద్ కుమార్ నేతృత్వంలో కేటీఆర్, గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఇప్పటి వరకు ఇలాంటి పరిస్థితిని



చూడలేదని రైతులు తెలిపారు. మొదటిసారి ఇవాళ పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేల నెర్రెలు బారుతోందని, మార్చి మొదటి వారంలోనే ఇట్ల పరిస్థితి ఉందంటే.. ఏప్రి, మే నెలలో పరిస్థితి ఏందోనని రైతులు భయపడు తున్నారు. ఎస్సారెస్పీలో నీళ్లు ఉన్నప్పటికీ కక్షతో కొన్ని నియోజకవర్గాలకు నీళ్లు ఇస్తాలేరని రైతులు వాపోయారని కేటీఆర్ తెలిపారు. రేవంత్ ప్రభుత్వం చిల్లర రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. ఏ నియోజక వర్గంలోనైనా రైతులు రైతులే అని స్పష్టం చేశారు. ఎస్సారెస్పీ నుంచి సాగునీరు విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని కేటీఆర్ పేర్కొన్నారు. 12 ఏండ్ల తర్వాత మళ్లీ మొదటిసారి కరెంట్ కోసం అర్ధరాత్రి పూట బావుల వద్ద పండుకునే పరిస్థితి వచ్చిందని రైతులు చెబుతున్నారు. తెలంగాణ వచ్చినప్పటి నుంచి



మొన్నటి వరకు ఆ పరిస్థితి లేకుండే. ఇవాళ కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోసం కాపలా కాసే పరిస్థితి వచ్చిందని రైతులు చెప్పారని తెలిపారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు.. ఎందుకంటే కాళేశ్వరం ప్రాజెక్టు ఈ రాష్ట్రానికి ఒక కామధేనువు, కల్పతరువు లాంటి ప్రాజెక్టు. మేడిగడ్డలో రిపేర్లు చేయకుండా రైతుల కొంప ముంచుకుంటుంది ఈ ప్రభుత్వం. రైతుల మీద ప్రేమ ఉంటే కాఫర్ డ్యామ్ కట్టి.. నీళ్లు మళ్లించి, లిఫ్ట్ చేసి పంటలను కాపాడాలని కోరుతున్నామని కేటీఆర్ పేర్కొన్నారు.

# మహిళలను ప్రోత్సహించాలి..

## - బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించాలి..

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



మహిళల పట్ల సమాజంలో కొంత చిన్న చూపు చూస్తు న్నా రని, దానికి స్వస్తి పలికి వారిని అన్ని రంగా ల్లో ప్రోత్సహించా లని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం రేకుర్తిలోని సంగీత ఇన్ హోటల్ లో తెలంగాణ గ్రామీణ బ్యాంకు కరీంనగర్ రీజినల్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్తున్నారని, పురుషులకంటే మహిళలు అధికంగా ఉద్యోగాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. ఒకవైపు కుటుంబ బాధ్యతలు, మరోవైపు ఉద్యోగ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. తోటి మహిళలకు సహకారం అందించాలని సూచించారు. బాధ్యత యుతంగా పనిచేయాలని, తద్వారా సంస్థకు మంచి పేరు తేవాలని పేర్కొన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు కరీంనగర్ రీజినల్ పరిధిలో 56 బ్రాంచ్ ల నుంచి 80 మంది మహిళ ఉద్యోగులు మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులు కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ ప్రభుదాస్, ఎస్ ఎమ్ ఓ సాయి కృష్ణ, ఎస్ఎంబి రాజు, వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ మమత, బ్యాంక్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రెండు మండలాలకు ఒక్కరే ఎంపీడీవో

## - అందుబాటులో లేకపోవడంతో ఆందోళనలో మండల ప్రజలు

సూర్య కోనరావుపేట



వేములవాడ నియోజకవర్గంలోని కోనరావుపేట,చందుర్తి రెండు మండలాలకు ఒకే ఎంపీడీవో విధులు నిర్వహిస్తుండడంతో ప్రజలకు అందుబాటులో ఉండడం లేదు. దీంతో ప్రజా సమస్యలపై స్పందించే అధికారులు కరువయ్యారు. కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో కొన్ని రోజులుగా ఎంపీడీఓ చైర్ ఖాళీగా దర్శనమిస్తోంది. దీంతో ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. మండలానికి నూతన ఎంపీడీఓ గా శశికళ ఫిబ్రవరి 13న బాధ్యతలు చేపట్టగా ఇటీవల చందుర్తి మండలానికి సైతం ఆమెకు ఇంచార్జీ ఇవ్వడంతో కోనరావుపేటలో ఎప్పుడు విధులు నిర్వహిస్తుందో తెలియక ప్రజలు సతమతమవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పెద్ద మండలం అయిన కోనరావుపేట ఒక్క మండలానికే ఎంపీడీవో ను పరిమితం చేసి ప్రజా సమస్యలపై దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంది

## -వచ్చే ఎన్నికల్లో ఓటర్లు బిజెపికి తగిన బుద్ధి చెబుతారు -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సూర్య వేములవాడ

కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకొని నిర్వీర్యం చేస్తుందని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఏఐసీసీ, పీసీసీ ఇచ్చిన పిలుపుమేరకు వేములవాడ పట్టణంలోని ఎస్బిఐ శాఖ ముందు మహాధర్నా కార్యక్రమాన్నీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇటీవల బీజేపీ యొక్క ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమని భావించి నిషేధం విధించిందని అన్నారు. ఈ పథకం ద్వారా స్వీకరించిన విరాళాలను బహిర్గతం చేయాలని అన్ని రాజకీయ పార్టీలకు ఎన్నికల విరాళాలపై పూర్తి సమాచారాన్ని మార్చి 6 లోపు బహిరంగపరచాలని, ఎన్నికల కమిషన్‌కు సమర్పించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాని కోర్టు ఆదేశించిందని కానీ దానికి అనుగుణంగా



నడుచుకోవాల్సిన బిజెపి ప్రభుత్వం దాతల గురించిన సమాచారం పబ్లిక్‌గా ఇస్తే,కార్పొరేట్‌లతో తన సంబంధాలను బహిర్గతం అవుతుందని భయపడుతుందన్నారు. బీజేపీ ఆందోళన చెందుతూ ఎలక్టోరల్ బాండ్ సమాచారాన్ని పంచుకోవద్దని మోడీ ప్రభుత్వం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాపై ఒత్తిడి తెస్తూ పెత్తనం చెలాయిస్తోందని అన్నారు. కోర్టు నిర్ణయంతో ఎన్నికల్లో నల్లధనానికి వ్యతిరేకంగా నిర్ణయాత్మక చర్యగా ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు స్వాగతించాన్నారు. ఎలక్టోరల్ బాండ్ పథకం ప్రవేశపెట్టినప్పటి నుండి బీజేపీ పార్టీ ఒక్కటే 26,566.11 కోట్లను అందుకుంది,ఇది మొత్తం ఎలక్టోరల్ బాండ్లలో 55% ఉందన్నారు. ఎలక్టోరల్ బాండ్ వివరాలను పంచుకోవడానికి జూన్ వరకు పొడిగించాలని కోరుతూ ఎస్బిఐతో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు వేయించిందన్నారు. భాజపా ఆర్థిక అవకతవకలను, నల్లధనం మూలాన్ని దాచిపెట్టేందుకు ఎస్‌బీఐని బిజెపి ప్రభుత్వం ఉపయోగించుకుంటుందని ఆరోపించారు.. వచ్చే ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ, ప్రభుత్వ రంగ సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకున్న బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తప్పకుండా గుణపాఠం చెప్తారని అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా.. నీకు వందనం

## - నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

సూర్య జూలపల్లి



నేటి మహిళ. ఆకాశంలో సగం.. అవకాశాల్లో సగం అని దూసుకుపోతున్న మహిళలు ఇప్పుడు యుద్ధక్షేత్రంలోనూ శత్రువుతో తలపడేందుకు సిద్ధమంటు న్నారు. నింగి, నేల, నీరు.. ఎక్కడైనా మేమున్నామని తమ శక్తియుక్తులు చాటుకుంటున్నారు. ఇలా అమ్మగా, అక్కగా, జీవన సహచరిగా బహుముఖ రూపంలో.. లాలనలోనూ, పాలనలోనూ, ఆటల్లోనూ, పాటల్లోనూ, శ్రమైక జీవన యానంలోనూ, అవనిలోనూ, అంతరిక్షం లోనూ ఆమె చెరగని సంతకం లిఖించుకుం టోంది. అన్నింటా ఆమె.. ఆకాశంలో సగం.. అవకాశంలో సగం.. ఇది పాత నినాదం. అన్నింటా మేము.. కాదు కాదు అన్నిటా మేమే.. ఇదీ ఈనాటి మహిళల తాజా గళం. పట్టుదల, క్రమశిక్షణ పెట్టుబడిగా నేటి మహిళ ఓర్పు, నేర్పు, తెగువతో రాణిస్తోంది. ఇంటిని చక్కదిద్దే తత్వవేత్తగా, ఉద్యోగం చేసే మేటి వనితగా, చట్టసభల్లో సంస్కర్తగా పురుషులకు ధీటుగా ముందుకెళ్తోంది. ఒడిదుడుకుల్లో వెనుకంజ వేయకుండా అద్వితీయంగా అడుగులేస్తోంది. జిల్లాలోని పలువురు మహిళలు పేదరికాన్ని పట్టుదలగా తీసుకొని ఆత్మవిశ్వాసంతో ఎదురొడ్డి విజయం సాధిస్తున్నారు. కన్నీటి కష్టంలోనూ, కడుపు తరుక్కుపోయే విషాదంలోనూ ధీర వనితగా ప్రశంసలు అందుకుం టున్నారు.

### గృహిణి నుంచి పాలకురాలిగా..

సూర్యోదయానికి ముందే స్త్రీ విధి నిర్వహణ ఆరంభమవుతుంది. ఆమెకు అతిపెద్ద బాధ్యత పిల్లల పెంపకం. పిల్లలను బడికి పంపడం తొలి విధి. ఐదు నిమిషాలు ఆలస్యమైనా క్యారేజీ ఉండదనో, స్కూలు బస్సు పోతుందనో భయం. పిల్లల ఆలనాపాలనా చూసుకుం టూనే మిగిలిన పనులు చక్కబెట్టాలి. అందుకే సైకాలజిస్టులు గృహిణి పాత్ర కంటే ఉద్యోగ జీవితం మేలు అంటారు. సాధారణ గృహిణి నుంచి ప్రభుత్వాలను నడిపించగల సామర్థ్యం ఉన్న శక్తిగా మహిళ ఎదిగింది.

**కలలో కూడా ఊహించలేదు...**

**కూసుకుంట్ల మంగ, మాజీ సర్పంచ్ కోనరావుపేట**



గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై ప్రజాసేవ చేస్తానని కలలో కూడా ఊహించలేదు. మహిళలు రాజకీయంగా ఎదిగేందుకు ఆత్మవిశ్వాసం చాలా అవసరం. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలకు సక్రమమైన పాలన అందిస్తే ఎప్పటికీ గుర్తింపు ఉంటుందనేది నా నమ్మకం. అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంట్‌లో మహిళా బిల్లును ప్రవేశపెట్టి పురుషులతో సమానంగా అవకాశం కల్పిస్తే నాలాంటి వనితలకు ఎన్నో అవకాశాలు దక్కుతాయి.

**మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలి - జెల్ల పద్మావతి,గృహిణి**



ఆడది నిద్రలేచాకే సూర్యుడికి తెలవారుతుంది. మానవ నాగరికతా వికాసంలో అన్నింటా ముందున్న స్త్రీ నేడు అడుగడుగునా అవరోధాలు అధిగమిస్తూ పురోగమిస్తున్నది. పురుషుడితో సమానంగా చదువుతున్నది, పోటీపడి సంపాదిస్తున్నది. ఎల్లలు దాటి ముల్లెలు పట్టుకొస్తున్నది. నాయకురాలిగా ,శాస్త్రవేత్తగా ఎన్నో రంగాల్లో ఆమె దూసుకుపోతున్నది. ఎంత పురోగతి సాధించినా స్త్రీలపై అనేక రకాల అణచివేతలు కొనసాగు తున్నాయి. హింసాదౌర్జన్యాలు పెరుగుతు న్నాయి. ఈ దుస్థితి పోవాలి. మహిళ పెదవిపై చిరునవ్వుల వెలుగులు విరజిమ్మాలి.

**కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఉండాలి.**

**-ప్రత్యూష,మండల వ్యవసాయ అధికారిణి**



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఉండాలి. మగవారికి దీటుగా క్రీడలు, రాజకీయాలు, వ్యాపారాలు, ఉద్యోగాలతోపాటు అంతరిక్ష ప్రయోగాల్లోనూ మహిళల పాత్ర ఎంతగానో పెరుగుతుండడం మహిళా లోకానికి గర్వకారణం. దీనంతటికి ప్రధానంగా కుటుంబ సభ్యుల పోత్రాహమే కారణం. తాను కూడా జిల్లా స్థాయి అధికారి స్థానంలో ప్రస్తుతం రాణిస్తున్నానంటే కుటుంబ సభ్యుల ప్రోత్సాహమే కారణం. తల్లి, తండ్రి, భర్త, సోదరుల ప్రోత్సాహం ఉంటే మహిళలు ఏ రంగంలోనైనా రాణిస్తారు.

# మహిళలకు ఆర్థిక చేకూర్పును అందించినది బిఆర్ఎస్ ప్రభుత్వమే

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణ తహసిల్దార్ కార్యాలయంలో రాయికల్ పట్టణ,మండలానికి చెందిన 125 మంది లబ్ధిదారులకు మంజూరైన 1 కోటి 25 లక్షల రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కెసీఆర్ కృషి తో మహిళలను అన్ని రంగాల్లో పురోభివృద్ధి సాధించే విధంగా,వివిధ రకాల సంక్షేమ పథకాల అమలు చేసి ఆర్థిక చేకూర్పు అందించింది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే %ణ%52 కెనాల్ కి తూము పెట్టి, రాయికల్ లో తాగు,సాగు నీటిని ఇబ్బంది లేకుండా చేసి,చెక్ డ్యాం ల నిర్మాణం చేపట్టి భూగర్భ జలాలు పెంచడం జరిగిందన్నారు. నేడు వేసవిలో నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని,అధికారులు నీటి కొరత రాకుండా చూడాలి అన్నారు. గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంట్ ఇవ్వడం జరిగిందన్నారు. అధికారులు ప్రోటోకాల్ ను పాటించాలి అది వారి భాధ్యత అని,ప్రోటోకాల్ విస్మరిస్తే సహించేది లేదు అని అన్నారు. అసరా,బీడీ,ఒంటరి మహిళలకు పెన్షన్ ఇచ్చిన ఘనత కెసిఆర్ ది అని,రైతు బందు, భీమా తో రైతు పక్ష పాతిగా కెసిఆర్ నిలిచారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కళ్యాణ లక్ష్మి చెక్కులు నిరుపేద కుటుంబానికి వరం అని, సీఎం సహాయ నిధి పేదలకు ఉపయోగంగా మారిందన్నారు. నేడు రాయికల్ ఆసుపత్రి లో 12 మంది వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారని,పట్టణ,పల్లె ప్రగతి కార్యక్రమాల తో గ్రామాల రూపురేఖలు మారాయి అన్నారు.ప్రతి నిత్యం అందరికీ అందుబాటు లో ఉంటామని, ప్రభుత్వం ఏదైనా ప్రజల కోసం ప్రజల మధ్య ఉండి సేవ చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్మెన్ మోర హనుమండ్లు,ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్, జడ్పిటిసి అశ్విని జాదవ్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గండ్ర రమాదేవి, తహసిల్దార్ ఖయ్యుం,ఎంపిటీసీ ఫోరం జిల్లా అధ్యక్షులు నాగరాజు,కౌన్సిలర్ శ్రీదర్ రెడ్డి, మహేష్ గౌడ్ సువర్ణ,వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, పట్టణ అధ్యక్షుడు ఇంతియాజ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తలారి రాజేష్,రాయికల్ పట్టణ, మండల నాయకులు, మహిళలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి.

**- సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి.**

**- రాజన్న రావాలి అని వేడుకున్న తల్లీ వీరమ్మ.**

**సూర్య కాల్వశ్రీరాంపూర్**



మావోయిస్టు లు అడవి బాట వీడి జనజీవన స్రవంతిలో కలవాలని సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం మావోయిస్టు కంకణాల రాజిరెడ్డి స్వగ్రామం కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని కిష్టంపేటలో నివాసముంటున్న రాజిరెడ్డి మాతృమూర్తి కంకణాల వీరమ్మను పరామర్శించారు.ఆమె యోగా క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా సీఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ వీరమ్మ తన కొడుకు రాజిరెడ్డిపై బెంగతో మానసికంగా, ఆనారోగ్యంగా జబ్బందులు పడుతుండడం బాధాకరమన్నారు. మావోయిస్టులు అందరూ లొంగి పోతుంటే రాజరెడ్డి అడవిలో ఉండి ఏం సాధిస్తారన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లినీ చూసైనా జనజీవన స్రవంతిలో కలవాలన్నారు. ప్రభుత్వ వరంగా అవార్డు ,రివార్డులు అందించి ఆదుకుంటామన్నారు.

**రాజన్న ఎక్కడున్నా రావాలి.**

ఈసందర్భంగా మావోయిస్టు కంకణాల రాజిరెడ్డి తల్లీ వీరమ్మ రాజన్న నీవు ఎక్కడున్నా ఇంటికి రావాలి. మనకు భూమి ఉంది. జాగ ఉంది.. వ్యవసాయం చేసుకొని బతుకుదాం. ఎక్కడ ఉన్నా రా కొడకా.. అని వేడుకుంది. ఈకార్యక్రమంలో సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్, ఏ ఎస్ ఐ నీలిమ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విద్యతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యం

**- న్యాయమూర్తులు పద్మ సాయి శ్రీ, స్వాతి**

**సూర్య, హుజురాబాద్**



దేశంలో ఏ ప్రాంతం వెనుకబడిందన్న ఆ ప్రాంతంలో విద్య లేదని, విద్యతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని మొదటి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పద్మ సాయి శ్రీ, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతిలు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మహిళల పట్ల కొంత వివక్షత కనబడుతుందని, దానిని బాలికల స్థాయి నుండే ఎదుర్కొనే ధైర్యం రావాలని అన్నారు. అప్పుడే అవంతరాలను ఎదుర్కొని ముందుకు పోగలుగుతామని అన్నారు. మహిళామణుల్లో గొప్పవారుగా, ప్రసిద్ధిగాంచిన వారిలో వారు సైతం మొదట అనేక ఒడిదోడుకులు ఎదుర్కొన్న తర్వాతనే గొప్పవారుగా మారారని అన్నారు. పాఠశాల స్థాయిలో బాలికలు చదువే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని, అప్పుడే సాధించుకోవాల్సిన లక్ష్యాలు సాధిస్తామని అన్నారు. బాలికల, మహిళల కోసం అనేక రక్షణ చట్టాలు ఉన్నాయని, వాటి గురించి తెలుసుకోవాలని అన్నారు. పలు చట్టాల గురించి ఈ సందర్భంగా వారు వివరించారు. సమాచార హక్కు చట్టం పైన, మోటార్ వెహికల్ చట్టం గూర్చి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల పరిషత్ అధ్యక్షురాలు ఇరుమల్ల రాణి, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంకణాల భగవాన్ రెడ్డి, న్యాయవాదులు కంకణాల విజయ రెడ్డి, చౌడమల్ల భాను కిరణ్, వేముల మాధవి, ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, హెచ్ఆర్సీ వైస్ చైర్మన్ నాయర్, ఎండి. బేగం, హ్యూమన్ రైట్స్ కమిటీ పులుగు లతా రెడ్డి, సంఘమిత్ర స్వచ్ఛంద సేవ సంఘం అధ్యక్షులు రంజిత్ కుమార్, ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షులు భాస్కర్, పూలే ఆహ్వాన సంఘం కమిటీ నాయకులు సంద్యేల వెంకన్న, లీగల్ సెల్ వాలంటరీ చల్లూరి రాజు, ప్రియాంక, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష సామాగ్రి బహుకరణ

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని పోతారం గ్రామానికి చెందిన మల్యాల వెంకట రాజం తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థు లందరికీ, ఆరు నుండి తొమ్మిదవ తరగతి చదువుతున్న ఉత్తమ విద్యార్థులందరికీ పరీక్ష ప్యాడ్లు, హాల్ టికెట్ పౌచ్లు, జామెట్రీ బాక్స్ లు, పెన్నులు పరీక్షలకు అవసరమైన అన్ని వస్తువులను బహుకరించారు. ఈ సందర్భంగా మల్యాల వెంకట రాజం, పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులందరూ పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు చెల్కల జితేందర్ యాదవ్, నెత్తెట్ల కొమురయ్య, చెల్కల ఓదెలు, కోటగిరి శ్రీశైలం, జంగిటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు అన్ని సమయాల్లో గౌరవం కల్పించాలి

**- విశ్వశాంతి లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు.**

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణం లోని స్థానిక విశ్వశాంతి పాఠశాలలో ముందస్తు గా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్ర్యమానికి ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ అశ్విని జాదవ్, వైస్ చైర్ పర్సన్ గండ్ర రమాదేవి,మున్సిపల్ కౌన్సిలర్లు మ్యాకల అనురాధ,కల్లెడ సునీత,అన్వర్ బేగం, ప్రెస్ క్లబ్ జేఏసీ ప్రెసిడెంట్ వాసరి రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ అశ్విని జాదవ్ మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాలలో ముందుంటున్నారనీ,దేశ రక్షణ విభాగంలో కూడా ఇప్పుడిప్పుడు మహిళలు చేరి దేశ సంరక్షణకి నడుంబిగించి తమ ధీరత్వాన్ని చాటుకుంటున్నారు అని,అలాగే మహిళలు పట్టుదలతో ఇష్టంగా చదివి,చదువుల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు.అలాగే మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రమాదేవి మాట్లాడుతూ ఎక్కడ మహిళలు గౌరవించబడుతారో అక్కడ దేవతలు కొలువుదీరుతారు అంటూ,మహిళలు మహిళ సాధికారత కొరకు విద్యావంతులు కావాలని అన్నారు.ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ చిన్న పిల్లల స్థాయి నుండి వాళ్ళని పెంచి ప్రయోజకులను చేసే క్రమంలో మహిళ పాత్ర ఎంతో కలదని,స్త్రీ లేకుంటే సృష్టే లేదని కుటుంబ వ్యవస్థలను సమర్థవతంగా మలచే క్రమంలో స్త్రీ పాత్రనే ముఖ్యం అని పేర్కొన్నారు.మహిళ తల్లులకు ఉపాధ్యాయిని బృందం కు ఆహ్లాదాన్ని పంచే వినోద కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన మహిళా సాధికారత, మహిళల యొక్క గొప్ప తనం వంటి అంశాలపై ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి మ్యూజికల్ చైర్ మరియు ఇతర క్రీడల్లో పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం ముఖ్య అతిథులను సన్మానించి బహుమతులు ప్రదానం చేశారు అలాగే పేరెంట్స్ ,టీచర్స్ అందరికీ కూడా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత , విద్యాన్వేష్ ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చొరవ....రూ.2.50 లక్షల ఎల్ఓసీ మంజూరు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన రొడ్డ శంకర్ కి రూ. 2,50 లక్షల ఎల్ఓసి ని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరు చేయించారు. రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన రొడ్డ శంకర్ కిడ్నీ సమస్యతో నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలియచేసారు. వెంటనే స్పందించిన మంత్రి సిఏంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 2. 50 లక్షల ఎల్ఓసి ని మంజూరు చేయించి మంత్రి సహాయకులు చే హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఎల్ఓసీ ని మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు కి శంకర్, వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలానికి చెందిన 59 మంది లబ్దిదారులకు 59,00,944 ల చెక్కులను అలాగే విధ్యుత్ ప్రమాదంలో మృతి చెందిన గొర్రెలకు నష్టపరిహారం 16000, ల రూపాయల చెక్కులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ముందంజలో ఉంటుందని అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే ప్రవేశపెట్టిన అన్ని గ్యారెంటిలను అమలులోకి తెస్తూ ప్రజల మద్దతు పొందుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం పని చేసే ప్రభుత్వం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరీ నారాయణ గౌడ్, మాజీ కె,డి,సి,సి,బి డైరెక్టర్ గుడి మల్లికార్జున్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్ రెడ్డి, యంపిటిసి సభ్యులు జామల్పూరి రాజేశ్వరి, డబ్బు జగన్మోహన్ రెడ్డి, భూషన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఐలయ్య, రాజమల్లు, కాడారి మల్లేశం,ముమ్మాడి స్వామి,,జితేందర్ రెడ్డి,కంచర్ల రవి,సురేందర్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, దిలీప్,చంద్రారెడ్డి, ముత్యం రెడ్డి అంజాగౌడ్, తిరుపతి,నాంపల్లి సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి,నర్సయ్య, రాఘవ రెడ్డి,గడ్డం గంగయ్య జనార్ధన్ రెడ్డి,కిషన్,శాబోద్దీన్,గోల్కొండ రాజు,నవీన్,వి నోద్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్,మధు, పాల్గొన్నారు.

# మహిళలు ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషకరం

**-పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

మహిళలు ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషకరమని ఆర్జీ-3 పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు గురువారం సెంటినరీకాలనీ లోని సి.ఇ.ఆర్. క్లబ్ నందు వివిధ ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ ఆటల పోటీలను పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సంఖ్యలో మహిళలు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషమని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి సంస్థ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తు ఒదన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు ఈ నెల 11 వ తేదీన స్థానిక కమ్యూనిటీ హాల్ లో నిర్వహించనున్న మహిళా దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.వై పి.ఎం గుర్రం శ్రీహరి, సంయుక్త కార్యదర్శి ఆర్. ఉమాదేవి, సేవా కో-ఆర్డినేటర్ బీ.రాయమల్లు తో పాటు సేవా సభ్యులు, ఇతర మహిళలు పాల్గొన్నారు.



# ఆల్ఫోర్స్ ఎలిగెన్స్ హంగామా..

## - కళావైభవాన్ని చాటి చెప్పిన జగిత్యాల ఆల్ఫోర్స్



**సూర్య జగిత్యాల ప్రతినిధి:** సాంస్కృతిక కార్యక్రమాలు ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తాయని కార్యకలాపాలను ఉత్సాహంగా పూర్తి చేయవచ్చని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ఒక ప్రైవేటు వేడుక మందిరంలో ఆకాశమే హద్దుగా వైభవంగా కృష్ణానగర్ విద్యానగర్ ఆల్ఫోర్స్ పాఠశాల నిర్వహించినటువంటి "ఆల్ఫోర్స్ ఎలిగెన్స్" కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతకు ముందు చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి సాంప్రదాయ బద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. నేడు చాలా మంది యువకులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని అనుకున్న లక్ష్యాలను చేరుకోలేకపోవడం వివిధ అసాంఘిక పనులకు బానిసలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ తరగతి గదిలో చాలా ఉత్సాహంగా ఉల్లాసంగా వ్యవహరించి ఏకాగ్రతతో అధ్యాపకులు బోధించే విషయాలను చురుకుగా చక్కగా తప్పకుండా విని విశ్లేషించుకోవాలని కోరారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు కావాల్సిన వనరులను సమకూర్చి వారిని అగ్రగామిగా నిలిపేందుకు ఉత్సాహం అందించి సాధించే దిశగా నడిపించాలని సూచించారు. మన దేశం నుంచి రాష్ట్ర ప్రతినిధులు అభివృద్ధి ప్రణాళికను రూపొందిస్తూ యువతకు ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ ఉపాధి అవకాశాలను మెరుగు పరుస్తూ ఉండాలని, వివిధ పనులకు ఆకర్షితులై ఉజ్వల భవిష్యత్తు వృధా చేసుకోకూడదు అని హితవు పలికారు. విద్యార్థులు సంచలన విజయాలను నమోదు చేయాలని చాలా గొప్ప విషయమని ప్రారంభం నుంచే అత్యుత్తమ కీర్తిని సొంతం చేసుకోవడం ద్వారా వ్యవహార శైలి ఒక గొప్ప నిదర్శనం అని అభివర్ణించారు గత 34 సంవత్సరాలుగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు చేస్తున్నాయని విద్యాభివృద్ధికి నూతన ఒరవడిని సృష్టిస్తూ సమాజానికి మార్పులను అనుగుణంగా ప్రవేశపెడుతున్న మార్పులకు దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగడం జరుగుతుందని చెప్పారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించి నటువంటి మై మైండ్ జాయ్ మై జై జై సియారామ్ గువ్వా గోరింక, చెలియా చెలియా నృత్యాలు చాలా ఆకర్షించాయి. వార్షికోత్సవ ప్రణాళికలో భాగంగా నిర్వహించిన పలు పరీక్షల్లో, క్రీడల్లో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత చలివేంద్రం ప్రారంభం

**సూర్య, మల్లాపూర్**



వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మండలంలోని ముత్యంపేట్ గ్రామంలో సుమన్ యూత్, ఉయ్యాల సుకుమార్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత చలివేంద్రం ఏర్పాటు చేసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సుమన్, సుకుమార్ ల సేవా భావాన్ని కొనియాడి వారి జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభించినట్లు తెలిపారు. తమ సేవా కార్యక్రమాలకు అన్ని విధాల సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, ఉయ్యాల శేఖర్ లు పాల్గొన్నారు.



## మహిళలకు శాలువాతో సత్కరించిన ఎంపీపీ ఎంపీటీసీ

**సూర్య, ఎండపల్లి**

మండలంలోని రాజారాం పల్లి గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం ముందస్తు మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎంపిటిసి గాజుల మల్లేశం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి మహిళలకు శాలువతో సత్కరించారు. గాజుల మల్లేశం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని మహిళలకు వచ్చిన అవకాశాలు వదులుకోవద్దని ఇప్పటికే మహిళలు అన్ని రంగాలలో 50 శాతం ఉన్నారని గాజుల మల్లేశం, ఎంపీపీ కనుమల లక్ష్మి అన్నారు.ఈ కార్యక్రమంలో సి ఏ లు ఏదుల కల్పన, గాజుల సరిత అంగన్వాడి కార్యకర్తలు మంతెన రజిత, చిత్తారి కళ్యాణి పాఠశాల ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో గ్రామంలోని మహిళలు, పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకునీ మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన వేముల పోశెట్టి(70) గురువారం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడు తున్నారు. కాంగ్రెస్ నాయకుడిగా, పద్మశాలి సేవా సంఘం నాయకుడిగా మంచి పేరొందిన పోశెట్టి మృతి పట్ల పలువురు సంతాపం వెలిబుచ్చారు.

## పోతారంలో ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో గ్రామసభ

**సూర్య, ముత్తారం**

ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సమక్షంలో గ్రామసభ నిర్వహి ంచారు. ఈ గ్రామ సభలో భాగంగా ఇటీవల గ్రామానికి ఎన్ఆర్ ఈజీఎస్ నిధుల నుండి వచ్చిన సిమెంటు రోడ్లకు సంబంధించిన పనిని గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం పోతారం గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్ కు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చెల్కల జితేందర్ యాదవ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చెల్కల జితేందర్ యాదవ్, నెత్తెట్ల కొమురయ్య, ఓదెలు, శ్రీశైలం,తిరుపతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రణవ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ జెడ్పీటీసి

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పిటిసి దాసరపు ప్రభాకర్ గురువారం కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు. ఆయన వెంట మండల నాయకులు, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సతీష్ గౌడ్, అమృత ప్రభాకర్, సముద్రాల బిక్షపతి, మధు, నాగరాజు, చేపూరి రాజు తదితరులు ఉన్నారు.



## ఆర్డీవో కార్యాలయంలో ఘనంగా ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**సూర్య, మంథని**

మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఆర్డీవో హనుమా నాయక్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బందితో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీవో మాట్లాడుతూ, కుటుంబ అభి వృద్ధిలో మహిళల ప్రాధాన్యత గురించి మరియు సమాజంలో ఉద్యోగ ,రాజ కీయ, పారిశ్రామిక రంగాలలో ఉన్నత స్థాయిలో మహిళలు పురుషు లతో సమానంగా ఉన్నారని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధిలో మరి యు కుటుంబం సక్రమంగా మంచి మార్గంలో నడిపించుటలో మహిళల పాత్ర అత్యంత కీలకమైనదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలను వివిధ రంగాలలో పాల్గొనుటకు రిజర్వేషన్లు కూడా కల్పించినదని, ఇట్టి అవకాశమును సద్వినియోగం చేసుకొని సమాజం సక్రమ మార్గంలో నడు చుటకు పురుషులతో పాటు మహిళలు పాల్గొంచుకొని పురుషుల కన్నా మే ము ఎందులోనూ తక్కువ కాదు అని నిరూపించుకుంటున్న మహిళలకు అంతర్జాతీయ మహిళ దినోత్సవము సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులచే ఆర్డీవో మరియు డి.ఏ.ఓ. కేక్ కట్ చేపించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ తూము రవీందర్, నాయబ్ తహశీల్దార్ మానస, జూనియర్ మరియు రికార్డ్ అసి స్టెంట్లు శారద ,స్వాతి, వర లక్ష్మి, స్వరూప, ఆఫీస్ సబ్ ఆర్డినేట్ లక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్ సీమా నికిత్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 9న విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ విద్యుత్ డివిజన్ పరిధిలో ఈనెల 9వ తేదీ శనివారం రోజున విద్యుత్ మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని హుజురాబాద్ ట్రాన్స్ కో టౌన్ ఏఈ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు హుజురాబాద్ పట్టణం బోర్నపల్లి, కొత్తపల్లి, తుమ్మనపల్లి ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.



## వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ...

**-కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన వ్యాసరచన , డ్రాయింగ్ పోటీలలో మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొనగా నలుగురు విద్యార్థులకు మొదటి రెండవ బహుమతులు లభించాయి. పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా విద్యార్థులు బహుమతులు అందజేశారు. బహుమతులు పొందిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తొడుపునూరి శ్రీనివాస్ కళాశాల అకౌంట్స్ ఆఫీసర్ పవన్ కళాశాల అధ్యాపకులు విభాగాధిపతులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడిగా చాంద్ భాషా

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం వకీల్ పల్లి (ఉప్పట్ల కేసారం) గ్రామానికి చెందిన మొహమ్మద్ చాంద్ ను పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఉపాధ్య క్షుడిగా నియమిస్తూ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు అక్బర్ అలీ నియామక పత్రాన్ని అందజేశారు. కాగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచన మేరకు మొహమ్మద్ చాంద్ ను పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ మైనారిటీ ఉపాధ్యక్షుడు మరియు సోషల్ మీడియా ఇన్చార్జిగా నియామకం చేశారు. కాగా తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు గాను కాంగ్రెస్ పార్టీ ని మరింత బలోపేతం ఇచ్చేందుకు కృషి చేస్తానని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ కి ధన్యవాదాలు తెలిపారు.



## విద్యను అభ్యసించడంలో పిల్లలపై ఒత్తిడి పెంచవద్దు

**-బోధన దృశ్య పరికరాల ద్వారా బోధించండి**

**-పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించడంలో పిల్లలపై ఒత్తిడి పెంచవద్దని పెద్దపల్లి జిల్లా డీఈవో డి.మాధవి అన్నారు. గురువారం రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో టి.ఎల్.ఎం కార్నివాల్ కార్యక్రమం ను ఆమె వీక్షించారు. ముఖ్యంగా బోధన అభ్యాసక పరికరాలు, దృశ్య పరికరాల ద్వారా విద్యా సులువుగా గ్రహించి అర్థం చేసుకుంటారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఎంతో పెద్ద స్థాయిలో ఉన్నారని అన్నారు. విద్యార్థులు తాము నేర్చుకున్న విద్యను బోధన పరికరాల ద్వారా అధికారుల ముందు ప్రదర్శించారు. మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు రూ.5 వేలు( బోధన పరికరాలు), మాజీ హెచ్.ఎం కొప్పుల శ్రీపాద రావు రూ.3 వేలు (వై.ఫై) కొనుగోలుకు విరాళాలు ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను డీఈవో డి.మాధవి అభినందించారు. హెచ్.ఎం వేగోళపు సదానందం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎం.ఈ.వో పల్లెపాటి సంపత్ రావు, కాంప్లెక్స్ హెచ్.ఎం తూము శోభన్ రావు, నోడల్ అధికారి కొమురయ్య, షేక్, ఎంపీటీసీ దర్శుల రాజ సంపత్, మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, మాజీ హెచ్.ఎం కొప్పుల శ్రీపాద రావు,మాజీ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నగునూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మెయిన్ రోడ్లమీద పశువుల సంచారం పై చర్యలు తీసుకోవాలి

**సూర్య, మంథని**

మంథని పట్టణంలో ప్రతి రోజు సాయంత్రం వేళ మెయిన్ రోడ్లపై అధిక సంఖ్యలో పశువులు సంచరిస్తూ ఉండడం వల్ల వచ్చి పోయే వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నందున తగు చర్యలు తీసుకోవాలని మంథని మున్సిపల్ కమిషనర్కు శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయం కమిటీ ధర్మకర్త బెజ్జంకి దిగంబర్ వినతి పత్రం అందజేశారు. పశువుల ప్రాణాల కంటే మనుషుల ప్రాణాలే ముఖ్యమని వివరిస్తూ పశువులను బంజరు దొడ్డిలోకి పంపించాలని మంథని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి కి వినతి పత్రంలో పేర్కొన్నారు.

# కార్మికుల హక్కుల సాధన ఐఎన్టియుసి యూనియన్ తోనే సాధ్యం

**-ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో కార్మికుల హక్కుల సాధన ఐఎన్టియుసి యూనియన్ తోనే సాధ్యమవుతుందని ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం సెంటినరీ కాలనీ లోని ఐఎన్టియుసి యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనియన్ ఎన్నికలు జరిగి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు గెలిచిన ప్రాతినిధ్య సంఘం లేఖ రాకపోవడం బాధాకరమన్నారు. ఆ లేఖ రాకపోవడంతో కమిటీలు వేయడం లేట్ అవుతుందని, అయినప్పటికీ కార్మికుల సమస్యల పరిష్కారం చేయడంలో యూనియన్ జనరల్ సెక్రటరీ బి.జనక్ ప్రసాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లి డిపెండెంట్ ఉద్యోగుల వయస్సు 35 నుంచి 40 సంవత్సరాలు పెంచడంలో, సుమారు వెయ్యి ఉద్యోగ నియామకాలు, కొత్త గనులకు శ్రీకారం: థర్మల్ సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు. ఏర్పాటు కొరకు మాట్లాడినటువంటి ఘనత ఐఎన్టియుసి దని కొనియాడారు. అలాగే మందమర్రి కి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయడం , సింగరేణి కార్మికులకు కోటి రూపాయల ప్రమాద బీమా కోసం బ్యాంకర్ల తో అగ్రిమెంట్ చేయటం ఈ విధంగా ప్రజా ప్రభుత్వ ఏర్పడిన కొద్ది రోజుల్లోనే సింగరేణి కార్మికుల పట్ల, సంస్థ పట్ల అభిమానంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయాలపై యావత్ సింగరేణి కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అనంతరం ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1,సి హెచ్ పి, ఓసీపీ-2 మరియు అడ్రియాల గనుల పిట్ కమిటీలను రద్దు చేస్తున్నట్లు తెలియజేశారు. మూడు, నాలుగు రోజుల్లో నూతన కమిటీ లను నియమించనున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో సెంట్రల్ నాయకులు గడ్డం తిరుపతి యాదవ్, బ్రాంచ్ కార్యదర్శులు నరెడ్ల శ్రీనివాసరావు, సత్రం సమ్మయ్య, సాయికృష్ణ, డి. మంగయ్య, కిషన్ నాయక్, వెంకటస్వామి, కొమురయ్య, రాళ్ల బండి రవీందర్, శ్రీనివాసచారి, సమ్మిరెడ్డి, పెద్ది సమ్మయ్య, ఎన్ కె పాటిల్, ఎండి కాసిం, రమేష్, బుద్ధి సదానందం, ఏ సురేష్, అంజయ్య, ఆర్ ఎల్ రాహుల్ పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి

**- ఎంపీటీసీ దొడ్డ గీతా రాణి బాలాజీ**

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను రక్షణ సోషల్ సర్వీస్ సొసైటీ లింగమల్ల రమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అడవి శ్రీరాంపూర్ ఎంపీటీసీ దొడ్డ గీతా రాణి బాలాజీ మాట్లాడుతూ మహిళా వంటింట్లో పరిమితం కాకుండా అన్ని రంగాలలో ముందుండాలని రాజకీయాలలో కావచ్చు, విద్య రంగంలో, వైద్య రంగంలో, పలు సొసైటీ కార్యక్రమంలో దూసుకు పోతున్నారని అన్నారు. లింగమల్ల రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిలుగా మాల మహానాడు మహిళా అధ్యక్షురాలు బందెల యాధలక్ష్మీ, స్త్రీ శక్తి ఎంటర్ ప్రైజెస్ అధ్యక్షురాలు సుమలత మాట్లాడుతూ రక్షణ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో స్త్రీ శక్తి ఎంటర్ప్రైజెస్ వారి సౌజన్యంతో ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఎంపీటీసీ దొడ్డ గీతా రాణి బాలాజీ, ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ ని అంగన్వాడీ టీచర్స్ బద్రి రమాదేవి, మంథని తిరుమల ని శాలువాతో ఘనంగా సన్మానించారు. సుమలత మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందంజలో ఉండాలని వ్యాపార రంగాలలో చిన్న చిన్న వ్యాపార సంస్థలు ఏర్పాటు చేసుకొంటూ అభివృద్ధి చెందాలన్నారు. స్త్రీ శక్తి ఎంటర్ ప్రైజెస్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా వచ్చినటువంటి ఎస్సి ఎస్ టి రాష్ట్ర నాయకుడు పి ఆర్ నెల్సన్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మల్లారం మండల మహిళా అధ్యక్షురాలు పంతకాని చంద్రకళ, పీక కిరణ్, ఏకు సతీష్, ములుగు ప్రేమ్ కుమార్, మంథని రాజు, విజయ్, విశాల్, సందీప్, మడిపెల్లి దేవేందర్, అధిక సంఖ్యలో యువతి యువకులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో గ్రాండ్ ఛాంపియన్ షిప్ సాధించిన ఆల్ఫోర్స్ విద్యార్థి

**సూర్య మల్యాల**



ఇటీవల వేములవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో మల్యాల ఆల్ఫోర్స్ ( ఎన్ ఎస్ వి ) స్కూల్ కి చెందిన కె. అశ్వద్దామా అండర్ - 14 ఇయర్స్ కుమితే ( ఫైట్ ) విభాగం లో పాల్గొని విశేష ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ తో పాటు ఓవర్ ఆల్ గ్రాండ్ ఛాంపియన్ షిప్ సాధించాడని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు కటా మరియు కుమితే ( ఫైట్ ) సబ్ - జూనియర్, జూనియర్, క్యాడేట్, సీనియర్ బాలుర విభాగాల్లో పాల్గొన్న ఆల్ఫోర్స్ క్రీడాకారులు శ్రీజ , స్నేహర్షిత, రిషిక,మేధశ్రీ, శ్రీనిధి, సహర్ష్, శ్రీచరణ్, అక్షిత్, అఖిలేష్ ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచి పలు పథకాలు సాధించినట్టు వివరించారు. పథకాలు సాధించిన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ కరాటే నేర్చుకోవటం ద్వారా ఆత్మ విశ్వాసం, ఆత్మ స్థైర్యం పెంపొందుతుందని ప్రస్తుత పరిస్థితుల్లో అమ్మాయిలు ఆత్మరక్షణ విద్య అయిన కరాటే ను తప్పకుండ నేర్చికోవాలన్నారు ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పథకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం లో ఆల్ఫోర్స్ స్కూల్ ప్రిన్సిపాల్, కరాటే మాస్టర్ ఎం. శ్రీనివాస్,అధ్యాపక బృందం,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే.

**సూర్య ఓదెల**



ఓదెల మండలంలోని గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. లంబాడి తండాలో ఐదు లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం భీమారపల్లి ,అబ్బిడి పల్లి, గుంపుల, గూడెం తదితర గ్రామాల్లో సీసీ రోడ్ల తో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ,రూపు నారాయణపేట గ్రామంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించిన ఆయన లబ్ధిదారుని ఇంటి వద్ద జీరో బిల్లును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని కొన్ని చిన్న చిన్న పొరపాట్ల వల్ల కొంతమందికి గృహ జ్యోతి పథకం వర్తించని వాళ్లు, 200 యూనిట్ల లోపు విద్యుత్ బిల్లు వచ్చినవాళ్లు మళ్లీ అధికారులను కలిసి సంబంధించిన పత్రాలను అందిస్తే వారికి కూడా గృహ జ్యోతి పథకం వర్తిస్తుందని ఆయన అన్నారు. ఈనెల 11 నుంచి ఇందిరమ్మ ఇండ్ల పథకం ఉంటుందని ఎవరైతే ఇండ్లు లేని పేదలు ఎవరైతే ఉన్నారో వాళ్లకు ఐదు లక్షల రూపాయలు అందిస్తామని, మొదటి విడత నియోజకవర్గంలో 3500 ఇండ్లు అందిస్తామని, ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం కొనసాగుతుందని నిజమైన పేదలకు ఈ పథకం ద్వారా ఇండ్లు ఇస్తామని, మౌలిక వసతుల కల్పన కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, నారాయణ రెడ్డి, గుండేటి ఐలయ్య యాదవ్, పడాల రాజు ,మాజీ సర్పంచ్ అంకం రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యుత్ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకుసాగునీరు బుధవారం అందిస్తాం

**- వేమునూరు పంప్ హౌస్ లో సాంకేతిక లోపాలు ఉన్నాయి**

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలంలోని వెంనూర్ పంప్ హౌస్ లో తలెత్తిన సాంకేతిక సమస్య లోపంతో మారేడుపల్లి, ముంజంపల్లి, వెంనూర్ ఉండే డ గ్రామాల రైతుల పంట పొలాలకు సాగు నీరు కావాలని రైతులు కాంగ్రెస్ ఉమ్మడి వెలుగటూర్ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి సంబంధిత అధికారు తెలుపగా అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ నీటి సమస్యను బుధవారం వరకు పరిష్కరిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటిపత్రి శైలేందర్ రెడ్డి మాట్లాడుతూ. రైతుల సమస్యను సందర్శించడానికి పంప్ హౌస్ కు చేరుకునే ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కొన్ని అనివార్య కారణాలవల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మీటింగ్ లో పాల్గొనుటకు వెళ్ళినందున పంప్ హౌస్ కు రాలేకపోయారని. నీటి సమస్య గురించి చరవాణి ద్వారా ఇంజనీర్ తో మాట్లాడడం జరిగిందని. వెంటనే రైతులకు నీళ్లు అందించాలని డిమాండ్ చేయగా.బుధవారం వరకు సమస్య పరిష్కరించి నీరు అందిస్తానని అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ హామీ ఇచ్చాడని తెలిపారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించి రైతుల సమస్య బుధవారం వరకు పరిష్కరిస్తామని లక్ష్మణ్ కుమార్ అన్నారని తెలిపారు.

## మహిళలను గౌరవించుకోవడం మన సాంప్రదాయం.

**సూర్య, రాయికల్**

మహిళలను గౌరవించుకోవడం మన సాంప్రదాయమని రాయికల్ ఎంపీపీ సంధ్యారాణి అన్నారు. స్థానిక మండల పరిషత్ ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా ప్రజాప్రతినిధులకు అధికారులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి,ఎంపీఓ సుష్మ, మండల స్థాయి,గ్రామ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పొన్నం కు సన్మానం.

**సూర్య ఓదెల**



ఓదెల మండలం కొలనూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ పి రాజయ్య గౌడ్ మాట్లాడుతూ గౌడ జాతి ముద్దుబిడ్డ బలహీ నవర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ ఉద్యమ నేత రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సన్మాన కార్యక్రమం ఆదివారం రోజు కరీంనగర్‌లోని v కన్వెన్షన్ నందు గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సన్మానం జరుపబడుతుందని కావున గౌడ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. విద్యార్థి దశలోనే రాజకీయ అరంగేట్రం చేసిన పొన్నం విద్యార్థి నాయకుడి గా నేటి మంత్రి స్థాయి వరకు అనేక పదవులకు న్యాయం చేశారని, తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ వాదాన్ని తన గొంతుక గా చేసుకొని అధికారపక్షం నుండి ఒత్తిళు ఉన్నప్పటికీ ప్రజల యొక్క తెలంగాణ వాదాన్ని ప్రభుత్వానికి గట్టిగా వినిపించిన నేత మన పొన్నం ప్రభాకర్ అని, పార్లమెంటులో తెలంగాణ బిల్లును ప్రవేశ పెడుతున్న సందర్భంలో ఆంధ్ర ఎంపీలు ప్రయోగించిన పెప్పర్స్ప్రే లాంటి విష పయోగాలను సైతం భయపడకుండా ప్రాణాలకు తెగించి కొట్లాడిన ఉద్యమ కెరటం మన ప్రభాకర్ అని, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడడమే కాకుండా గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయడంలో ముందున్నారని గౌడ పేద విద్యార్థుల కోసం జిల్లా కేంద్రంలో మూడున్నర కోట్ల రూపాయలతో వసతి గృహాన్ని నిర్మించడం జరిగిందని, కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా ఉన్న సమయంలో జిల్లా కేంద్రంలో మాతా శిశు సంరక్షణ కేంద్ర ఆసుపత్రి భవనాన్ని అన్ని హంగులతో ఏర్పరిచి న ఘనత పొన్నం ప్రభాకర్ అని ఆయన అన్నారు. గౌడ జాతి ముద్దుబిడ్డ గా మనకు గర్వకారణమైన నాయకుడు పొన్నం ప్రభాకర్ అని సన్మాన కార్యక్రమంలో వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, కోటగిరి స్వామి గౌడ్, యనమల శంకర్ , బోయిని కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ధర్నా

**సూర్య జగిత్యాల అర్బన్:**



స్థానిక జగిత్యాల పట్టణంలో గల మాత శిశు కేంద్రం ,ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి లో పని చేయు నేషనల్ హెల్త్ మిషన్ సిబ్బంది కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు గత మూడు నెలల నుండి జీతాలు పొందక నానా అవస్థలు పడుతున్నామని , పనిలో ఉన్న ఒత్తిడికి తగ్గ ఫలితం అందడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పి ఆర్ సి విడుదలైన కానీ ఏడు నెలల బకాయిలను సైతం చెల్లించాలని పనికి తగ్గ స్థాయిని గుర్తింపును కలగజేయాలని అలాగే ప్రతినెల 1 తారీకు వరకు జీతాలు చెల్లింపు అయ్యేలా చర్యలు తీసుకోవాలని తద్వారా కుటుంబ పోషణ భారం ,ఒత్తిడి తగ్గి వైద్య సేవలకు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలను అందించే అవకాశం ఎంతైనా ఉందని తెలియజేశారు. తక్షణమే బకాయి పడ్డ జీతాలను చెల్లించని యెడల చట్ట పరిధిలో తీవ్రస్థాయి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ,రాష్ట్ర ,జిల్లా స్థాయి నాయకులు ఎన్ హెచ్ ఎం సిబ్బంది తదితరులు పాల్గొని జిల్లా వైద్య మరియూ ఆరోగ్య శాఖా అధికారికి వినతి పత్రం అందజేశారు.

## అధికారులు ప్రోటోకాల్ పాటించలేదని బిఆర్ఎస్ నాయకుల నిరసన

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని మండల తాసిల్దార్ కార్యాలయం నందు నిర్వహించిన కళ్యాణ్ లక్ష్మీ మరియు సాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఫ్లెక్సీలో జగిత్యాల శాసనసభ్యులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఫోటో లేనందున తెలంగాణ ఉద్యమకారులు టిఆర్ఎస్ నాయకులు జోగినిపల్లి తిరుపతి గౌడ్ నిరసన వ్యక్తం చేయడంతో రాయికల్ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అగ్రహ వ్యక్తం చేశారు గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎమ్మెల్సీ గారి ఫోటోను ప్రతి ఫ్లెక్సీ మీద ఉంచామని ఉద్దేశపూర్వకంగా ఎమ్మెల్యే గారి నీ అవమానించేలాగా ఫోటో పెట్టకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ తీరు సరికాదని, సంబంధిత శాఖ అధికారులు ఇకనైనా తీరు మార్చుకో కొని ఎమ్మెల్యే కు సరైన ప్రాతినిధ్యం ఇవ్వాలని లేనియెడల ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.కక్షపూరితంగా గతంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం అప్పుడు ఓ అధికారిని బదిలీ చేయడం సరికాదని పురపాలక చైర్మన్ హనుమాన్లు అన్నారు.



# అక్కపల్లి భూ నిర్వాసితులకు ఇంటి స్థలాల పట్టాల పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య సెంటినరీ కాలనీ**

సింగరేణి రామగుండం-3 ఏరియాలోని ఓసిపి-2 ఉపరితల గని విస్తరణలో భాగంగా సమీప గ్రామం అక్కపల్లిలో చేపట్టిన భూ సేకరణకు సంబంధించి భూములు మరియు ఇల్లు కోల్పోయిన భూ నిర్వాసితులకు బిట్టుపల్లి గ్రామ శివారు నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రములో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్, గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కమ్యూనిటీ హాల్, ప్రాథమిక పాఠశాల, రోడ్లు మరియు డ్రైనేజీలు, ధోబి గాడ్స్, పోచమ్మ గుడి, అంగన్వాడి పాఠశాలలను తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వర్చువల్ విధానంలో తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి ఘనంగా ప్రారంభించారు.



ఈ కార్యక్రమంలో భాగంగా అక్కెపల్లి గ్రామానికి చెందిన కొంత మంది భూ నిర్వాసితులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేశారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర, భారతదేశ విద్యుత్ అవసరాల దృష్ట్యా విద్యుత్ ఉత్పత్తి కోసం కావలసిన బొగ్గు వెలికితీత కోసం సింగరేణి సంస్థ చేపట్టిన భూ సేకరణకు తమ భూములు ఇచ్చి సహకరించిన అక్కెపల్లి, రచ్చపల్లి గ్రామ భూనిర్వాసితులకు కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి సంస్థ యాజమాన్యం, భూ నిర్వాసితులకు కావలసిన అన్ని సౌకర్యాలను కల్పించాలని, వారికి ఎలాంటి ఇబ్బంది కాకుండా చూడాలని అన్నారు. రామగుండం-3 ఏరియా లోని సెంటెనరీ కాలనీ నుండి మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి వి.హనుమ నాయక్ మిగితా భూనిర్వాసితులకు భూ పట్టాల పంపిణీ చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు టి.జీవన్ రెడ్డి, డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పర్సనల్) ఎన్.వి.కే.శ్రీనివాస్, జీ.ఎం.(ఎస్టేట్స్) ఎస్.డి.ఎన్. సుభాని, రామగుండం-3 ఏరియా లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్జీ-3 జీ.ఎం ఎన్.సుధాకర రావు, ఏ.పి.ఏ. జీ.ఎం కే.వెంకటేశ్వర్లు, ఆర్జీ-2 జీ.ఎం. ఎల్.వి.సూర్య నారాయణ, మంథని ఎం.పి.పి. కే.శంకర్, కార్మిక సంఘాల నాయకులు ఎం.అర్.సి.రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. వెంకట రమణ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## యాద రామకృష్ణకు అభినందనల వెల్లువ

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రి పి.జి. కళాశాలల యాజమాన్య సంఘం ఎన్నికలలో స్థానిక రామకృష్ణ, ఎస్.ఎస్.వి.డిగ్రీ, పి.జి.కళాశాలల చైర్మన్ యాద రామకృష్ణ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా స్థానిక నలంద డిగ్రి పి.జి.కళాశాల చైర్మన్ శ్రీపాద నరేశ్, శ్రీ చైతన్య డిగ్రి కళాశాల చైర్మన్ ముసిపట్ల రాజేందర్, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ మునీందర్, కొక్కుల రాజేందర్, వెంకట రమేశ్, మల్లికార్జున్, సురేశ్ , లెక్చరర్లు, కార్యాలయ సిబ్బంది యాద రామకృష్ణ ను ప్రశంసిస్తూ శాలువాలతో, గజమాలలతో జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి అభినందించారు. తెలంగాణ ప్రైవేట్ డిగ్రి, పిజి.కళాశాలల యాజమాన్య సంఘానికి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతకు కట్టుబడి ఉంటానని, వివిధ సమస్యల పరిష్కారానికి చివరి వరకు కృషి చేస్తానని అన్నారు. అభిమానించి,సన్మానిస్తూ అభినందనలను తెలియజేస్తూ తనపై పూర్తి నమ్మకాన్ని పెట్టుకున్న ప్రతి యొక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## దేశవ్యాప్తంగా ప్రారంభం కానున్న నేషనల్ కోపరేటివ్ డేటాబేస్ పోర్టల్..

**- న్యూఢిల్లీలో ప్రారంభించునున్న కేంద్ర హెూమ్,సహకార శాఖ మంత్రి అమిత్ షా...**

**- వివరాలను వెల్లడించిన డాక్టర్ ఎస్ఎల్ఎన్ టి శ్రీనివాస్..**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ప్రముఖ పాత్ర వహిస్తున్న సహకార రంగాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి వీలుగా కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ తీసుకున్న విధానాలలో భాగంగా ఈ నెల 8న శుక్రవారం కేంద్ర సహకార మంత్రి చేతుల మీదుగా నేషనల్ కోపరేటివ్ డేటా బేస్ పోర్టల్ ను ప్రారంభించనున్నారని డాక్టర్ శ్రీనివాస్ వెల్లడించినారు.కరీంనగర్ లో విలేకరుల సమావేశంలో డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పోర్టల్ ద్వారా సహకార వ్యవస్థలోని వివిధ రంగాల పనితీరును సమీక్షించడం ద్వారా నిర్దేశించుకున్న ఫలితాలను రాబట్టడానికి తధానగుణంగా నిర్ణయాలను తీసుకొనుట సులభతరం అవుతుందని అన్నారు.నేషనల్ కోపరేటివ్ డేటా బేస్ పాటలు ద్వారా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న సహకార సంస్థల్లో జరిగే వ్యాపార లావాదేవీలు అనుసరిస్తున్న బెస్ట్ ప్రాక్టీస్ అదేవిధంగా అందుబాటులో ఉన్న గణాంకాలు అధ్యయనం చేయడానికి ఆస్కారం ఉంటుందని డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశిస్తున్న సహకారం ద్వారా సమృద్ధి ఆశయానికి అనుగుణంగా సహకార వ్యవస్థను మరింత సంఘటితం చేయడానికి రానున్న రోజుల్లో ఈ పోర్టల్ దోహదపడుతుందని డాక్టర్ శ్రీనివాస్ అన్నారు.

## సీల్డ్ టెండర్స్ కొరకై దరఖాస్తుల స్వీకరణ

**సూర్య, ఇల్లందకుంట**



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లం దకుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానంలో ఏప్రిల్ 15 నుండి 27వ తేదీ వరకు జరుగు బ్రహ్మోత్స వాలను పురస్కరించుకుని భక్తులకు మెరుగైన సేవలు అందించుటకు ఆలయ కమిటీ సీల్డ్ టెండర్ కొటేషన్లను కోరుతున్నది. వైట్ పెండ్యాల్స్, గ్రీన్ మాట్స్, కూలర్లు, స్టాండ్ ఫ్యాన్ల, చలువ పందిర్లు క్యాలైన్లు వేయుట, లైటింగ్ సౌండ్ సిస్టం ఏర్పాటుకు, ఫ్లెక్సీ ప్రింటింగ్, ప్రత్యక్ష ప్రసారానికి ఐదు ఎల్ఈడి టీవీల ఏర్పాటుకు, పూజా కిరాణా అన్నదాన సామాగ్రి సప్లై, సున్నము పెయింటింగ్ రంగులు వేయుటకు, సంవత్సరం మొత్తం పూజా, కిరాణా, విద్యుత్ సామాగ్రి సప్లై ల కొరకు ఆసక్తి కలిగిన వారి నుండి కొటేషన్లను కోరుతున్నది. కొటేషన్ ఒక్కంటికి రూ 500 చెల్లించి ఈనెల 14 లోపు సమర్పించాలని, ఆ రోజే మధ్యాహ్నం రెండు గంటలకు కొటేషన్లను విప్పుట జరుగుతుందని, పూర్తి వివరాలకు దేవస్థాన కార్యాలయాన్ని సంప్రదించగలరని ఆలయ ఈవో కందుల సుధాకర్ కోరుతున్నారు.

## పలువురు బిజెపి, టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరిక

**సూర్య, హుజురాబాద్ రూరల్**

కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామంలోని పలువురు బిజెపి, టిఆర్ఎస్ నాయకులు గురువారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఇనుగాల సారంగపాణి, ఇనుగాల అనిల్, కుమ్మరి రవి, కుమ్మరి తిరుపతి, కుమ్మరి శ్రీనివాస్, ఇనుగాల రాజు, సమ్మయ్య, మాసు కిరణ్, మొగిళి, రాజేందర్, సురేష్, మధు, కిషన్, చేరిపల్లి రవీందర్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు చరణ్ పటేల్, నారాయణ రెడ్డి, బిక్షపతి, రాజు, కొండ తిరుపతి, మనీష్, సదన్న, రవి, కె.రవి పాల్గొన్నారు.



## వైభవంగా శివ కళ్యాణ మహెూత్సవం....

**-పాల్గొన్న రాష్ట్ర మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలం లోని రాగినేడు గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయంలో శివ కళ్యాణ మహెూత్సవ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివ కళ్యాణ మహెూత్సవం లో రాష్ట్ర మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిపి చేతన, సి ఐ కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఈపీ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

**-సీఐటీయు సెక్రటరీ దోమ్మెట కోరయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ లో పనిచేసే ఈపీ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ యూని యన్ ఆర్జీ-3 సెక్రటరీ దోమ్మెట కోంరయ్య గురువారం ఆర్జీ-3 ఎస్వోటు జిఎం గుంజపడుగు రఘుపతి కి వినతి పత్రం అందచేశారు. ఆర్జీ-3 ఏరియా లో ఎంతో మంది సి మరియు డి గ్రేడ్ లో ఉన్న ఆపరేటర్లు ఏ గ్రేడ్ మిషనరీ నడుపుతూ ఏ గ్రేడ్ యాక్టింగ్ తీసుకుంటున్నారని, సి,బి,ఏ గ్రేడ్ ప్రమోషన్ కోసం పరీక్షలు నిర్వహించి ఉత్తిర్ణులు అయి ఉన్నప్పటికీ కూడా వేకెన్సీ లేదని చెప్పి ప్రమోషన్ లు ఇవ్వడం లేదని, అదే విధంగా రెగ్యులర్ గా ప్రమోషన్ పరీక్షలు నిర్వహించి, ఉతీర్ణులైన ప్రతి ఈపి ఆపరేటర్ కి వేకెన్సీ లు కల్పించి తదుపరి గ్రేడ్ లకు పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈపి ఆపరేటర్లు కె.రాజేష్, ఓ.నరేష్, పి.విజేందర్, ఎస్.జగదీష్,ఏ.కృష్ణ, బి.అనిల్ కుమార్, బి.కార్తీక్, ఎస్.తిరుపతి, వి.అనిల్ కుమార్, కె.కిషోర్, పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా పైడిపల్లి శ్రీనివాస్..

**సూర్య చిగురు మామిడి....**



చిగురుమామిడి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా పైడిపల్లి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి గురువారం నియామకపు ప్రకటన విడుదల చేశారు. చిగురుమామిడి మండలంలో నూతన అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ భారతీయ జనతా పార్టీ బలోపే తానికి, పటిష్టతకు , కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి సూచించారు. తనపై నమ్మకంతో చిరుమామిడి మండల అధ్యక్షుని బాధ్యతలు అప్పగించిన బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, నియమకానికి సహకరించిన బిజెపి నాయకులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.



## అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

**సూర్య మల్యాల**

అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు గురువారం మల్యాల మండలం రైతు వేదిక లో మండలంలోని పల్లు గ్రామాలకు చెందిన 36 మంది లబ్ధిదారులకు 36 లక్షల4. 176 విలువగల కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మేడిపల్లిసత్యం పంపిణీ చేశారు కార్యక్రమంలో తాహసిల్దార్ మునిందర్ ఎంపీడీవో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డిమాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి మాజీ మండల అధ్యక్షులు వెల్మ లక్ష్మారెడ్డి ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ యువజన మాజీమండల అధ్యక్షులు కంచర్ల లక్ష్మణ్ చారియువజన మండల అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి బిసి సెల్ అధ్యక్షులు దిండు ప్రవీణ్ కుమార్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి ఎస్టీ సెల్ అధ్యక్షులు సుల్తాన్ సుదర్శన్ పట్టణ అధ్యక్షులు కట్కం వినయ్ కాంగ్రెస్ నాయకులు మర్రిలక్ష్మణ్ కోలకాని మారుతి ఆగంతపు వంశీ రామాంజనేయులు మరాటి గంగారెడ్డి గుర్రం వెంకన్న గౌడ్ తొట్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పొన్నం ఘన సన్మాన కార్యక్రమం విజయవంతం చేయాలి.

**- కరపత్రాలు ఆవిష్కరించిన డి పి సి సి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,**

**సూర్య శంకరపట్నం 01**

మానకొండూర్ నియోజకవర్గంలోని శంకరపట్నం మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆత్మీయ సమ్మేళన కరపత్రాలు ఆవిష్కరించి. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి టిపిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ. మార్చ్ 10 న మన గౌడ ముద్దుబిడ్డ తెలంగాణ ఉద్యమ నేత మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ఆత్మీయ సమ్మేళన ఘన సన్మాన కార్యక్రమం విజయవంతం చేయాలని మండలం నుంచి గౌడ సోదరులందరూ అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# నేడు మహాశివరాత్రి పర్వదినం

**సూర్య జూలపల్లి**

మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు ఆలయ కమిటీ సభ్యులు పూర్తి చేశారు. కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా ప్రసిద్ధి చెందిన ఆలయానికి మండల ప్రజలే కాక ఇతర మండలాల ప్రజలు కూడా స్వామివారి దర్శనానికి రాగా ఆలయ ప్రాంగణం జన సంద్రం అవుతుంది. మహాశివరాత్రి ప్రతి సంవత్సరం వచ్చే మాఘ బహుళ చతుర్దశి నాడు (నేడు)వస్తుంది.ఇది అన్ని దేశాలలో ఉన్న హిందువులకు మహత్తరమైన పండుగ. ఈ రోజు మహాదేవుడు లింగ రూపంలో ఆవిర్భవించాడు కనుక ఈరోజు మహా శివరాత్రి అని శివపురాణంలో తెలియబరచబడింది.మహా శివరాత్రి అనేక కథనాలు ఉన్నాయి. శ్రీ మహాభాగవతంలో క్షీరసాగర మథనంలో ఉద్భవించిన హాలాహలం అనే విషం (గరళం) ను శివుడు భక్షించి లోకాలను కాపాడాడు. కాని ఆ గరళం యొక్క ప్రభావం వలన శివుని గొంతు కమిలిపోయి నీలి రంగులోకి మారిపోయింది. ఆ రోజునుండి శివుడు నీలకంటుడు అయ్యాడు. లోకాలను కాపాడిన మహా శివునికి శాంతి కలుగుటకు ఆ రాత్రి అంతా శివనామ స్మరణ,జప తపాదులు చేస్తారు భక్తులు. ఈ రోజు చేసే శివ పూజ, ఆలయ దర్శనం, అభిషేకం, జపం, ఉపవాసం, జాగరణ అత్యంత ఫలితాన్ని ఇచ్చి మహా శివుని అనుగ్రహం పొందుతారు అని భక్తుల విశ్వాసం. మహాశివరాత్రి హిందువుల అత్యంత పవిత్రమైన పండుగగా పరిగణిస్తారు. శివరాత్రి శివయ్య ఆరాధనకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది.మహాశివరాత్రి సందర్భంగా మహాదేవున్ని భక్తులు పూర్తి ఆచారాలతో పూజిస్తారు. మహాశివరాత్రి నాడు శివలింగానికి జలాభిషేకం చేయడం వల్ల ప్రజలకు ఎంతో పుణ్యఫలం లభిస్తుందని నమ్మకం. ఈ రోజున శివుని ఆరాధించే భక్తుల కోరికలన్నింటినీ ఆయన తీరుస్తాడు. ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసంలోని కృష్ణ పక్ష చతుర్దశి రోజున (నేడు)శివరాత్రిని జరుపుకుంటారు. పురాణాల ప్రకారం మహాశివరాత్రి రోజున శివ భక్తులందరూ భోలేనాథున్ని ప్రసన్నం చేసుకోవడానికి శివలింగానికి అభిషేకం చేస్తారు. ఏడాది పొడవునా శివయ్యను ఆరాధించిన ఫలితం మహాశివరాత్రి రోజున ఆరాధిస్తే లభిస్తుందని పండితులు చెబుతున్నారు.

**మహాశివరాత్రి ప్రాముఖ్యత..**

ఎవరైనా తమ వివాహంలో ఇబ్బందులను ఎదుర్కొంటే వారు మహాశివరాత్రి నాడు ఉపవాసం పాటించాలి. ఇలా చేయడం వల్ల పెళ్లిలో వచ్చే సమస్యలన్నీ తొలగిపోయి ప్రజల సమస్యలు తీరుతాయని పండితులు చెబుతున్నారు. అలాగే క్షమీఆకులతో శివుడిని పూజించి ఆ ఆకులను బీరువాలో పెట్టుకుంటే ఇంట్లో ఆర్థిక సమస్యలన్నీ తొలగిపోతాయని చెబుతున్నారు.

**మహాశివరాత్రి పూజావిధానం..**

మహాశివరాత్రి నాడు ఉపవాసం పాటించేవారు రోజంతా శివ మంత్రం (ఓం నమః శివాయ) పఠించాలి. రోగులు, బలహీనులు, వృద్ధులు పగటిపూట పండ్లు తీసుకొని రాత్రి పూజ చేయవచ్చు. మహాశివరాత్రి ఉపవాసం ఉన్నవారు రాత్రిపూట నాలుగు గంటల పాటు శివుడిని పండ్లు, పుష్పాలు, చందనం, బిల్వ పత్రాలు, ధాతుర, ధూపం, దీపాలతో పూజించాలి. మహాశివరాత్రి రోజున పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార విడివిడిగా కలిపి, అన్నింటినీ కలిపి, పంచామృతంతో శివలింగానికి అభిషేకం చేసి తర్వాత నీటితో అభిషేకం చేయాలి.



మహాశివరాత్రి రోజు నాలుగు ప్రహర్లను పూజించే సమయంలో శివపంచాక్షర మంత్రాన్ని అనగా ఓం నమః శివాయను జపించండి. భవ, శర్వ, రుద్ర, పశుపతి, ఉగ్ర, మహాన్, భీముడు, ఈశానుడు అనే ఎనిమిది పేర్లతో పుష్పాలను సమర్పించి, శివునికి హారతి చేయండి. శివపురాణంలో రాత్రిపూట శివుడిని పూజించాలనే నిబంధన ఉంది. మహాశివరాత్రి రోజున, సాయంత్రం స్నానం చేసి, శివాలయానికి లేదా ఇంటికి వెళ్లి, తూర్పు లేదా ఉత్తరం ముఖంగా త్రిపుండ్, రుద్రాక్షను ధరించి ఈ మంత్రాన్ని జపించాలని చెబుతున్నారు.

మామాఖిల్పపక్షయపూర్వా సలాభీష్టసిద్ధయే శివప్రీత్యర్థం చ శివపూజామః కరిష్యే ?

**మహాశివరాత్రి ప్రాముఖ్యత**

మహాశివరాత్రి నాడు ఉపవాసం ఉండటం శివ భక్తులకు పుణ్యఫలితాలను అందిస్తుంది. మహాశివరాత్రి రోజున శివ భక్తులందరూ ఉదయాన్నే స్నానం చేసి, శివలింగానికి నీరు, బెల్లం సమర్పించాలి. పాలు కూడా అందించాలి. శివ మంత్రాన్ని జపించాలి.

## అంగన్‌వాడీ స్కూల్ లకు కూలర్ల బహుకరణ

**సూర్య-గోదావరిఖని:**



పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీ, కేసిఆర్ కాలనీల్లోని అంగన్‌వాడీ స్కూల్ లకు రామగుండం నగరపాలక సంస్థ 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు తమ పెళ్లిరోజును పురస్కరించుకొని కూలర్లు బహుకరించారు. ఈ మేరకు గురువారం 25వ డివిజన్ పరిధిలోని ఇట్టి అంగన్‌వాడీ స్కూళ్లలో సుమలత రాజు దంపతులు పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి వివాహ వేడుకలు జరుపుతున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సుమలత రాజు మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభంలోనే ఎండ వేడిమిని తట్టుకోలేక ప్రజలు అల్లాడుతున్నారని, చిన్నపిల్లలు ఎండ వేడిమి బారిన పడకుండా ఉండేందుకు తమ డివిజన్ పరిధిలోని స్కూళ్లకు కూలర్లు అందజేయడం జరిగిందని వివరించారు. తమ పెళ్లిరోజు ను పిల్లల సమక్షంలో జరుపుకోవడం ఆనందంగా, సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం వారు పిల్లతో కలిసి భోజనం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లు భాగ్యలక్ష్మి, రాణి తదితరులతో పాటు డివిజన్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### -యూపీహెచ్సీ డాక్టర్ స్వప్న

**సూర్య పెద్దపల్లి**



మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమ ప్రతిభను చాటుకోవాలని పెద్దపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం-యూపీహెచ్సీ వైద్యురాలు స్వప్న అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని చీకురాయి క్రాస్ రోడ్డు వద్దగల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం-యూపీహెచ్సీలో గురువారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న,అశావర్కర్లు,ఎఎన్ఎం, సిబ్బందితో కలిసి మహిళా దినోత్సవ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం వైద్యురాలు స్వప్న మట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించి తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. మారుతున్న కాలనికి అను కూలంగా మహిళలు చైతన్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. అర్ధాంగమైన మహిళలు సమానత్వం కోసం మగవారితో పోటిపడాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు.సిబ్బందికి మహిళా దినోత్సవం శుభాకాంక్షలను తెలిపారు. అనతరం అశావర్కర్లు,ఎఎన్ఎంలు, సిబ్బంది వైద్యురాలు స్వప్న కు శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు స్కైలాబ్ రాణి,శైలజ, సంతోష, నిర్మల, ఆశావర్కర్లు స్వప్న, రాజేశ్వరి, మమత, వెంకటేశ్వరి,రేణుక, వాణీ, మాలతి, ఫార్మాటిస్ట్ విష్ణువర్ధన్, ల్యాబ్ టెక్నీషియన్ సిద్దం మధు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### -సింగరేణి ఆర్జీ-1 ఏరియా జిఎం చింతల శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి రామగుండం ఏరియా-1, సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని సింగరేణి సేవా సమితి భవన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, సేవా సమితి అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం శ్రీనివాస్ మాట్లాడుతూ స్త్రీ అంటే ఒక తల్లిగా, బిడ్డగా, చెల్లిగా, అక్కగా, భార్యగా, వదినగా, అత్తగా, పిన్నిగా ఇలా అనేక రకాల పాత్రలను పోషిస్తూ సృష్టిని కాపాడుతున్న దేవతగా అభివర్ణించడంలో ఏటువంటి అశ్శక్తి లేదని అన్నారు. నేడు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, మహిళలు కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించడం ద్వారా వారి కుటుంబాలు సైతం ఉన్నతంగా ఎదగడం జరుగుతుందని వివరించారు. విద్యార్థి దశలో ఉన్న వారు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, కలెక్టర్, ఐ.పి.ఎస్, డాక్టర్, లాయర్ లాంటి ఉన్నతమైన హెూదాలో మహిళలు ఇంకా రాణించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, ఆర్జీ-1 ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ ఏజీఎం లక్ష్మి నారాయణ, లేడిస్ క్లబ్ సెక్రటరీ చిలక లక్ష్మి, సీనియర్ పి.ఓ బంగారు సారంగపాణి, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్, కో-ఆర్డినేటర్ తిరుపతితో పాటు, సేవా శిక్షకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నాబార్డ్ వారి సౌజన్యంతో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### - మహిళలు ఇంటర్ప్రూనర్ ద్వారా సంపదను సృష్టించాలి

### - సమావేశంలో నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి మనోహర్ రెడ్డి

**సూర్య వేములవాడ**

వేములవాడ అర్బన్ మండలంలోని అనుపురం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాబార్డ్ వారి సౌజన్యంతో నిర్వహించారు.ఈ కార్యక్రమని ఉద్దేశించి నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళల దినోత్సవంను ఉద్దేశించి మాట్లాడుతూ నాబార్డ్ ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందనికి టైలరింగ్ మగ్గం కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వీటితోపాటు అడ్వాన్స్ ఫ్యాషన్ డిజైన్ కూడా స్కిల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ద్వారా నేర్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని మంచి ఇంటర్ప్యూ ఉన్నారుగా సమాజంలో గుర్తింపు తెచ్చుకున్నప్పుడే హార్దిక అభివృద్ధి దిశగా మహిళలు ప్రయాణిస్తారని తెలిపారు.అదేవిధంగా కుటుంబంలో ఒక మహిళ ఆర్థికంగా సంపాదిస్తే ఆ కుటుంబం సమాజంలో మంచి ఆర్థిక అభివృద్ధికి సహకరించినట్టు అవుతుందన్నారు. బ్యాంకుల ద్వారా క్రెడిట్ లింకేజీ కూడా అందించడం జరుగుతుందని,మహిళలకు మహిళలు వారి హక్కులను వినియోగించుకోవాలని,అలాగే వారి విధులు బాధ్యతలను కూడా సమాజంలో మంచి ఆర్థిక సోపానానికి తొలిమెట్టు లాగా పనిచేస్తాయన్నారు.దీనితోపాటు ప్రస్తుతం అన్ని రంగాల్లో కూడా మహిళలు ముందంజలో ఉన్నారు. కొన్ని బ్యాంకులు కూడా మహిళల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేయడం జరుగుతుందని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్రవంతి,మంగ అనే మహిళలను వారు చేసిన సేవలకు వారు నడిపిస్తున్న బిజినెస్ ను నలుగురికి తెలియజేస్తూ వారికి మహిళా దినోత్సవం సందర్భంగా వారికి శాలువా, మేమంటుతో నాబార్డ్ ఏజీఎం మనోహర్ రెడ్డి సత్కరించారు. ఈ కార్యక్రమంలో 67మంది స్వశక్తి సంఘాల సభ్యులు హాజరైనారు.ఈ కార్యక్రమంలో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్,వారి ప్రతినిధులు అలేఖ్య లత పాల్గొన్నారు.






## కోరా జాన్సన్ పాఠశాలతో ముందస్తు మహిళాదినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నగరంలోని కోరా జాన్సన్ పాఠశాలలో మార్చి 8వ తేదీన జరుపుకొనే అంతర్జాతీయ మహిళ దినోత్సవ సంబరాలు ముందుగానే నెలకొన్నాయి. ఇందులో బాగంగా పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ణ, వంగళ సంతోష్ రెడ్డి గార్లు పాల్గొని పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు పుష్పగుచ్చం, బహుమతులను ప్రధానం చేశారు. తధుపరి విద్యార్థులు మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రకాల నృత్యాలను ప్రదర్శించారు మహా శివరాత్రి సందర్భంగా చిన్నా రులు శివ పార్వతుల వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు హరిక్రిష్ణ మాట్లాడుతూ ఎక్కడ స్త్రీలు గౌరవింప బడతారో అక్కడ లక్ష్మి, సరస్వతీ దేవి నెలకొంటారని స్త్రీలు అన్ని ఒరగాలలో ముందుండి దేశ ప్రగతికి పాటు పడుతున్నారని అమ్మగా, చెల్లిగా, అక్కగా, ఇలా ఎన్నో పాత్రలను పోషిస్తు విజయ భేరిని మ్రోగిస్తూ అన్ని రంగాల్లో ముంధుకి ధూసుకు వెళ్తుందని స్త్రీల ఇంటా బయట తమతమ పనులు నిర్వహిస్తూ కుంటుంబాన్ని పిల్లలను తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. విద్యారులను ఉద్దేశించి రేపటి రోజున ఉన్నతస్థాయిలో ఉండాలని తల్లి తండ్రుల ఆశలను సాకారం చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లులకి మహిళా ఉపాధ్యాయులకి ముందుగా మహిళ ధీనోత్సవ, మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియ చేసారు.

## ఉద్యమకారుల సభకు విజ్ఞన్న ను ఆహ్వానించిన, గుండేటి

**సూర్య ఓదెల**

ఓదెల మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు కు ఉద్యమకారులు ఘన స్వాగతం పలికి ఉద్యమకారులు, ఈనెల 12 న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ఉద్యమకారుల కృతజ్ఞత సభకు రావాలని వినతి పత్రం అందించినట్లు ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకుంట వెంకటరెడ్డి, గగులోతు పర్షి , వీర వేణి శంకర్, రవి , అంచల మల్లయ్య, కందుల సదాశివ్, జంగం కొమరయ్య, సాతురి రాజేశం, ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం బతుకమ్మ చీరల ఆర్డర్లు కేటాయించాలి

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో సిఐటియు తెలంగాణ పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ను సంక్షోభం నుండి రక్షించి, వస్త్ర పరిశ్రమపై ఆధారపడి పని చేస్తున్న వేలాది మంది పవర్ లూమ్, అనుబంధ రంగాల కార్మికులు, ఆసాములు అందరికీ నిరంతర ఉపాధి కల్పించే విధంగా తక్షణమే చర్యలు తీసుకోవాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతూ నేతన్నలు రోడ్డెక్కి ప్లకారులతో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ , తంగళ్ళపల్లి ఆసాముల సంఘం అధ్యక్షులు గోనే పర్శరాములు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టేది రైతన్న అయితే మనుషుల మానం కాపాడేది నేతన్నలు అనేది జగమెరిగిన సత్యమని అటువంటి నేతన్నల బతుకులకు ప్రభుత్వాలు భరోసా కల్పించలేకపోతున్నాయని మండిపడ్డారు ప్రస్తుతం సిరిసిల్లలో నేతన్నలకు



చేయడానికి పని లేక ఆకలితో పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని దీంతో నేతన్నలు ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటూ మానసికంగా మనోవేదనకు గురికావడం జరుగుతుందని ఈరోజు నేతన్నలు ఉపాధి కల్పించాలని రోడ్డు ఎక్కవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు నేతన్నలకు ఈ దుస్థితి రావడానికి కారణం గత ప్రభుత్వము వస్త్ర పరిశ్రమ అభివృద్ధి నేతన్నల సంక్షేమానికి శాశ్వత పరిష్కారం చూపకపోవడం ఒక కారణమైతే ప్రస్తుత ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేతన్నల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం కూడా ఒక కారణమని అన్నారు.ప్రస్తుతం వస్త్ర పరిశ్రమలో గత కొన్ని నెలల నుండి సరియైన ఉపాధి లేక నేతన్నలు కుటుంబ పోషణ భారమై ఆర్థికంగా మానసికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని ఈ పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే గతంలో మాదిరిగా మళ్లీ ఆకలి చావులు , ఆత్మహత్యలు పునరావృతం అయ్యే అవకాశం ఉన్నదని కావున ఇప్పటికైనా ప్రభుత్వం ముఖ్యమంత్రి వెంటనే స్పందించి తక్షణమే బతుకమ్మ చీరలు ప్రభుత్వ ఆర్డర్లు కేటాయించి అందరికీ ఉపాధి కల్పించి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కుడిక్యాల కనకయ్య ,అన్నల్దాస్ గంగాధర్ , సామల నర్సయ్య , గోరంతల రాజమల్లు , కోడం వేణు , గడ్డం ఎల్లయ్య , అంబదాస్ , రమేష్ , పెంటయ్య , శ్రీనివాస్ , రవి , వెంకటేశం , రాజేశం , శంకర్ , సత్యం , గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రవాణా ను అడ్డుకున్న రైతులు

**- ఇసుక రవాణాను అడ్డుకోవడంతో మూలవాగులో నిలిచిన ట్రాక్టర్లు**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని మూలవాగు నుండి అనుమతులతో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను రైతులు అడ్డుకున్నారు. కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన ట్రాక్టర్ యజమానులు ఇళ్ల నిర్మాణం కోసం తహసిల్దార్ అనుమతులతో మండలంలోని వెంకట్రావుపేట బావుసాయిపేట గ్రామాల మధ్య ఉన్న మూలవాగు నుండి ఇసుకను తరలిస్తుండగా రెండు గ్రామాల రైతులు ఇసుక రవాణా చేయవద్దంటూ అడ్డుకున్నారు. మూలవాగు నుండి ఇసుకను తరలిస్తే భూగర్భ జలాలు తగ్గుతున్నాయని,వాగు పరివాహక ప్రాంతంలో ఉన్న పొలాల్లో వర్షాకాలంలో వాగు ఉధృతికి తమ పొలాల్లో ఇసుక మేటలు పెట్టాయని రైతులు వాపోతున్నారు. దీంతో ట్రాక్టర్ యజమానులు, ఇంటి నిర్మాణం చేసుకుంటున్న ప్రజలు ఇసుక లేక ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తహసీల్దార్ విజయ్ ప్రకాష్ రావు ను వివరణ కోరగా వెంకట్రావుపేట మూలవాగు వద్ద ఇసుక రవాణా కు అనుమతులు ఇచ్చానని, అక్కడి రైతులు అడ్డుకున్నారని దృష్టికి రావడంతో ఎస్సై కి తెలిపానన్నారు. ఎస్సై వేములవాడ శివరాత్రి జాతరలో బందోబస్తులో ఉండగా వచ్చిన తర్వాత రైతులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని చెప్పారన్నారు.

## సింగల్ విండో చైర్మన్ అవినీతిపై మొదలైన విచారణ

**- ముత్తారం సింగిల్ విండో కార్యాలయంలో రికార్డులు సీజ్**

**- సీనియర్ ఇన్ స్పెక్టర్ మహమ్మద్ ముసాసిర్ హైమద్ విచారణ**

**సూర్య ముత్తారం**



ముత్తారం సింగిల్ విండో కార్యాలయంలో గత ఐదేళ్లలో అవినీతి అక్రమాలు జరిగాయని ఫిబ్రవరి 5న జిల్లా కలెక్టర్ కు మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మద్దెల రాజయ్య ఫిర్యాదు చేశాడు. రాజయ్య ఫిర్యాదు మేరకు జిల్లా సహకార సంఘం సీనియర్ ఇన్ స్పెక్టర్ మహమ్మద్ ముసాక్ సీర్ అహ్మద్ గురువారం విచారణ చేపట్టారు. సొసైటీ లో జరిగిన రశీదులు, వరి ధాన్యం కొనుగోలు తదితర అంశాలకు సంబంధించిన రికార్డులను సీజ్ చేసి పట్టుకెళ్లారు. విచారణ ఇంకా పూర్తి కాలేదన్నారు. ఫిర్యాదారుడు మద్దెల రాజయ్య ను పిలిచి విచారించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

**సూర్య తంగళ్ళపల్లి**

మండేపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ ఘణప శివ జ్యోతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా గ్రామంలోని అంగన్వాడీ కార్యకర్తలకు,ఉపాధ్యాయురాళ్లకు, ఆశ కార్యకర్తలకు,రేషన్ డీలర్లకు సన్మానం చేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శివ జ్యోతి మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళలు అభివృద్ధి సాధించాలని, ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, ఎప్పుడైతే మహిళలు ఆర్థికంగా పరిపుష్టిని సాధించుకుంటారో ఆ రోజే నిజమైన మహిళా దినోత్సవం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.



## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారికి, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళ పల్లి మండలంలో గతం లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని, భహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి వారిని ఈరోజు సిరిసిల్ల మేజిస్ట్రేట్ కోర్టులో తంగళ్ళ పల్లి పోలీసులు హాజరు పర్చగా బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన నలుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.250 చొప్పున వెయ్యి రూపాయల జరిమానా, మరియు మద్యం సేవించి వాహనాలు నడిపిన 23 మందిని సిరిసిల్ల మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా ఆరుగురికి 2000 చొప్పున మరియు 17 మందికి వెయ్యి రూపాయలు చొప్పున జరిమానా విధించడం జరిగిందని తంగళ్ళపల్లి ఎస్ఐ డి.సుధాకర్ తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపినా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరి%శీ%చారు. మార్చి నెలలో నిర్వహించే మెగాలోక్ అదాలత్ లో కక్షిదారులు పెద్ద ఎత్తున హాజరై తమ యొక్క కేసులని రాజీ పడే అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నా ఎస్సై

**-అనుమతులు లేకుండా ఇసుక ను తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు ఎస్సై సందీప్**

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల ఎస్సై సందీప్ గురువారం రోజు ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నారు.ఉదయం సుమారు ఆరు గంటల ప్రాంతములో ఎస్సై అతని సిబ్బంది కలిసి పెట్రోల్లింగ్ చేస్తు%శీ%డగా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమముగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను ఎస్సై పట్టుకొని, ట్రాక్టర్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని గత ఇరవై రోజులలో కొడిమ్యాల మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగినది. గత నెల పదునేడోవ తేదీ రోజున రెండు ఇసుక ట్రాక్టర్ లను ఒకటి కొడిమ్యాల వద్ద మరొకటి పూడూరు వద్ద ఈ నెల ఒకటోవ తేదీ రోజున పూడూరు గ్రామం వద్ద, రెండు రోజుల క్రితం కొడిమ్యాల చింతలపల్లి వాగు వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ వాహనాలను పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగినది.అలాగే ఇకపై ఎలాంటి అనుమతి లేకుండా అక్రమముగా ఇసుకను తరలిస్తున్నట్లయితే అట్టి వాహనములను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకు%శీ%టామని తెలిపారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు ఎసిరెడ్డి రాంరెడ్డి

**సూర్య తంగళ్ళపల్లి**

గోపాలరావు పల్లె గ్రామంలో ఎసిరెడ్డి మల్లారెడ్డి నర్సవ్వ గార్ల స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు ఏసిరెడ్డి రామ్ రెడ్డి (మాజీ సర్పంచ్) ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో గ్రౌండ్ ఇచ్చినటువంటి దాత కొండవేని దేవయ్య, ఎంపీటీసీ దుర్గాప్రసాద్, నూనె కిషన్, మిరాల శ్రీనివాస్ యాదవ్, వివిధ గ్రామాల క్రికెట్ టీం సభ్యులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి

**సూర్య- కోరుట్ల**



పైడిమడుగు గ్రామానికి చెందిన రాజనర్సయ్య ఇటీవల మృతిచెందగా ఆయన కుమారులు గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీధర్, శ్రీనివాస్ లను సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం పరామర్శించారు .మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. జువ్వాడి కృష్ణారావు వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్దన్ ,మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆసిరెడ్డి రాజేశం, మాజీ సర్పంచ్ గాజర్ల కిష్టా గౌడ్, నరేందర్ గౌడ్ ,తిరుపతి గౌడ్ ,సురేష్ గౌడ్ ,సత్యం రెడ్డి, రాజారెడ్డి ,నరాల శేఖర్, రమేష్ తిరుమల్ ఉన్నారు.

## డాక్టరేట్ అవార్డుకు ఎంపికైన పేట భాస్కర్

**సూర్య -కోరుట్ల**



జాతీయ స్థాయిలో సామాజిక ఉద్యమాలకు ఊపిరిగా నిలుస్తున్న కోరుట్ల పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ కు గౌరవ డాక్టరేట్ అవార్డు వరించింది. గత ముప్పై రెండు సంవత్సరాల క్రితం అప్పటి కరీంనగర్ ఉమ్మడి జిల్లా బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ గా ప్రారంభమైన ప్రస్థానం అక్షర జ్ఞానమే ఆయుధమంటు ప్రజాదండోర పత్రిక సంపాద కులుగా, సామాజిక, ప్రజా ఉద్యమాలతో పాటు తెలంగాణ ఉద్యమంలో సైతం ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా క్రియ శీలకంగా వ్యవహరించారు. స్థానికంగా కోరుట్ల రెవెన్యూ డివిజన్ సాధించడంలో ప్రధాన భూమిక పోషించిన తీరు ప్రజల్లో చిరస్థాయిగా నిలుస్తోంది. ప్రస్తుతం రాజ్యాంగ రక్షణే లక్ష్యంగా ప్రజలను అప్రమత్తం చేస్తూ జాతీయ స్థాయిలో చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నందుకు గాను సోషల్ సర్వీస్ కేటగిరిలో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి ఈ డాక్టరేట్ అవార్డుకు ఎంపిక చేశారు. యూనివర్సిటీ కో-ఆర్డినెటర్ స్పూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ఆధ్వర్యంలో ఈనెల 24న హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్లోగల సిటీ కల్చర్ ఆడి టోరియంలో అతిరథమహారథుల సమక్షంలో ఈ అవార్డు ప్రధానం చేయ నున్నారని పేట భాస్కర్ తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండల రైతు వేదిక లో మండలానికి చెందిన 46 మంది లబ్ధిదారులకు మంజూరైన 46లక్షల రూపా యల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మసర్తి రమేష్, మండల, గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు

## మెట్ పల్లి లో మెగా జాబ్ మేళా...

**సూర్య మెట్ పల్లి టౌన్**

కోరుట్ల నియోజకవర్గం మెట్పల్లిలో మెగా జాబ్ మేళా ను మార్చి 11న నిర్వహిస్తున్నట్లు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ గురువారం పత్రిక విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈ జాబ్ మేళా ఉదయం పది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వెంకట్ రెడ్డి గార్డెన్స్ మెట్పల్లి లో జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగులకు ఇది ఒక చక్కని అవకాశం అని, దీనిని విద్యార్థిని, విద్యార్థులు అందరు సద్వినియోగపరచుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాకు ఈ యాభై కి పైగా మెగా కంపెనీలు వస్తున్నాయి అని, ఈ అవకాశాన్ని నిరుద్యోగులు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి వేసవి కాలం కోసం మరియు వ్యవసాయం కోసం వాటర్ రివ్యూ మీటింగ్ పెట్టలేదని, అలాగే ఇప్పటివరకు రైతుబంధు పడలేదని అన్నారు. ఎస్సారెస్పీలో పది రోజులకు సరిపడ నీళ్లే ఉన్నాయని, ఇప్పుడున్న పరిస్థితుల్లో వ్యవసాయ పనులకు కచ్చితంగా నీరు అవసరమని దానికి ప్రత్యామ్నాయం కావాలని, అలాగే సీఎం రేవంత్ రెడ్డి ఈ ఏడాది కరువు వచ్చిందని అనడం సమంజసం కాదు అని, ఎన్నో అధిక వర్షాలు పడ్డాయని, అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు మూడు పిల్లర్లు పగుళ్లు రాగానే, ప్రాజెక్టుని కూల్చివేయాలని అన్నారు,కానీ ఇంజనీర్లు సంప్రదిస్తే వాళ్ళు రిపేర్ చేపిస్తే సరిపోతుందని అన్నారు, ఈ మాటలు కేసీఆర్ ను బదనం చేయడం కోసమే, మా పార్టీపై అపనిందలు వేస్తున్నారని, ఇకనైనా అపనిందలు మాని దయచేసి రాజ కీయాలు కాకుండా ప్రజలకు వేసవిలో తాగడానికి డ్రింకింగ్ వాటర్ మరియు రైతన్నలకు వ్యవసాయానికి నీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగె ఒకనాడు ఎల్ఆర్ఎస్ ను రద్దు చేయాలని కోరిన కాంగ్రెస్ నాయకులే ఇప్పుడు వారి ప్రభుత్వం రాగానే ఎలా ప్రవేశపెట్టారని ప్రశ్నిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రణవేని సుజాత సత్యనారా యణ, వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశేఖర రావు, ఎంపీపీ మారె సాయి రెడ్డి, కౌన్సిలర్లు లంక గంగాధర్, బంగారు కాళ్ళ కిషోర్, ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్, కామిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితర టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

ఓం నమశ్శివాయ...

# హర హర శంకర మహాదేవ..

## -ముక్కంటి పూజలకు ముస్తాబైన ఆలయాలు. -నేడే మహాశివరాత్రి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

భక్తులు ప్రేమతో ఏ పేరున పిలిచినా.. ఏ ప్రసాదం అందించిన.. ఆ ముక్కంటి శివునికి ఎంతో ఇష్టం. లయ కారుడైన ఆ శివయ్యకు మహాశివరాత్రి అంటే ఎంతో ప్రీతిపాత్రమైన రోజు. ఆ మహాశివరాత్రి రోజున అశేష భక్తజనం స్వామి దర్శనానికి దేవాలయాలకు పోటెత్తుతారు. భక్తితో ఉపవాసాలు ఉండి ఈశ్వరుడిని కొలుస్తారు. శుక్రవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాలన్నీ ముస్తాబయ్యాయి. ప్రతి ఏడాది హిందూ మాఘ లేదా ఫాల్గుణ లో చీకటి పక్షము 14వ రోజు వస్తుంది. మాఘ బహుళ చతుర్దశి రోజు, మార్చి నెలలో 8 లేదా 9న జరుపుకుంటారు. సృష్టి సంరక్షణ అలాగే విధ్వాసానికి ప్రాతినిథ్యం వహించే విశ్వ నృత్యాన్ని శివుడు ప్రదర్శించే రాత్రి అని నమ్ముతారు. ఈరోజే లింగాకారంలో శివుడు ఆవిర్భవించాడని, శివతాండవం చేసిన రోజని, అదే కాకుండా శివుడు శత్రువులను జయించిన రోజుగా భావించి భక్తులు ఉపవాసం ఉండి ధ్యానం చేస్తారు. ఆ పరమశివుని దీవెనలు, శుద్ధి కోసం వివిధ ఆచారాలలో పాల్గొంటారు.

**మహాశివరాత్రి ఎందుకు జరుపుకుంటారు.**

మహాశివరాత్రి భక్తులు శివుడిని గౌరవించడానికి అతని ఆశీర్వాదాలను పొందేందుకు వివిధ ఆచారాలు మహాశివరాత్రిని అనేక కారణాలవల్ల జరుపుకుంటారు. ఈరోజు చీకటిపై కాంతి యొక్క విజయము మరియు ఆధ్యాత్మిక జ్ఞానోదయం యొక్క అన్వేషణను సూచిస్తుంది. అలంకారాలు, పవిత్రమైన కీర్తనలు భూపతి ద్రవ్యాలతో అలంకరించబడిన ఆలయాలు పవిత్రత భక్తితో కూడిన వాతావరణాన్ని సృష్టిస్తాయి. ప్రతిదాని సొంత ప్రాముఖ్యత, ప్రతి కలను కలిగి ఉంటుంది. పార్వతీదేవితో శివుని వివాహాన్ని స్మరించుకోవడం ఒక ప్రధాన కారణం. హిందూ పురాణాల ప్రకారం శివుడు పార్వతి కలయిక పురుష మరియు స్త్రీ శక్తుల మధ్య దైవిక పరస్పర చర్యను సూచిస్తుంది. సామరస్యము సమతుల్యత మరియు శివశక్తి యొక్క విశ్వ కలయికను సూచిస్తుంది.



మహాశివరాత్రి జరుపుకోవడానికి మరొక కారణమేమిటంటే నాశనం చేసేవాడు, పరివర్తనకు దూతగా పరిగణించబడే శివుని యొక్క దైవిక లక్షణాలను గౌరవించడం మహాశివరాత్రిని భక్తితో, తపస్సుతో ఆచరించడం వల్ల ఆటంకాలను అధిగమించి మలినాలను తొలగించి మనసును శుద్ధి చేసి ఆధ్యాత్మిక ఉన్నతి పొందవచ్చని భక్తులు విశ్వసిస్తారు.

**ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక పూజలు.**

భక్తులు దేవాలయాలలో ఉదయాన్నే ప్రత్యేక పూజలు ప్రారంభిస్తారు. శివలింగాలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తారు. భక్తులు తరచుగా కఠినమైన ఉపవాసాన్ని పాటిస్తారు పగటిపూట నీరు లేదా పాలు మాత్రమే తీసుకుంటారు మరుసటి రోజు ఉదయము దానిని విరమిస్తారు. జాగరణలో ప్రార్థనలు పాటిస్తూ భజనలు భక్తి గీతాలు పాడుతూ ఉపన్యాసాలు వింటూ రాత్రంతా గడుపుతారు. శివలింగానికి బెల్లము, పాలు, తేనె, నీరు సమర్పిస్తారు. ఇది స్వచ్ఛత భక్తికి ప్రతీక. కులము, మతము ప్రాంతంతో సంబంధం లేకుండా మహాశివరాత్రి రోజున భక్తులందరూ ఆ పరమశివుని సేవలోనే గడుపుతారు. ఇది శివుని పట్ల భక్తుల యొక్క భక్తిని మరియు ఆధ్యాత్మిక వృద్ధి దైవిక ఆశీర్వాదాల కోసం వారి హృదయపూర్వక కోరికను ప్రతిభందిస్తుంది. పవిత్ర నదులలో స్నానాలు ఆచరించి రాత్రిపూట జాగరణలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు. మహాశివరాత్రి ముఖ్యమైన హిందూ పండుగ ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల భక్తులు ఆధ్యాత్మిక భక్తిలో మునిగిపోతారు. భారతదేశం లోనే కాకుండా నేపాల్, మారిషస్, ఇండోనేషియా, మలేషియా తదితర దేశాలలో హిందూ జనాభా ఉన్న ప్రాంతాలలో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా జరుపుకుంటారు.

**మహాశివరాత్రి రోజు.**

ఈశ్వరుడు అభిషేక ప్రియుడు కావున వివిధ రకములైన అభిషేక ద్రవ్యములతో పంచామృతాలతో అభిషేకం చేస్తారు. "త్రిదళం త్రిగుణాకారం త్రినేత్రంచ త్రీ యాయుధం త్రిజన్య పాపసంహారం ఏకబిల్వం శివార్పణం" అంటూ దిల్వార్చన చేస్తారు. ఈ బిల్వదళము మూడు దళములే కాక ఐదు ఏడు తొమ్మిది 12 తో కూడిన మహాదళములతో పూజిస్తారు. పూలు, పత్రులు, పలాలు సమర్పించి తమ కుటుంబం ఆయురారోగ్యాలతో పదికాలాలపాటు ఉండాలని వేడుకుంటారు.

**భక్తి పరవశ్యంలో.**

మహాశివరాత్రి శివుని యొక్క గొప్ప రాత్రి ప్రపంచవ్యాప్తంగా హిందువులు ప్రగాఢమైన భక్తి కాటిన్యముతో పాటించే రోజు ఇది శివుని పట్ల భక్తుల యొక్క భక్తిని పెంపొందించే రోజు మహాశివరాత్రి యొక్క ప్రధాన ఆచారాలలో ఒకటి. రోజంతా ఉపవాసము, భక్తులు తపస్సు, శుద్ధి రూపంలో ఆహారము ,నీటిని తీసుకోకుండా ఉంటారు. ఉపవాసము శరీరము మనసును శుభ్రపరుస్తుందని నమ్ముతారు. భక్తులతో ఆలోచనలు, శక్తులను ఆధ్యాత్మిక సాధనలపై కేంద్రీకరిస్తారు. రాత్రి సమీపిస్తున్న కొద్ది భక్తులు జాగరణ అనే పిలవబడే రాత్రంతా ప్రార్థన ధ్యానము భక్తి కార్యక్రమాలలో పాల్గొంటారు. ఈ జాగరణ శివుని దైవీక దయ ఆశీర్వాదాలను కోరుతూ రాత్రంతా శివుని పట్ల అప్రమత్తత అవగాహన అంకిత భావంతో పూజిస్తారు." ఓం నమశివాయ" అనే పంచాక్షరి మంత్రాన్ని పాటించడం ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. ఈ మంత్రం శివుని యొక్క దివ్య ఉనికిని ప్రేరేపిస్తుందని భక్తుల మనసు శరీరము ఆత్మను శుద్ధి చేస్తుందని నమ్ముతారు. మంత్రాన్ని నిరంతరం పునచ్చరణ చేయడం ద్వారా భక్తులు భక్తితో పారవశ్యంలో మునిగిపోతారు.

## బిజెపి, ఎస్బిఐ బ్యాంక్‌లది చీకటి ఒప్పందం..

**సూర్య, మెట్ పల్లి టౌన్**

ఎస్బిఐ బ్యాంక్, బిజెపి పార్టీలది చీకటి ఒప్పందం అని పట్టణ అధ్యక్షుడు జెట్టిలింగం గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్బిఐ బ్యాంకు ముందు ధర్నా చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఆదేశాల మేరకు ఎస్బిఐ బ్యాంక్ ఎలక్ట్రికల్ బాండ్ పథకానికి సంబంధించిన వివరాలను తెలియజేయాలని సుప్రీంకోర్టు 06మార్చి24, తేదీ నాటికి పూర్తి వివరాలను సమర్పించాలని తెలిపిన కూడా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బిజెపి పార్టీ యొక్క వివరాలను సమర్పించకుండా, మరింత సమయాన్ని కోరడాన్ని నిరసిస్తూ, ఈరోజు బిజెపి పార్టీ మరియు ఎస్బిఐ బ్యాంకుల చీకటి ఒప్పందాన్ని ఎత్తిచూపుతూ బ్యాంకు ముందు ధర్నా చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, కౌన్సిలర్ ఎండి.షాకీర్, చర్లపల్లి రాజేశ్వర్గౌడ్, ఇబ్రహీంపట్నం మండల్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ జెట్టి లక్ష్మణ్, కిసాన్ సెల్ టౌన్ ప్రెసిడెంట్ కొమ్ముల సంతోష్ రెడ్డి, ఎండి రైసుద్దిన్, షేక్ మహమ్మద్, ఆడే బ్రాహ్మణ, అమ్ముల లక్ష్మణ్, విజయ్ పటేల్, పోల్కం శివ, సంతోష్, రమేష్,చరణ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య, కోరుట్ల టౌన్**

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలను ముందస్తుగా గురువారం నిర్వహించారు. ఈ మేరకు పారిశుధ్య మహిళా కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిరుపతి మాట్లాడుతూ పట్టణ పారిశుద్ధ్యంలో మహిళా కార్మికులు చేస్తున్న సేవలు మరువలేనివన్నారు. పారిశుధ్య విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క మహిళ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, మున్సిపల్, మెడికల్ సిబ్బంది, మహిళా పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిరుపతి మాట్లాడుతూ పట్టణ పారిశుద్ధ్యంలో మహిళా కార్మికులు చేస్తున్న సేవలు మరువలేనివన్నారు. పారిశుద్య విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క మహిళ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, మున్సిపల్, మెడికల్ సిబ్బంది, మహిళా పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిరుపతి మాట్లాడుతూ పట్టణ పారిశుద్ధ్యంలో మహిళా కార్మికులు చేస్తున్న సేవలు మరువలేనివన్నారు. పారిశుద్ధ విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క మహిళ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, మున్సిపల్, మెడికల్ సిబ్బంది, మహిళా పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.

## ఎల్‌ఆర్‌ఎస్ రద్దు చేయాలని వినతి పత్రం హాస్యాస్పదం

**సూర్య -కోరుట్ల**



ఎల్‌ఆర్‌ఎస్ ను రద్దు చేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కోరడం హాస్యాస్పదమని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అన్నారు. గతంలో అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి పార్టీ ఎల్‌ఆర్‌ఎస్ స్కీంను తీసుకువచ్చి ప్రజలను ఆగం చేసి వేల కోట్ల రూపాయలు సామాన్య మధ్య తరగతి ప్రజల నుండి వసూలు చేసి ఇప్పుడు దానిని రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ ,మున్సిపల్ కమిషనర్ లను కలసి వినతి పత్రాలు సమర్పించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ పై రుద్ది రాద్ధాంతం చేయటం సమంజసం కాదని నిజంగా బిఆర్ఎస్ నాయకులు చిత్తశుద్ధి ఉంటే ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా ఎన్ని కోట్ల రూపాయలు వసూలు చేశారో ప్రజలకు వివరించి ప్రజలను క్షమాపణ కోరాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని అమలు చేసి తీరుతుందని దీనిని ప్రజలు గమనించాలని కోరారు. కావాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని అలాంటి వారి మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేరుస్తుందని పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పని చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు .ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఎ నయిం, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడెపు మధు, కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం ,సంగ లింగం, అన్వర్ లోకిని వెంకీ పాల్గొన్నారు.



## ఫీజు లేకుండా ఎల్ ఆర్ ఎస్ వర్తింపజేయాలి

**- కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన ఎమ్మెల్యే**

**సూర్య జగిత్యాల**

ఫీజు లేకుండా ఎల్‌ఆర్‌ఎస్ వర్తింప జేయాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జగిత్యాల కలెక్టరేట్ లో కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా కు గురువారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు రాష్ట్ర లో లే అవుట్ లు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత లే అవుట్ లను కొంత క్రమబద్దీకరణ చేయటం జరిగిందని తెలిపారు. నూతన మున్సిపల్ చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. గత తెలంగాణ ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ ను తీసుకువచ్చినపుడు ప్రస్తుత ప్రభుత్వం లోని మంత్రులు బట్టి,సీత, ఉత్తమ్ వ్యతిరేకించారని గుర్తుచేశారు. కానీ నేడు రాష్ట్రంలో 25 లక్షల మంది పైగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తు దారుల నుండి 20 వేల కోట్ల రాబట్టడం కోసం ప్రయత్నిస్తున్నారు అని ఎమ్మెల్యే ఆరోపించారు. జగిత్యాల పట్టణంలో 8వేల మంది,రాయికల్ 1900 మంది దాదాపు 10 వేల మంది ధరఖాస్తు చేసుకున్నారు అని ఫీజు లేకుండా ఎల్‌ఆర్‌ఎస్ వర్తింప జేయాలని కోరారు. గత తెలంగాణ ప్రభుత్వం ప్రజల పక్షాన ఉంది కాబట్టే ఎల్‌ఆర్‌ఎస్ ను పునః సమీక్ష చేశామని అన్నారు. ఇప్పుడున్న సర్కార్ కూడా ప్రజల పక్షాన ఉండాలని ఇచ్చిన హామీ ప్రకారం పనిచేయాలని, ఎన్నికల హామీ కి కట్టుబడి ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు రద్దు చేయాలి డిమాండ్ చేశారు. అదేవిధంగా అక్రమ లే అవుట్ లని తొలగించాలని, జగిత్యాల మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని, లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి అని డిమాండ్ చేశారు. వారి వెంట రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, జెడ్పిటీసీ అశ్విని జాదవ్,వైస్ చైర్మన్లు గోలి శ్రీనివాస్, గండ్ర రమాదేవి, పట్టణ బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్ ,పార్టీ నాయకులు,కౌన్సిలర్ లు,ప్రజా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## మెయిన్ రోడ్లమీద పశువుల సంచారం పై చర్యలు తీసుకోవాలి

**సూర్య మంథని**

మంథని పట్టణంలో ప్రతి రోజు సాయంత్రం వేళ మెయిన్ రోడ్లపై అధిక సంఖ్యలో పశువులు సంచరిస్తూ ఉండడం వల్ల వచ్చి పోయే వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నందున తగు చర్యలు తీసుకోవాలని మంథని మున్సిపల్ కమిషనర్కు శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయం కమిటీ ధర్మకర్త బెజ్జంకి దిగంబర్ వినతి పత్రం అందజేశారు. పశువుల ప్రాణాల కంటే మనుషుల ప్రాణాలే ముఖ్యమని వివరిస్తూ పశువులను బంజరు దొడ్డిలోకి పంపించాలని మంథని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి కి వినతి పత్రంలో పేర్కొన్నారు.

# రంజాన్ ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయండి

**- కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




రంజాన్ మాసంలో ముస్లింలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. రంజాన్ ఉపవాస దీక్షల నేపథ్యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలను నుండి వచ్చిన ముస్లిం ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్న దృష్ట్యా ప్రార్థన మందిరాల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా, ముఖ్యంగా ప్రార్థన సమయంలో సరఫరాలో సమస్యలు రాకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. నీటి సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలని, అవసరమైన పక్షంలో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని అన్నారు. ముఖ్యంగా పాలు, వంట గ్యాస్ సరఫరాలో సమస్యలు రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఉపవాస దీక్షల సందర్భంగా రాత్రి వేళల్లో వ్యాపారాలు కొనసాగించు కొనుటకు అనుమతి ఇవ్వాలని సూచించారు. ఇఫ్తార్ సమయంలో రోడ్లపై తయారు చేయు తినుబండారాల రుచులను, పరిశుభ్ర తలను తనిఖీ చేయాలని ఫుడ్ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని మసీదు లకు వెళ్లే దారులను శు భ్ర పరచాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, ఫాగింగ్ చేయాలని మునిసిపల్, జిల్లా పంచాయతీ అధికారులను ఆదేశించారు. రంజాన్ పండుగ సందర్భంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని, అవసరమైన వారు ఈ టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమస్య తెలుపవచని అన్నారు. మసీదు, కబరస్తాన్ ల వద్ద హై మాస్ లైట్ లను ఏర్పాటుచేయాలని తెలిపారు. స్లాటర్ హౌజ్ నుండి పనికిరాని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. ఉపవాస దీక్షలు, రంజాన్ పండుగ ను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, సమస్యలు వచ్చినప్పుడు అధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరించి కోవాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, డి.ఎస్.పి. రఘు చందర్, జడ్పీ సీఈఓ గౌతం రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సాయిబాబా, మునిసిపల్ కమీషనర్లు, వివిధ శాఖల అధికారులు, ముస్లిం మైనారిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నగరానికి
# నిధుల వరదను పారిస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**- మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్**

**- స్వార్థ రాజకీయ బీఆర్ఎస్ పార్టీని వీడి పాలలాంటి స్వచ్ఛమైన కాంగ్రెస్‌లోకి...**

**- కార్పొరేటర్ దాతు శ్రీనివాస్**

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం శాసనసభ్యులుగా మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ భారీ మెజారిటీతో గెలుపొందడమే కాకుండా, గెలిచిన రెండు నెలల్లోనే నగరానికి నిధుల వరదను పారిస్తూ నియోజకవర్గంలోని ఆయా మండలాలకు సైతం నిధులు రావడానికి పూర్తిస్థాయిలో కృషి చేయడం జరుగుతుందని ఇక్కడి నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో పట్టణ ప్రగతి నిధులు తప్ప మిగతా ఏ నిధులు కూడా సకాలంలో రాలేదని, 2017-18, 2018-19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సీఎం ప్లాన్ గ్రాంట్ నిధులు రూ.100 కోట్లు అని చెప్పి అందులో కేవలం రూ.60 కోట్ల నిధుల వరకు మాత్రమే పనులు జరిగాయని, జరిగిన పనులకు బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు చేయమని మొండికేశారని తెలిపారు. కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంతో నగరంలో పూర్తిగా అభివృద్ధి కుంటుపడిందని, ఎన్నికల సమయంలో టీయూఎఫ్ఐసీడీ కింద రూ.100 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు చెప్పి ఆ తర్వాత వాటికి సంబంధించిన ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండం నగర ప్రజల అభివృద్ధి, అభివృద్ధికి కావలసిన నిధుల కోసం మాత్రమే కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, ఎమ్మెల్యేగా గెలుపొందిన రాజ్ ఠాకూర్ రెండు నెలల్లోనే టీయూఎఫ్ఐసీడీ సంబంధించిన రూ.100 కోట్ల నిధులు ప్రభుత్వంతో మంజూరు చేయించడమే కాకుండా, త్వరలోనే అట్టి పనులు కూడా ప్రారంభం కావడం జరుగుతుందని మేయర్ తెలిపారు. మూడేళ్లుగా మూలుగుతున్న అమృత్ పథకానికి సంబంధించిన రూ.252 కోట్ల నిధుల పనులు కూడా త్వరలో ప్రారంభం కాబోతున్నాయని, డిఎంఎఫ్ టి క్రింద రూ.10 కోట్లు, ప్రత్యేక పనుల కోసం మరో రూ.2కోట్లు నిధులు నగరానికి తీసుకవచ్చిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు అండగా తాము ఉంటామని ఆయన స్పష్టం చేశారు. కార్పొరేటర్ దాతు శ్రీనివాస్ మాట్లాడుతూ స్వార్థ రాజకీయాలకు నిలయమైన బీఆర్ఎస్ పార్టీలో తాము ఇమడలేక నరకయాతన పడ్డామని, పాల లాంటి స్వచ్ఛమైన కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందని అన్నారు. రామగుండం ఎన్టీపీసీ కి చెందిన సిఎస్ఆర్ నిధులు, సింగరేణికి సంబంధించిన డిఎంఎఫ్ టీ నిధులు పక్క నియోజకవర్గాలకు వెళ్తుంటే గత పాలకుడు చూస్తూ ఊరుకున్నాడని, ఆ నిధులు రామగుండం నగరం తో పాటు నియోజకవర్గంలో ఖర్చుపెడితే రాష్ట్రంలోనే రామగుం డం అభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉండేదని చెప్పుకొచ్చారు. కేవలం తన స్వార్థం కోసం గత పాలకుడు పనిచేస్తే, నేటి పాలకుడు రాజ్ ఠాకూర్ ఎక్కడ కూడా అవినీతి, పైరవీలు అనే పదాలు వినబడకుండా నిరుపేదలకు పూర్తిస్థాయిలో ప్రభుత్వ పథకాలను అందజేస్తూ, వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న గొప్ప నాయకుడు రాజ్ ఠాకూర్ అని కొనియాడారు. తమను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, మంత్రి శ్రీధర్ బాబు, ఇతర పార్టీ పెద్దలకు దాతు శ్రీనివాస్ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు బొంతల రాజేష్, పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్, కార్పొరేటర్లు మేకల సదానందం, కొమ్ము వేణు, దొంతు శ్రీనివాస్, నీలం పద్మగణేష్, శంకర్, నాయకులు గంగ శీను, జి.తిరుపతి, జె.రమేష్ కలువల సంజీవ్, పొన్నం లక్ష్మణ్ గౌడ్, కుంట సాయి తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నకు పట్టు వస్త్రాల సమర్పణ

**సూర్య వేములవాడ**



మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో స్వామివార్లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టు వస్త్రాల సమర్పించారు. ఆలయంలో ఆయనకు అర్చకులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. గురువారం రాత్రి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అధికారికంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వారికి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురవాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలు అష్టైశ్వర్యాలతో ఉండాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం తరుపున స్వామివార్లకు పట్టు వస్త్రాలు తలంబ్రాలు టీటీడీ డిప్యూటీ ఈవో ధర్మారెడ్డి , అర్చకులు అధికారులు సమర్పించారు. కార్యక్రమంలో కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్, ఈ. ఓ కృష్ణ ప్రసాద్ దేవాలయ కమిటీ సభ్యులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

**సూర్య- కోరుట్ల**



ఎంపీఅర్వింద్ ధర్మపురి సౌజన్యంతో కోరుట్ల నియోజకవర్గ ము లోని4 మండలాల క్రికెట్ క్రీడాకారుల విలేజ్ ప్రీమియర్ లీగ్ గురువారంప్రారంభించారు. వెంకటేష్ (ఉప సర్పంచ్ చౌలమద్ది),సాయి కుమార్ తుదిగెని,మారిశెట్టి హరీష్ పటేల్,పోగుల అనిల్ పటేల్ ఆర్గనేజేషన్ తో చింతలపేట్ పులిగుట్ట గ్రౌండ్ లో మొదటి మ్యాచ్ లీగ్ ను బీజేపీ కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్,యూసుఫ్ నగర్ తాజా మాజీ సర్పంచ్ గుగ్గిల్ల తుకారం గౌడ్,బీజేపీ మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ లు ప్రారంభించారు ఈలీగ్ కు స్పాన్సర్ గాఎంపీ అర్వింద్ ధర్మపురి తన సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్గనైజర్ లు ,టీమ్ కెప్టెన్ లు క్రీడాకారులు అందరూ అరవింద్ కి కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమం లో చింతల్ పెట్, యూసుఫ్ నగర్ గ్రామ బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఈ నెల 10 న ఫౌండేషన్ కోర్సు ఉచిత శిక్షణ ప్రవేశ పరీక్ష

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్ లో 2023-24సంవత్సరానికి నిర్వహించే రెండవ బ్యాచ్ ఫౌండేషన్ కోర్సు ఉచిత శిక్షణ ప్రవేశ పరీక్ష ఈ నెల 10 న ఉంటుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని వాణి నగర్ లో గల రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కాలేజి లో ఆఫ్ లైన్ ద్వారా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు నిర్వహించబడుతుందన్నారు. ఇందులో ఉత్తీర్ణులైన వారికి రాష్ట్రస్థాయి అన్ని పోటీ పరీక్షలతో పాటుగా బ్యాంకింగ్, ఆర్ఆర్బి, ఎస్ఎస్సి, అన్ని ఇతర పోటీ పరీక్షలు, భోజన వసతి సౌకర్యాలతో పాటు స్టడీ మెటీరియల్స్ అందజేస్తామన్నారు. కావున, జగిత్యాల జిల్లాలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరు %ఃషః.ంర్బఃఎఃఎఱఉతీఎశ్రీవ.ఎశీ.ఱఅ% వెబ్సైట్ ద్వారా ఈ నెల 7 నుండి హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకొవాలన్నారు. తప్పనిసరిగా గంట ముందుగా,ఏదైనా గుర్తింపు పత్రాలు, హాల్ టికెట్, బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటుగా హాల్ టికెట్ పై ఫోటో సరిగా కనిపించకపోతే అభ్యర్థులు ఫోటో అతికించి గెజిటెడ్ అధికారిచే అటేస్టేషన్ చేసుకొని ప్రవేశ పరీక్షకు హాజరు కావాలన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో బంగారు పతకాలు సాధించిన ఎల్ ఎఫ్ ఎస్ విద్యార్థులు

**సూర్య -కోరుట్ల**



రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు బంగారు, రజత, కాంస్య పతకాలను సాధించారు. మార్చ్ 3న వేములవాడ లోని మహాలింగేశ్వరా గార్డెన్ లో 4వ తెలంగాణ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల నిర్వహించారు. ఈ కరాటే పోటీల్లో కటాస్, కుమ్మితే విభాగాల్లో కోరుట్ల పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థులు ఇందూరి హర్షిత్ (3వ తరగతి) బంగారు, రజత పతకం, కుందారపు బన్నిధర్ (5వ తరగతి) కాంస్య, రజత పతకం, జగల షణ్ముఖ తేజ (8వ తరగతి) కాంస్య, రజత పతకం సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ తుమ్మనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు వారి మానసిక ఉల్లాసానికి, ఆత్మరక్షణకు కరాటే లాంటి కార్యక్రమాలుదోహదపడతాయని తెలిపారు. అనంతరం పతకాలు సాధించిన విద్యార్థులను, కోచ్ అల్లె రమేష్ లను సన్మానించారు. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, తుమ్మనపల్లి మనోజ్ కుమార్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్ ఆలయం నూతన కమిటీ ఏర్పాటు

**సూర్య మెట్ పల్లి టౌన్**

మండలంలో పెద్దాపూర్ గ్రామంలోని పెద్దాపూర్ మల్లయ్య స్వామి దేవస్థానం నూతన ఆలయ కమిటీ ఏర్పాటు గురువారం జరిగింది. ఈ ఎన్నికను కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు అధ్యక్షతన మెట్పల్లి జడ్పిటిసి కాటిపల్లి రాధా శ్రీనివాస్ రెడ్డి మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, పెద్దాపూర్ ఎక్స్ ఎంపిటిసి దొంతుల గంగయ్య, ఎంపీటీసీ శంకరయ్య సమక్షంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ నూతన అధ్యక్షులుగా మిట్టుపల్లి నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులుగా మెరుగు రమేష్ గౌడ్, పిల్లి మల్లేశం యాదవ్, కచ్చు శ్రీనివాస్, ధర్మకర్తలుగా బైరి సురేష్, తెలుగంటి స్వామి, గుర్రే నరసయ్య లను ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. అనంతరం నర్సింగరావు మరియు గ్రామ పెద్దలు వీరిని పూలమాలలతో, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూజారి మహేష్ యాదవ్, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, తాటిపల్లి లింగారెడ్డి, చేపూరి రాజిరెడ్డి, రమేష్ రెడ్డి, ఎం.రాజరెడ్డి, పెద్దాపూర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.